


ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు
కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
శ్రీ బీర్ల అయిలయ్య గారికి
జన్మదిన శుభాకాంక్షలు

అనుదినం జనస్వరం
ఉమ్మడి నల్లగొండ జిల్లా
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ADVT Feature



ఆలేరు నియోజకవర్గ అభివృద్ధే
నా ధ్యేయం

- మంత్రుల సహకారంతో ఆలేరు అభివృద్ధి
- గంధ మల్ల ద్వారా సాగు, తాగునీరు, కొండపైన డార్మెంటర్ హాల్
- ఆరుట్ల కమలాదేవి ,మొత్కుపల్లి స్ఫూర్తి
- ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు
- లో లెవెల్ వంతెనలను హై లెవెల్ గా మార్చుతాం
- నిరుద్యోగ యువతీ యువకులకు ఇండస్ట్రీయల్స్ ఏర్పాటు
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు నియోజకవర్గం జిల్లాలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉండే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, నూతనంగా పార్లమెంట్ సభ్యునిగా భారీ మెజార్టీతో గెలిచిన చామల కిరణ్ కుమార్ రెడ్డి సాకారంతో ఆలేరు ప్రజల కోసం శ్రమిస్తానన్నారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను పేద ప్రజలకు ,విద్యార్థులకు క్రీడాకారులకు సేవలందించడమే కర్తవ్యంగా భావిస్తామన్నారు. నేడు తన జన్మ దినాన్ని పురస్కరించుకొని బీర్ల ఐలయ్యతో నవతెలంగాణ ఆలేరు రిపోర్టర్ మొరిగాడి మహేష్ ప్రత్యేక ఇంటర్వ్యూ..

వివరాలు 6,7పేజీలో..











ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు





















కష్టకాలంలో ఐలన్న సాయం

- కాంగ్రెస్ జిల్లా నాయకులు మాదిరెడ్డి ముకుందారెడ్డి







నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా కష్టకాలంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజలకు ఆపద్బాంధవుడై నిలిచాడు. మనోధైర్యం ఉంటే కరోనా ఏమి చేయలేదని ప్రజలకు ధైర్యం చెప్పేందుకు ముందుకొచ్చి కరోనా బాధితుల దగ్గరికి వెళ్లి నేరుగా ధైర్యాన్ని ప్రదర్శించిన నాయకుడు బీర్ల ఐలయ్య. బొమ్మలరామారం మండలంలోని 34 గ్రామపంచాయతీలో ఉచితంగా వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసి వాటర్‌క్యాన్లు పంపిణీ చేశారు. బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిబియ్యాన్ని పంపిణీ చేశారు. ఆపద సమయంలో మతుని కుటుంబాలకు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.నాయీ బ్రాహ్మణులకు కటింగు షేవింగ్స్‌కు యువకులకు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామదేవతల కులదేవతలకు పండుగలకు విరాళాలు అందజేశారు.బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి కానుకగా ఇవ్వాలని ఆలేరు నియోజకవర్గ ప్రజల కోరుతున్నారు.





మానవసేవే మాధవసేవ


- మాజీ వార్డుసభ్యులు మాసాయిపేట, యాదగిరిగుట్ట కళ్లెం విజయ జహంగీర్

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

మానవసేవే మాధవసేవ అనే సూక్తిని ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య నిజం చేసి చూపించారు.యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట చాలామందికి ఇళ్లు కట్టుకోవడం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక కలగానే మిగిలిపోయింది.కానీ మా గ్రామంలో సొంతింటి కల నిజం చేయడం కోసం బీర్ల అయిలయ్య తన సొంత నిధుల నుంచి సుమారు 60 నుంచి 70 కుటుంబాలకు సిమెంటు ఇచ్చి వాళ్ల కష్టంలో భాగస్వామ్యమయ్యారు.ప్రతి ఇంటికి వాటర్‌క్యాన్ సప్లై చేశారు.పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబాలకు ఆపద్బాంధవుడై ఆదుకున్నారు.పెండ్లిండ్లకు ఆర్థికసాయం చేసి తోడున్నారు.బీర్ల ఐలయ్య బాటలో నడుస్తూ ఆయన చూపిన దారిలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు.గ్రామంలో జరిగే వివాహాది శుభకార్యాలకు రూ.5వేల ఆర్థికసాయం చేస్తున్నాను.పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబాలకు ఆపదలో అండగా ఉంటున్నాను.

సర్పంచ్ టు ఎమ్మెల్యే





- 15 ఏండ్లకే పాల సంఘం చైర్మెన్ గా బీర్ల ఐలయ్య
- అప్పటినుండే రాజకీయాలపై ఆసక్తి
- గత పార్లమెంట్ ఎన్నికలే ఆయనకు టర్నింగ్ పాయింట్
- నియోజకవర్గ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఐలయ్య
- ఆలేరు సమగ్రాభివృద్ధే ఆయన లక్ష్యం
- దూర దృష్టితో రాజకీయాలు చేయడం ఆయన లక్షణం
- ఎమ్మెల్యే గెలిచిన నాటి నుండి అభివృద్ధిపై ప్రధాన దృష్టి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట


యాదగిరిగుట్ట మండలానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక పల్లెటూరులో నిరుపేద కుటుంబంలో జన్మించిన వ్యక్తి. అందులోను బీసీ సామాజిక వర్గం (గొల్ల కురుమ)అయిన చిన్ననాటి నుండే సమాజంకు ఏదో సేవ చేయాలని తలంపు పట్టుదల ఆయన సొంతం.దీంతో 15 ఏండ్లకే పాల సంఘం చైర్మెన్‌గా ఎన్నికయ్యారు.(ఇంకా కొనసాగుతున్నారు)ఆయనే ప్రస్తుత ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య .

రాజకీయం ద్వారానే తాను అనుకున్నది సాధిస్తాననే ధీమాతో గ్రామంలో సమస్యలపై చురుగ్గా పనిచేసే 2007లో సర్పంచ్‌గా ఎన్నికయ్యాడు.అప్పుడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడంతో జెడ్పీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి అండతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడు 2009లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడంతో ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి గెలవడంతో బీర్ల మండల రాజకీయాల్లో కీలకంగా పని చేస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు .కొంతకాలంలోనే ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్‌లో నెంబర్ టు గా ఎదిగాడు .2013లో మండల పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా ఎంపీపీ అవకాశం ఇచ్చింది తన సొంత గ్రామం సైదాపురం ఎంపీటీసీ స్థానం ఎస్సీకి రిజర్వ్ కావడంతో యాదగిరి గుట్ట పట్టణం నుండి ఎంపీటీసీగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. అప్పుడు మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ గెలవడంతో ఎంపీపీ కాలేకపోయాడు. అయినా కుంగి పోకుండా రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ ముందుకు సాగాడు. తెలంగాణ ఉద్యమంలో సైతం క్రియాశీలకంగా పనిచేసి రాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించాడు.2014 ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగా శ్రమించిన తెలంగాణ తెచ్చిన పార్టీగా ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించడంలో ప్రతిపక్షంలో ఉంటూ అటు కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేశాడు.2018 ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు శ్రమించినా విజయం దక్కలేదు. ఆ ఎన్నికల్లో ఓడిపోవడంతో పార్టీ అభ్యర్థి బిక్షమయ్య వేరే పార్టీలోకి వెళ్లిపోవడంతో నియోజకవర్గంలో పార్టీ నడిపించే బాధ్యత బీర్ల ఐలయ్య భుజాలపై ఎత్తుకున్నాడు.



ఎంపీ ఎన్నికల్లో అన్నీ తానై

2018 సార్వత్రిక ఎన్నికలు జరిగిన ఆరు నెలలకే పార్లమెంట్ ఎన్నికలు జరగడం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇతర పార్టీలోకి వెళ్లిపోవడం రెండోసారి కాంగ్రెస్ అధికారంలోకి రాకపోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలు నిరుత్సాహానికి గురయ్యారు. దీంతో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తేనే క్యాడర్లో ధైర్యం పెరుగుతుందని ఐలయ్య నమ్మాడు.దాంతోపాటు సీనియర్ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎంపీ టికెట్ కేటాయించడంతో ఆలేరు నియోజకవర్గ పార్టీ బాధ్యతలు వెంకటరెడ్డి ఐలయ్యకు అప్పగించారు. ఇక ఆయన గెలిపే తన గెలుపుగా భావించి ఆలేర్ నియోజకవర్గంలో అన్ని తానే ముందుకు నడిచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి ఎమ్మెల్యే ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు రప్పించగలిగారు. ఆ ఎన్నికల్లో ఎంపీ కోమటిరెడ్డి గెలుపుతో పాటు ఐలయ్య సేవలను గుర్తించి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించారు. దీంతో ఇక ఆయన వెనక్కి తిరిగి చూడలేదు.నియోజకవర్గంలో పార్టీని పటిష్ట పరుస్తూ కోమటిరెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తేవడం ఆలేరు కాంగ్రెస్ గెలవడమే ధ్యేయంగా ముందుకు సాగారు.



పార్టీ ఇన్‌చార్జి నుండి ఎమ్మెల్యే దాకా

పార్టీ ఇన్‌చార్జిగా ఎన్నికయ్యాక నియోజకవర్గంలో సంస్థా గతంగా పార్టీ బలోపేతానికి నిర్ణయం తీసుకున్నారు .అందులో భాగంగా అన్ని మండలాలకు నూతన కమిటీలను నియమించారు .గ్రామ స్థాయిలో కూడా పార్టీ కమిటీలను నియమించి అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల వివరించడానికి పోరు బాట పట్టారు. సొంత నియోజకవర్గంలో కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయాలను కూడా తూచా తప్పకుండా అమలు చేసేవారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల రావడంతో ఆయన నాయకత్వంకు ఛాలెంజ్ ఏర్పడింది .నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో సర్పంచ్‌లను గెలిపించడానికి కృషి చేశారు. ముఖ్యంగా తన సొంత గ్రామంలో పార్టీ అభ్యర్థిని గెలిపించడంతోపాటు ఆలేరు ఎమ్మెల్యే సొంత గ్రామంలో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడంలో ఐలయ్య చేసిన కృషి ఫలించింది .ఆ ఎన్నికలు అయిపోవడంతో మండల పరిషత్ ఎన్నికలు వచ్చాయి.ఆ ఎన్నికల్లో తన సొంత మండలం, యాదగిరి గుట్ట ఎంపీపీ ని గెలిపించుకోవడంతోపాటు ఆలేరు ఆత్మకూరు ఎంపీపీలను ఆలేరు ఆత్మకూరు జెడ్పీటీసీలు గెలిపించుకొని నాయకత్వ పటిమ చాటారు. (అప్పటి పరిస్థితిలో ఒక నియోజకవర్గంలో మూడు ఎంపీపీలు రెండు జెడ్పీటీసీలను గెలుచుకోవడం గొప్ప విషయం) ఆ ఎన్నికల అనంతరం మున్సిపల్ ఎన్నికలు రావడంతో యాదగిరిగుట్టను వేల కోట్ల తో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రికే కాంగ్రెస్ పార్టీ పట్టు చూపించాలనే తలంపుతో నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు ఉన్న గుట్టపైనే ఐలయ్య ప్రధానంగా దృష్టి సారించారు.12 స్థానాలకు గాను సీపీఐ పొత్తు తో తొమిది స్థానాల్లో కాంగ్రెస్ ,రెండు స్థానాలు సీపీఐ ఒక స్థానంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి పోటీ చేయగా ఏడు స్థానాల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల గెలుపొందారు. ఎలాగైనా గుట్ట మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని అధికార పార్టీ ఎత్తుగడలతో స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఇద్దరు ఎమ్మెల్సీలను ఓటర్లుగా నియమించి బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థికి వైస్ చైర్మెన్‌గా ఆఫర్ ఇచ్చి అధికార పార్టీ చైర్మెన్ గిరిని దక్కించుకుంది. ఆ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ సాధించినట్లుగా స్థానిక ప్రజలు కూడా భావించారు. ఇలా ప్రతిసారి నియోజకవర్గంలో తన మార్కు చూపెడుతుండటం తో పాటు ఇటు కార్యకర్తలకు అటు ప్రజలకు అండగా ఉంటూ ప్రజలే దేవుళ్ళు ఆలేరు అభివృద్ధే ధ్యేయమంటూ ప్రజల్లోకి వెళ్లిన ఆయనకు 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ బీఫామ్ దక్కింది. ఆ ఎన్నికల్లో విజయమో వీర స్వర్గమో అని కొట్లాడిన బీర్ల ఐలయ్య తన సొంత సామాజిక వర్గంతో పాటు అన్ని వర్గాలు అండగా నిలవడంతో 50 వేల మెజార్టీతో గెలుపొంది 10 సంవత్సరాల తర్వాత ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించారు.రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అండదండలతో ప్రభుత్వ విప్‌గా, బీఏసీ మెంబర్‌గాఎంపిక అయ్యారు.

ఎన్నికైన నాటినుండి ప్రజల్లోనే

తను ఎమ్మెల్యేగా గెలుపొందడంతో తనపై మరింత బాధ్యత పెరిగింది అనే భావనతో బీర్ల ముందుకు వెళ్తున్నారు.ఆయన గెలిచి ఆరు నెలలు కావస్తున్నా గెలిచిన నాటి నుండి నేటి వరకు ప్రజల మధ్యే ఉన్నారు. ఎవరు తనను కలవడానికి వచ్చిన చిరునవ్వుతో పలకరిస్తూ తను ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ఎలా అమలు చేయాలో ప్లాన్ లు రూపొందిస్తున్నారు.ఇప్పటికే ప్రధాన సమస్యలుగా ఉన్న కొండపైకి ఆటో నడపడం ప్రారంభించారు. ఆలేరు రైల్వే అండర్ బ్రిడ్జి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఆలేరుకు సాగు నీరు అందించే వరప్రదాయిని గంధమల్ల చెరువును రిజార్వయర్‌గా మార్చాలని ఆ ప్రాజెక్ట్‌తోనే ఈ ప్రాంతం సాగు నీటి గోస తీరుందని భావిస్తున్న ఆయన దానిని పూర్తి చేసేందుకు ముందుకు సాగుతున్నారు.



ప్రజలు మెచ్చిన నేత ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రజలు మెచ్చిన నేతగా, ప్రజల నాడిని పసిగట్టి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వారి సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలనే గొప్ప నేపథ్యం కలిగిన వ్యక్తి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.మనసులో సంకల్పం ఏర్పడింది ఎలాగైనా ఎమ్మెల్యే కావాలని, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి పై భరోసా వేశారు. పాల సంఘంచైర్మెన్‌గా ప్రారంభమైన తన పొలిటికల్ జీవితం, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తూ , తనను నమ్మిన వారి కోసం చెప్పిన పని పూర్తయ్యే వరకు కష్టించే వ్యక్తి . ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం బలంగా ఉంది. ఎమ్మెల్యే కావాలనే దృఢమైన ఒక సంకల్పాన్ని ఏర్పాటు చేసుకున్నారు. బీర్ల ఐలయ్య , అందుకనుగుణంగా తనకంటూ ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యులతో ప్రజల కోసం, తన వెన్నంటి ఉండి పనిచేసే వారిని గుర్తించి ఒక టీంను తయారు చేసుకున్నారు. దానికంటూ ఒక వేదిక కావాలి కదా మరి, తన ఆలోచనలకు అనుగుణంగా పనిచేసేందుకు, ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లేందుకు, ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకునేందుకు అనుచరులతో కలిసి రంగంలోకి దిగారు. అందుకుగాను ముందుగా బీర్ల ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు చేయని విధంగా, పేద ప్రజలకు కరోనా కష్టకాలంలో నేనున్నానంటూ భరోసా ఇస్తూ, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూ నియోజకవర్గ ప్రజల హృదయాలలో చెక్కుచెదరని ముద్ర వేసుకున్నారు.

తనకంటూ ఒక టీంను తయారు చేసుకొని కాంగ్రెస్ పార్టీలో ముఖ్య నేతలను అందర్నీ కలుపుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా విమర్శిస్తున్న వారికి సమాధానం చెబుతూ, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం రాజకీయ చరిత్రలో తన ముద్ర వేసుకున్నారు. ఏ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తనకు బాధ ఉందని కబురు పంపితే గంటల వ్యవధిలో వారి సమస్యలు పరిష్కరించేందుకు కార్యకర్తల వద్దకు వాలిపోయేవాడు.

తనను మరింత బలమైన నాయకుడిగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నేతగా తయారు చేసింది. ఐదు సంవత్సరాల కాలంలో లెక్కలేనన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తాను వ్యాపారంలో సంపాదించుకున్న డబ్బును ఆర్థిక సహాయం రూపంలో పేద ప్రజలకు అందజేశారు. సహాయం అందుకున్న



వారిలో సబండ వర్గాల ప్రజలు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలు రానే వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం హేమాహేమీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఎలాగైనా ఆలేరు కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కించుకోవాలని రాష్ట్ర, ఢిల్లీ స్థాయిలో పావులు కలిపారు. కాంగ్రెస్ పార్టీ అప్పజెప్పిన ప్రతి పనిని తన భుజస్కంధాలపై వేసుకొని పార్టీ పెద్దలను మెప్పిస్తూ రేయనక ,పగలనక కంటినిండా నిద్ర లేకుండా పని చేశారు. తను నమ్ముకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఏనుమూల రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌టెడ్డి, మును గోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (కోమటిరెడ్డి బ్రదర్స్)



సహాయ సహకారంతో ఎట్టకేలకు ఆలేరు శాసనసభ కాంగ్రెస్ పార్టీ టికెట్టు సాధించుకున్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా తను నమ్మిన సిద్ధాంతం కోసం, ఏర్పరచుకున్న లక్ష సాధన కోసం సాధారణ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య, బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత పై 49623 ఓట్ల మెజార్టీతో గెలుపొంది , విజయం కైవసం చేసుకున్నారు. లక్షా 22 వేలా 660 ఓట్లు సాధించాడు.







నవతెలంగాణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా
గురువారం 06.06.2024 7

ఆలేరు నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

మొదటిపేజీ తరువాయి....

నవతెలంగాణ-ఆలేరు

నియోజకవర్గ అభివృద్ధిలో నీ మొదటి ప్రాధాన్యత దేనికి ఇస్తారు?

30 ఏళ్లుగా ఆలేరు నియోజకవర్గ ప్రజల కలగా మిగిలిన గంధమల్ల చెరువు ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం తాగునీరు అందించడం ప్రధాన కర్తవ్యంగా భావిస్తాను. నేను కూడా రైతు కుటుంబం నుండి వచ్చిన వాడినే. రైతుల బాధలు తెలుసు. వ్యవసాయం అభివృద్ధి చెందినప్పుడే నిరుద్యోగ సమస్య కూడా తగ్గుతుంది. గంధ మల్ల ద్వారా సాగునీరు అందించాలని ఎన్నో ఏండ్లుగా అనేక పోరాటాలు జరిగాయి. ఆ సమస్య పరిష్కరించినప్పుడే నేను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకున్న వాడిని అవుతాను.

ఈ ఆరు నెలల పరిపాలన పై సంతృప్తి గా ఉన్నారా ?

నేను ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల్లో కొండపైన డార్మెటర్ హాల్ , కొండపై ఆటో కార్మికులను అనుమతించడం వందలాదిమంది ఆటో కార్మికులకు ఉపాధి కలిగింది. ఆలేరు రైల్వే గేటు వద్ద అండర్ పాస్ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి గెలిచిన వెంటనే అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించాను. రెండు లేదా మూడు నెలల్లో ఈ దారి ప్రజలందరికీ అందుబాటులోకి రానుంది. అదే విధంగా కొన్ని పాక వర్షాకాలం వచ్చిందంటే శ్రీలంక మాదిరి చుట్టూరా నీరు మధ్యన ఊరు అక్కడిప్రజల కష్టాలు తీర్చేందుకు మంత్రి వెంకట్ రెడ్డి సహకారంతో వాగు లపై వంతెనల స్థానంలో హై లెవెల్ వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. ఎన్నికల కోడ్ పోగానే పనులు ప్రారంభమవుతాయి. మరో రూ.70 కోట్లతో బీటీ రోడ్లు వివిధ గ్రామాల మధ్యన లింకు రోడ్లకు నిధులు మంజూరు అయ్యాయి. అవి కూడా ఆరు నెలల్లో పనులు పూర్తయితాయి. ముఖ్యంగా యాదగిరిగుట్ట కొండపైన డార్మెటర్. హాల్ చేయడం వల్ల రోజు వెయ్యి నుండి 3000 మంది భక్తులు అనారోగ్యంతో ఉన్నవారు కర్మకాండ నిర్వహించినవారు కొండపై నిద్ర చేయడానికి వస్తున్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలప్రశాంతత నిచ్చే అవకాశం నాకు కలిగింది. కొండపైనే ఏర్పాటైన వసతుల వల్ల గత నెలలో రికార్డు స్థాయిలో రూ.కోటీ 30 లక్షల ఆదాయం దేవస్థానానికి వచ్చింది. రాబోయే కాలంలో ఒకేరోజు మూడు కోట్ల ఆదాయం వచ్చే అవకాశముంది. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అనేక పనులు పది సంవత్సరాలగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటినన్నిటి పూర్తి చేయడం కోసం ప్రాధాన్యత క్రమంలో వరుసగా ఒక్కొక్కటి మండలాల వారీగా ఉన్న సమస్యలను పరిష్కారం చేసేందుకు ఒక ప్రణాళికను రూపొందించుకున్నాను. ఆలేరు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని48 వేల ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించారు. వారి ఆశలు నెరవేర్చినప్పుడే నాకు సంతృప్తి కలుగుతుంది.

ప్రజాసేవలో ఎవరిని స్ఫూర్తిగా తీసుకుంటారు?

నేను చిన్నప్పటినుండే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను. గాంధీ, నెహ్రూ, ఇందిరాగాంధీ ,రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే ఎంతో అభిమానం. వారు ఈ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం. నియోజకవర్గానికి వస్తే ఆరుట్ల కమలాదేవి, మోత్కుపల్లి నరసింహులు ఆలేరు నియోజకవర్గంలో తమకంటూ ఒక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఆరుట్ల కమలాదేవి తెలంగాణ సాయుధ పోరాట వారసురాలుగా మోత్కుపల్లి నరసింహులు కరెంటు, రోడ్లు ,హాస్టల్ లను నియోజవర్గంలో ఏర్పాటు చేసి ప్రజల మనసులో నిలిచిపోయారు. నేను కూడా వారిలాగా ప్రజలు ఇచ్చిన ఈ అవకాశం ద్వారా నాకంటూ ప్రజల్లో ఒక స్థానం సంపాదించాలనే కోరిక బలంగా ఉంది.

నియోజకవర్గంలో మరో ప్రాధాన్యత అంశం మీకు ఏమిటి?

ఆలేరు నియోజకవర్గ కేంద్రం హైవే మీద పేరుకే ఉంది. కానీ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రెవెన్యూ డివిజన్ ప్రకటించినప్పటికీ ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. నా ప్రధాన కర్తవ్యం గా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేందుకు మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి సహకారంతో రెవెన్యూ డివిజన్ ప్రకటించేదాకా విశ్రమించను. ఈ విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో కూడా చర్చిస్తాను. అదేవిధంగా నియోజకవర్గంలోని మోటకొండూరు మండలంలో మండలం పేరుకే అయింది గానీ అధికారులు గాని భవనాలు గాని పూర్తిస్థాయిలో లేకుండానే గత పాలకులు ఇష్టం వచ్చిన రీతిలో మండలం ఏర్పాటు చేశారు. మోటకొండూరు మండలాన్ని కూడా పూర్తిస్థాయి మండల కేంద్రంగా అభివృద్ధి పరిచే ఆలోచనలో ఉన్నాను.

నియోజకవర్గంలో ప్రజల నుండి మీకు ప్రధానంగా ఎదురవుతున్న సమస్యలు ఏమిటి?

ఆలేరు నియోజకవర్గం అన్ని మండలాల్లోనూ ప్రధానంగా వర్ష కాలం వచ్చిందంటే లో లెవెల్ వంతెనలతో వివిధ గ్రామాల మధ్యన ప్రజల రాకపోకలు వరదల వల్ల నిలిచిపోతున్నాయి. అదేవిధంగా తండాలకు బీటీ రోడ్లు లేకపోవడం, వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు లేకపోవడం యాదిరిగుట్ట ఆలేరు మున్సిపాలిటీలు ఏర్పాటయ్యాయి. కానీ ఆ మున్సిపాలిటీలకు నిధులు లేక అభివృద్ధి కుంటుపడింది. ప్రజలకు పన్నులు భారం పెరిగింది తప్ప అభివృద్ధి కనబడడం లేదని నా దృష్టికి వచ్చింది. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ద్వార (మున్సిపాలిటీ శా

ఖ) అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కొత్తగా చేపట్టడం గతంలో చేపట్టిన వాటిని రోడ్డుపై నీరు నిల్వ లేకుండా చేయడం ,కుక్కలు ,పందులు, కోతులు, దోమలు వంటి సమస్యలకు ఒక పరిష్కారం చేయాల్సిన అవసరముందని నా దృష్టికి వచ్చింది.

ఉపాధి అవకాశాలు ఎలా మెరుగుపరుస్తారు?

కరోనా వచ్చినప్పటి నుండి పట్టణాల నుండి అనేకమంది యువత గ్రామాలకు తరలివచ్చారు. కొందరు డెయిరీ ఫారాలు ,కోళ్ల ఫారాలు ,వ్యవసాయం లాంటి పనులు చేస్తున్నారు. సరిపోను ఆదాయం లేక గత ప్రభుత్వం నిరుద్యోగ భూతాన్ని పెంచి పోషించారని ఈ సమస్య పరిష్కారానికి ఆలేరు నియోజకవర్గం లో హైవే అవకాశం ఉన్నందున 78 వివిధ రకాల ఇండస్ట్రియల్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించే వరకు విశ్రమించను. స్వయం ఉపాధి ద్వారా ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా సహాయ సహకారాలు అందించేందుకు తోడ్పాటు అందిస్తాను.

ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యాక కుటుంబం జీవితం ఎలా ఉంది?

ప్రజాజీవితంలో ప్రజాసేవ చేయాలనుకున్నప్పుడు కొంత కుటుంబానికి సమయం ఇవ్వలేకపోతున్నాను. అయినా నా భార్య అనిత కూతురు అఖిల ,స్మృతి ,కొడుకు శివ నన్ను అర్థం చేసుకొని కుటుంబ బాధ్యత నాపై ఎలాంటి ఒత్తిడి లేకుండా నాకు అండగా నిలబడుతున్నారు. ముఖ్యంగా నా భార్య అనిత పిల్లల బాధ్యత తానే చూసుకుంటూ వచ్చిన అతిథులకు కావలసిన టీ, టిఫిన్ లాంటివి ఏర్పాటు చేస్తూ నా గౌరవాన్ని కాపాడడం నా అదృష్టంగా భావిస్తున్నా.

ప్రతిపక్షాలకు పార్టీ కార్యకర్తలకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాకు వెన్నుముక లాంటి వాళ్లు అండతోనే నేను ఎమ్మెల్యే కాగలిగాను. అధికారం లేకున్నా పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను మోసిన కార్యకర్తలను ఎప్పుడు విస్మరించను. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి ప్రాధాన్యత ఉంటుంది. ఎక్కడైనా అవసరాల మేరకు కొత్త వారి కూడా అవకాశం కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాను. ప్రతిపక్షాలు కేవలం ఎన్నికల వరకే రాబోయే 2029 వరకు అందరూ నాకు స్వపక్షమే నియోజకవర్గ అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీలు ఇచ్చే సూచనలు తప్పకుండా శిరసా హవహిస్తా. నా పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యకర్తలు ,నా అభిమానులు బొకేలు, శాలువాలు పూలమాలలు లాంటి దయచేసి తీసుకురావద్దని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్న. వాటికి ఖర్చుపెట్టే డబ్బులను మీ గ్రామాల్లో పేద ప్రజలకు విద్యార్థులకు మీ తోచిన సహాయం చేస్తే నాకు సంతృప్తిని ఇస్తుంది. ప్రత్యేకంగా వేడుకుంటున్న.

ప్రభుత్వం నుండి మీకు వచ్చే నెల వేతనం ప్రజలకు ఖర్చు పెడతా అని చెప్పారు కదా అమలవుతుందా?

అవును నిజమే నాకు వచ్చే వేతనం మొత్తం విద్యార్థులకు క్రీడాకారులకు అనారోగ్యంగా ఉన్న అత్యంత పేదప్రజలకు ఖర్చు చేయాలని మొదటి నెల జీతం తీసుకొనగానే ప్రకటించాను మొదటి నెల వేతనం నియోజకవర్గంలో గల పేద విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడులు, పెన్నులు అన్ని ప్రభుత్వ స్కూళ్లలో చేశాను. రెండునెలల వేతనం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రీడాకారుల పోటీల కోసం, కాచారంలో ఖర్చు చేశాను. మూడో నెల వేతనం వైద్యం చేయించుకోలేని అత్యంత పేదలకు పంపిణీ చేశారు. 4, 5వ నెల ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఖర్చు చేయాల్సింది ఉంది. నియోజకవర్గంలో ఉన్న అంగన్వాడీ టీచర్లు చాలీచాలని జీతాలతో ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవలందిస్తున్నందున వారికి ఇస్తాను.

చివరి ప్రశ్న ప్రజల నుండి మీరు ఏం కోరుకుంటున్నారు?

ఆలేరు నియోజకవర్గ ప్రజలు నన్ను తమ బిడ్డగా ఆదరించారు. నేను పడుకున్నా, నిలుచున్నా ఈ విషయాన్ని మాత్రం మర్చిపోను. ముఖ్యంగా యువతీ యువకులు మద్యం మత్తు పదార్థాల జోలికి పోవద్దు. రోగాలు వస్తే వేలకు వేలు ఖర్చయితున్నాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. ప్రతి ఒక్కరూ యోగ వ్యాయామం చేయాలి. కూరగాయలు, ఆకుకూరల ఎక్కువగా తినాలి. నా నియోజకవర్గంలోని ప్రజలందరూ అన్నదమ్ముల వల్లే కలిసి మెలిసి గొడవలు లేకుండా జీవించాలనే సంకల్పంతో ఇటు ప్రజలను, అటు లక్ష్మీనరసింహస్వామిని వేడుకుంటున్నాను.







ఆలేరు నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

మొదటిపేజీ తరువాయి....
నవతెలంగాణ-ఆలేరు

నియోజకవర్గ అభివృద్ధిలో నీ మొదటి ప్రాధాన్యత దేనికి ఇస్తారు?

30 ఏళ్లుగా ఆలేరు నియోజకవర్గ ప్రజల కలగా మిగిలిన గంధమల్ల చెరువు ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం తాగునీరు అందించడం ప్రధాన కర్తవ్యంగా భావిస్తాను. నేను కూడా రైతు కుటుంబం నుండి వచ్చిన వాడినే. రైతుల బాధలు తెలుసు. వ్యవసాయం అభివృద్ధి చెందినప్పుడే నిరుద్యోగ సమస్య కూడా తగ్గుతుంది. గంధ మల్ల ద్వారా సాగునీరు అందించాలని ఎన్నో ఏండ్లుగా అనేక పోరాటాలు జరిగాయి. ఆ సమస్య పరిష్కరించినప్పుడే నేను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకున్న వాడిని అవుతాను.

ఈ ఆరు నెలల పరిపాలన పై సంతృప్తి గా ఉన్నారా ?

నేను ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల్లో కొండపైన డార్మెటర్ హాల్ , కొండపై ఆటో కార్మికులను అనుమతించడం వందలాదిమంది ఆటో కార్మికులకు ఉపాధి కలిగింది. ఆలేరు రైల్వే గేటు వద్ద అండర్ పాస్ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి గెలిచిన వెంటనే అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించాను. రెండు లేదా మూడు నెలల్లో ఈ దారి ప్రజలందరికీ అందుబాటులోకి రానుంది. అదే విధంగా కొన్ని పాక వర్షాకాలం వచ్చిందంటే శ్రీలంక మాదిరి చుట్టూరా నీరు మధ్యన ఊరు అక్కడిప్రజల కష్టాలు తీర్చేందుకు మంత్రి వెంకట్ రెడ్డి సహకారంతో వాగు లపై వంతెనల స్థానంలో హై లెవెల్ వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. ఎన్నికల కోడ్ పోగానే పనులు ప్రారంభమవుతాయి. మరో రూ.70 కోట్లతో బీటీ రోడ్లు వివిధ గ్రామాల మధ్యన లింకు రోడ్లకు నిధులు మంజూరు అయ్యాయి. అవి కూడా ఆరు నెలల్లో పనులు పూర్తయితాయి. ముఖ్యంగా యాదగిరిగుట్ట కొండపైన డార్మెటర్. హాల్ చేయడం వల్ల రోజు వెయ్యి నుండి 3000 మంది భక్తులు అనారోగ్యంతో ఉన్నవారు కర్మకాండ నిర్వహించినవారు కొండపై నిద్ర చేయడానికి వస్తున్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలప్రశాంతత నిచ్చే అవకాశం నాకు కలిగింది. కొండపైనే ఏర్పాటైన వసతుల వల్ల గత నెలలో రికార్డు స్థాయిలో రూ.కోటీ 30 లక్షల ఆదాయం దేవస్థానానికి వచ్చింది. రాబోయే కాలంలో ఒకేరోజు మూడు కోట్ల ఆదాయం వచ్చే అవకాశముంది. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అనేక పనులు పది సంవత్సరాలగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటినన్నిటి పూర్తి చేయడం కోసం ప్రాధాన్యత క్రమంలో వరుసగా ఒక్కొక్కటి మండలాల వారీగా ఉన్న సమస్యలను పరిష్కారం చేసేందుకు ఒక ప్రణాళికను రూపొందించుకున్నాను. ఆలేరు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని48 వేల ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించారు. వారి ఆశలు నెరవేర్చినప్పుడే నాకు సంతృప్తి కలుగుతుంది.

ప్రజాసేవలో ఎవరిని స్ఫూర్తిగా తీసుకుంటారు?

నేను చిన్నప్పటినుండే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను. గాంధీ, నెహ్రూ, ఇందిరాగాంధీ ,రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే ఎంతో అభిమానం. వారు ఈ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం. నియోజకవర్గానికి వస్తే ఆరుట్ల కమలాదేవి, మోత్కుపల్లి నరసింహులు ఆలేరు నియోజకవర్గంలో తమకంటూ ఒక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఆరుట్ల కమలాదేవి తెలంగాణ సాయుధ పోరాట వారసురాలుగా మోత్కుపల్లి నరసింహులు కరెంటు, రోడ్లు ,హాస్టల్ లను నియోజవర్గంలో ఏర్పాటు చేసి ప్రజల మనసులో నిలిచిపోయారు. నేను కూడా వారిలాగా ప్రజలు ఇచ్చిన ఈ అవకాశం ద్వారా నాకంటూ ప్రజల్లో ఒక స్థానం సంపాదించాలనే కోరిక బలంగా ఉంది.

నియోజకవర్గంలో మరో ప్రాధాన్యత అంశం మీకు ఏమిటి?

ఆలేరు నియోజకవర్గ కేంద్రం హైవే మీద పేరుకే ఉంది. కానీ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రెవెన్యూ డివిజన్ ప్రకటించినప్పటికీ ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. నా ప్రధాన కర్తవ్యం గా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేందుకు మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి సహకారంతో రెవెన్యూ డివిజన్ ప్రకటించేదాకా విశ్రమించను. ఈ విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో కూడా చర్చిస్తాను. అదేవిధంగా నియోజకవర్గంలోని మోటకొండూరు మండలంలో మండలం పేరుకే అయింది గానీ అధికారులు గాని భవనాలు గాని పూర్తిస్థాయిలో లేకుండానే గత పాలకులు ఇష్టం వచ్చిన రీతిలో మండలం ఏర్పాటు చేశారు. మోటకొండూరు మండలాన్ని కూడా పూర్తిస్థాయి మండల కేంద్రంగా అభివృద్ధి పరిచే ఆలోచనలో ఉన్నాను.

నియోజకవర్గంలో ప్రజల నుండి మీకు ప్రధానంగా ఎదురవుతున్న సమస్యలు ఏమిటి?

ఆలేరు నియోజకవర్గం అన్ని మండలాల్లోనూ ప్రధానంగా వర్ష కాలం వచ్చిందంటే లో లెవెల్ వంతెనలతో వివిధ గ్రామాల మధ్యన ప్రజల రాకపోకలు వరదల వల్ల నిలిచిపోతున్నాయి. అదేవిధంగా తండాలకు బీటీ రోడ్లు లేకపోవడం, వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు లేకపోవడం యాదిరిగుట్ట ఆలేరు మున్సిపాలిటీలు ఏర్పాటయ్యాయి. కానీ ఆ మున్సిపాలిటీలకు నిధులు లేక అభివృద్ధి కుంటుపడింది. ప్రజలకు పన్నులు భారం పెరిగింది తప్ప అభివృద్ధి కనబడడం లేదని నా దృష్టికి వచ్చింది. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ద్వార (మున్సిపాలిటీ శా

ఖ) అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కొత్తగా చేపట్టడం గతంలో చేపట్టిన వాటిని రోడ్డుపై నీరు నిల్వ లేకుండా చేయడం ,కుక్కలు ,పందులు, కోతులు, దోమలు వంటి సమస్యలకు ఒక పరిష్కారం చేయాల్సిన అవసరముందని నా దృష్టికి వచ్చింది.

ఉపాధి అవకాశాలు ఎలా మెరుగుపరుస్తారు?

కరోనా వచ్చినప్పటి నుండి పట్టణాల నుండి అనేకమంది యువత గ్రామాలకు తరలివచ్చారు. కొందరు డెయిరీ ఫారాలు ,కోళ్ల ఫారాలు ,వ్యవసాయం లాంటి పనులు చేస్తున్నారు. సరిపోను ఆదాయం లేక గత ప్రభుత్వం నిరుద్యోగ భూతాన్ని పెంచి పోషించారని ఈ సమస్య పరిష్కారానికి ఆలేరు నియోజకవర్గం లో హైవే అవకాశం ఉన్నందున 78 వివిధ రకాల ఇండస్ట్రియల్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించే వరకు విశ్రమించను. స్వయం ఉపాధి ద్వారా ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా సహాయ సహకారాలు అందించేందుకు తోడ్పాటు అందిస్తాను.

ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యాక కుటుంబం జీవితం ఎలా ఉంది?

ప్రజాజీవితంలో ప్రజాసేవ చేయాలనుకున్నప్పుడు కొంత కుటుంబానికి సమయం ఇవ్వలేకపోతున్నాను. అయినా నా భార్య అనిత కూతురు అఖిల ,స్మృతి ,కొడుకు శివ నన్ను అర్థం చేసుకొని కుటుంబ బాధ్యత నాపై ఎలాంటి ఒత్తిడి లేకుండా నాకు అండగా నిలబడుతున్నారు. ముఖ్యంగా నా భార్య అనిత పిల్లల బాధ్యత తానే చూసుకుంటూ వచ్చిన అతిథులకు కావలసిన టీ, టిఫిన్ లాంటివి ఏర్పాటు చేస్తూ నా గౌరవాన్ని కాపాడడం నా అదృష్టంగా భావిస్తున్నా.

ప్రతిపక్షాలకు పార్టీ కార్యకర్తలకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాకు వెన్నుముక లాంటి వాళ్ల అండతోనే నేను ఎమ్మెల్యే కాగలిగాను. అధికారం లేకున్నా పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను మోసిన కార్యకర్తలను ఎప్పుడు విస్మరించను. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి ప్రాధాన్యత ఉంటుంది. ఎక్కడైనా అవసరాల మేరకు కొత్త వారి కూడా అవకాశం కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాను. ప్రతిపక్షాలు కేవలం ఎన్నికల వరకే రాబోయే 2029 వరకు అందరూ నాకు స్వపక్షమే నియోజకవర్గ అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీలు ఇచ్చే సూచనలు తప్పకుండా శిరసా హవహిస్తా. నా పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యకర్తలు ,నా అభిమానులు బొకేలు, శాలువాలు పూలమాలలు లాంటి దయచేసి తీసుకురావద్దని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్న. వాటికి ఖర్చుపెట్టే డబ్బులను మీ గ్రామాల్లో పేద ప్రజలకు విద్యార్థులకు మీ తోచిన సహాయం చేస్తే నాకు సంతృప్తిని ఇస్తుంది. ప్రత్యేకంగా వేడుకుంటున్న.

ప్రభుత్వం నుండి మీకు వచ్చే నెల వేతనం ప్రజలకు ఖర్చు పెడతా అని చెప్పారు కదా అమలవుతుందా?

అవును నిజమే నాకు వచ్చే వేతనం మొత్తం విద్యార్థులకు క్రీడాకారులకు అనారోగ్యంగా ఉన్న అత్యంత పేదప్రజలకు ఖర్చు చేయాలని మొదటి నెల జీతం తీసుకొనగానే ప్రకటించాను మొదటి నెల వేతనం నియోజకవర్గంలో గల పేద విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడులు, పెన్నులు అన్ని ప్రభుత్వ స్కూళ్లలో చేశాను. రెండునెలల వేతనం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రీడాకారుల పోటీల కోసం, కాచారంలో ఖర్చు చేశాను. మూడో నెల వేతనం వైద్యం చేయించుకోలేని అత్యంత పేదలకు పంపిణీ చేశారు. 4, 5వ నెల ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఖర్చు చేయాల్సింది ఉంది. నియోజకవర్గంలో ఉన్న అంగన్వాడీ టీచర్లు చాలీచాలని జీతాలతో ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవలందిస్తున్నందున వారికి ఇస్తాను.

చివరి ప్రశ్న ప్రజల నుండి మీరు ఏం కోరుకుంటున్నారు?

ఆలేరు నియోజకవర్గ ప్రజలు నన్ను తమ బిడ్డగా ఆదరించారు. నేను పడుకున్నా, నిలుచున్నా ఈ విషయాన్ని మాత్రం మర్చిపోను. ముఖ్యంగా యువతీ యువకులు మద్యం మత్తు పదార్థాల జోలికి పోవద్దు. రోగాలు వస్తే వేలకు వేలు ఖర్చయితున్నాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. ప్రతి ఒక్కరూ యోగ వ్యాయామం చేయాలి. కూరగాయలు, ఆకుకూరల ఎక్కువగా తినాలి. నా నియోజకవర్గంలోని ప్రజలందరూ అన్నదమ్ముల వల్లే కలిసి మెలిసి గొడవలు లేకుండా జీవించాలనే సంకల్పంతో ఇటు ప్రజలను, అటు లక్ష్మీనరసింహస్వామిని వేడుకుంటున్నాను.







c
m
y
k

గుట్ట పట్టణాభివృద్ధే ఐలన్న ధ్యేయం



- పట్టణ మాజీ ఉపసర్పంచ్ భరత్‌గౌడ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణాన్ని సమ గ్రంగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ప్రభుత్వ విప్ ఆలేర్ ఏంఎల్ఏ బీర్ల ఐలయ్య పని చేస్తున్నారని పట్టణ మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్‌గౌడ్ అన్నారు. బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా ఆయన నవతెలం గాణతో మాట్లడూతూ ఏంఎల్ఏగా ఎన్ని కయ్యాక తక్షణమే గుట్ట సమస్యలను తెలుసుకునేందుకు పట్టణం లోని అన్ని వార్డులలో పర్యటిం చారన్నారు. ప్రత్యేకంగా మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నా రన్నారు. పట్టణంలో ఎంపిటిసిగా పని చేసినందున అన్ని సమస్యలు ఆయనకు తెలుసన్నారు. పట్టణంలో ఇప్పటికే అత్యవసరమైన చోట్ల సీసీరోడ్లు వెయించడన్నారు. స్థానికులకు పట్టణంలో నూతనంగా నిర్మించిన రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నందున ర్యాంప్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను త్వరగా పూర్త య్యేందుకు కృషి జరుగు తుందన్నారు. కొండపైన కూడా భక్తులకు ఇబ్బంది కలగకుండా అధికారులకు ఆదేశాలు జారి చేయడమే కాకుండా స్వయంగా భక్తుల ఇబ్బందులు తెలుసుకోని డార్మెంటరి హాల్ నిర్మాణం, కొబ్బరికాయ కొట్టే స్థలం ఏర్పాటు తక్షణం చేపట్టారన్నారు.ఆటో కార్మికుల సమస్యను వేంటనే పరిష్కరించి కార్మికుల దృష్టిలో దేవుడిగా ఐలన్న నిలిచారని తెలిపారు.







క్రీడల పట్ల ఎనలేని సేవలు

- క్రీడలు మానసికోల్లాసానికి దోహదం
- ఎంపీటీసీ ఫండ్స్‌తో గ్రామాల అభివృద్ధి
- ఎంపీటీసీ ఎడ్ల సుగుణమ్మ రాంరెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రబ్బీ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఉంటూ విద్యార్థిని, విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంచుతూ పలు విధాలుగా సహాయపడుతూ, ఆర్థిక వనరులు సమకూర్చుతూ, క్రీడల పట్ల ఎనలేని సేవలు చేస్తున్నారని, క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని, ప్రేమభావంతో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీస్తాయని ఎంపీటీసీ ఎడ్ల సుగుణమ్మ రాంరెడ్డి అన్నారు. ఎడ్ల సుగుణమ్మ రాంరెడ్డి బీర్ల ఐలయ్య బాటలో నడుస్తూ ఈ సంవత్సరం ఫిబ్రవరిలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ రగ్బీ టోర్నమెంట్ కాచారం గ్రామంలో జరిగింది. ఈ టోర్నమెంట్ కు వచ్చిన ప్రజలకు, అతిథులకు, క్రీడాకారులకు తన సొంత నిధుల నుండి సుమారు 50 వేల రూపాయల ఖర్చుతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎంపీటీసీ ఫండ్స్‌తో సాదువెళ్లి, ధర్మారెడ్డిగూడెం, కాచారం గ్రామాలను అభివృద్ధి చేశానన్నారు.రానున్న రోజులలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.పట్టణాలు, గ్రామాల్లో ఆరు గ్యారంటీలకు మంచిస్పందన వస్తుందని తెలిపారు.పట్టణ, గ్రామాలలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సొంతింటి కలను కాంగ్రెస్ త్వరలోనే సహకారం చేస్తుందన్నారు.ఆగస్టులోపే రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు.



ఆలేరు ప్రజలకు అండగా బీర్ల ఫౌండేషన్

- కష్టాల్లో ఉన్న వారికి సహాయపడమే లక్ష్యం
- గ్రామాల్లో వాటర్‌ఫిల్టర్లు ఏర్పాటు
- ఉచితంగా అంబులెన్స్ సేవలు
- కరోనాలో ప్రజలందరికి నిత్యావసరాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరునియోజకవర్గంలో బీర్ల ఫౌండేషన్ అంటే తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు.ఆలేరు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునేందుకు ప్రస్తుత ఆలేరుఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 2018లో ఏర్పాటు చేసిందే ఈ సంస్థ.ఆలేరు ప్రజలకు తమవంతు సేవ చేయాలనే ధృడసంకల్పంతో తన మిత్రులతో ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు ఆర్థిక సహాయాలు కరోనా సమయంలో నిత్యావసరాలతో పాటు క్షతగాత్రులను తరలించేందుకు ఉచిత అంబులెన్సులు,నిరుపేద ఆడపిల్ల వివాహానికి ఆర్థికసహాయాలు,ఈ ఫౌండేషన్ ద్వారా అందించారు.

కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉండడమే లక్ష్యం

ఆలేరు నియోజకవర్గంలో కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉండడమే లక్ష్యంగా బీర్ల ఫౌండేషన్ సభ్యులు పనిచేశారు.కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా చేయూతని అందించారు. నియోజక వర్గ వ్యాప్తంగా నిరుపేదలకు పెండ్లిండ్లకు ఆర్థికసాయం చేస్తున్నారు. నిరుపేదలు చనిపోతే వారికి ఆసరాగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.కంటిచూపు సమస్యతో బాధపడుతున్న వారికి కూడా ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి కండ్లద్దాలను కూడా పంపిణీ చేశారు. మహిళలకు ఆర్థికస్వాలంబన ఉండేందుకు కుట్టుమిషన్లను కూడా బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి సీతక్క చేతుల మీదుగా కుట్టు మిషన్ల పంపిణీ జరిగింది.ప్రభుత్వం పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్లపై మొండివైఖరితో ఉండడంతో దీక్ష చేస్తున్న 300 కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బియ్యం పంపిణీ చేశారు.

ఫ్లోరైడ్ నీటి నుండి విముక్తి కొరకు వాటర్ ఫిల్టర్లు

ఆలేరు నియోజకవర్గంలో ఫ్లోరిన్ పీడ లేకుండా చేసేందుకు ముందుగా ఫౌండేషన్ ద్వారా వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయడం ప్రారంభించారు.నియోజకవర్గంలోని 8 మండలాల్లో129 గ్రామాల్లో ప్రస్తుతం బీర్ల ఫౌండేషన్ ఇచ్చిన వాటర్‌ఫిల్టర్ ద్వారానే ప్రజలు మినరల్‌వాటర్ తాగుతున్నారు. దీంతో పాటు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వాటర్ క్యాన్‌లను కూడా అందించారు





రాత్రి పగలు తేడా లేకుండా అంబులెన్స్ సేవలు

ఆలేరు నియోజకవర్గంలోని 8 మండలాల ప్రజలు వైద్యంకు ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్యం కొరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్‌లో ఏర్పాటు చేశారు.ఈ అంబులెన్స్‌లు రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నాయి. ఫోన్ వచ్చిన పది నిమిషాల్లోనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తూ పునరుజ్జివం పోస్తున్నాయి.ఆరోగ్య ఆలేరుగా తీర్చిదిద్దెకు ఉచిత అంబులెన్స్‌లో ఒక సాధనంగా ఉపయోగపడుతున్నాయి

కరోనాలో ప్రజలను గుర్తించుకున్నది బీర్ల ఫౌండేషన్

కరోనా కష్టకాలంలో ప్రజలను ఏ ప్రభుత్వాలు ఆదుకోకున్న బీర్ల ఫౌండేషన్ మాత్రం తాము ఉన్నామంటూముందుకొచ్చింది?నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి నిత్యవసరాలు అందించిన ఘనత బీర్ల ఫౌండేషన్‌కి దక్కుతుంది. బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.నిరుపేదలతో పాటు జర్నలిస్టులకు అర్చకులకు నిత్యావసరాలను అందించారు.కరోనా సోకకుండా మాస్కులను శానిటైజర్లను కూడా అందజేశారు.బీర్ల ఫౌండేషన్ ఏర్పాటు చేసిన నుండి ఇప్పటివరకు 120 గ్రామంలో వాటర్‌ఫిల్టర్ లతోపాటు వేల మందికి ఉచిత అంబులెన్సుల ద్వారా సేవలు, నిరుపేదలకు బియ్యం, ఆర్థిక సహాయాలు అందిస్తూ ఫౌండేషన్ విజయవంతంగా ముందుకుసాగుతుంది.

కరోనా కష్టకాలంలో బీర్ల ఐలయ్య సహాయం

- మహాలక్ష్మి పథకంతో మహిళల విద్య, ఉద్యోగిత శాతం పెంచడమే లక్ష్యం
- ఎంపీటీసీ కర్రే విజయ వీరయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కాంగ్రెస్ కార్యకర్తలతో మమేకమై బీర్ల ఐలయ్య సొంత నిధుల నుండి కరోనా కష్టకాలంలో ఎంతో మంది ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేసి ఆపత్కాలంలో ఆపద్బాంధవునిలా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదుకున్నారు.ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బీర్ల ఐలయ్య సేవలు మరువలేనివని కొనియాడారు. నిత్యం కార్యకర్తలతో నవ్వుతూ, సందడిగా ఉంటూ ఉత్సాహాన్ని నింపుతూ క్యాడర్ను బలోపేతం చేసి గ్రామ గ్రామాన తన మార్కును చూపించారు.6 గ్యారంటీలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం క్యాడర్‌లో మరింత ఉత్సాహం నింపిందన్నారు. 6 గ్యారంటీలలో ముఖ్యమైనది మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచితబస్సు ప్రయాణం ద్వారా మహిళలు అధిక సంఖ్యలో ఉన్నత విద్యను అభ్యసించి, మహిళలలో ఉద్యోగితశాతం పెంచాలనే లక్ష్యం, మహిళలు కూడా వస్తువులను తయారుచేసి, వివిధ కర్మ గారాలలో, వివిధ రకాల పనులలో భాగస్వాములై దేశ ఆర్థికవ్యవస్థలో భాగస్వాములను చేయాలనే కాంగ్రెస్ లక్ష్యం నెరవేరుతుందని తద్వారా స్త్రీ పురుష సమానత్వం సాధించబడి, దేశంలో వస్తువులు, సేవలు అధిక మొత్తంలో ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుంది.





అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- బీసీల పక్షపాతి ఐలన్న
- బందారపు భిక్షపతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాష్టంలోని అన్ని వర్గాల అబివద్ధి కాంగ్రేస్ ప్రజాపాలన లోనే సాధ్యమని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతిగౌడ్ అన్నారు.బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లడూతూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బీసీవర్గాల పక్షపాతిగా ఉంటారన్నారు. పదేండ్లుగా యాదగిరిగుట్ట కాంగ్రెస్ కార్యకర్తలకు అన్ని విదాలుగా అండగా నిలిచిన గొప్ప వ్యక్తి బీర్ల ఐలయ్య అని కొనియాడారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉంటూ పార్టీ బలోపేతానికి తీవ్రంగా కషి చేశారన్నారు. ఆయన నాయకత్వంలో ఆలేరులో పార్టీ తిరుగులేని శక్తిగా మారిందన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ప్రజల బాధలు తీర్చడమే తక్షణ అవసరంగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు.

రాజకీయ జీవితం ప్రారంభమైంది ఇలా..

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీర్ల ఐలయ్య విద్యార్థి దశ నుండే రాజకీయాలపై ఆసక్తితో కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) లో చేరి శ్రీ లక్ష్మీ నరసింహ డిగ్రీ కళాశాలలో కాలేజీ సెక్రెటరీగా పని చేశారు.ఆయన 2006లో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా యాదగిరిగుట్ట మండలం తన స్వగ్రామమైన సైదాపురం నుండి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.ఐలయ్య ఆ తరువాత 2008లో యాదగిరిగుట్ట మండల అధ్యక్షునిగా, 2013లో యాదగిరిగుట్ట టౌన్ ఎంపీటీసీగా ఎన్నికై, టీపీసీసీ కార్యదర్శిగా, ఆలేరు కాంగ్రెస్ ఇన్‌చార్జిగా వివిధ హోదాల్లో పని చేశారు.బీర్ల ఐలయ్య 2023 నవంబర్ నెలలో 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతపై 50 వేల ఓట్ల భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన్ను 2023 డిసెంబర్ 15న ప్రభుత్వ విప్‌గా ప్రభుత్వం నియమించింది.

ఇతర పదవులు

బీర్ల ఐలయ్య 1991లో యాదాద్రి భువనగిరి జిల్లా సైదాపురం పాలసంఘం చైర్మెన్‌గా ఎన్నికయ్యారు.

కుమార స్వామి యేలుగల
నవతెలంగాణ-ఆలేరుటౌన్ రిపోర్టర్

నా మిత్రుని సారథ్యంలో ఆలేరు సమగ్రాభివృద్ధి పక్కా

●ఎమ్మెల్యే ఐలయ్య క్లాస్‌మేట్ మాదవులుగౌడ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



నా మిత్రుడు ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సారథ్యంలో ఆలేరు నియోజకవర్గ సమగ్రావృద్ధి చెందడం ఖాయమని, ఆయన ప్రాణ స్నేహితుడు, వర్తకసంఘం అధ్యక్షుడు గడ్డమీది మాదవులుగౌడ్ అన్నారు.ఐలయ్య పుట్టిన రోజు సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లడుతూ పదవ తరగతి వరకు ఇద్దరం కలిసే చదువుకున్నామన్నారు. అప్పటి నుండే ఆయనలో రాజకీయ లక్షణాలు ఉండేవన్నారు.ఆయన రాజకీయఎదుగుదలలో క్లాస్‌మేట్స్‌గా తమ వంతు సహకారం అందించా మన్నారు.కాంగ్రెస్ అభ్యర్థిగా ఐలయ్యను ప్రకటించగానే తామందరం సమావేశమై భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. అనుకున్న విధంగానే భారీ మెజారిటీతో విజయం సాధించారన్నారు.ఆలేరు అభివృద్ధికి ఒక విజన్‌తో ఆయన ముందుకెళ్తున్నారని తెలిపారు. ఐదేండ్లుగా బీర్ల ఫౌండేషన్‌తో ప్రజలకు చేసిన సేవలు మరువలేనివన్నారు.ఆలేరు నియోజక వర్గంలోని అన్ని సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి ఎమ్మెల్యే కావడం సంతోషంగా ఉందని, వాటి పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తాడని మాకు పూర్తి నమ్మకం ఉందన్నారు.







ప్రభుత్వం తరపున వస్తున్న జీతం పేదలకే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తనకు ప్రభుత్వం తరపున ప్రతినెలా వస్తున్న జీత భత్యాలను నిరుపేదలకు అందజేయనున్నట్లు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రకటించారు.అందులో భాగంగా మొదటి నెల జీతంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్‌ను అందజేశారు.రెండో నెల జీతాన్ని క్రీడాకారులకు అందజేశారు.మరల జీతాన్ని కొండపైన వివిద సేవలకు అందించారు.ప్రతినెలా నా జీతాన్ని నిరుపేదలకు అందించడమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఒక్క రూపాయి జీతంతో పని చేశారని ,ఆయననే తాను ఆదర్శంగా తీసుకుని పనిచేస్తున్నానన్నారు.రాబోయే రోజుల్లో ఆలేరు నియోజకవర్గంలో అట్టడుగు వర్గాల వారికి ప్రభుత్వం నుండి వస్తున్న జీతభత్యాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.సమాజ సేవ చేయాలనే ముఖ్యఉద్దేశంతో తాను రాజకీయాలకు వచ్చానని, పేదరికాన్ని తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తానని ప్రకటించారు.

బీర్ల ఐలయ్య జననం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో బీర్ల ఐలయ్య జననం 6 జూన్ 1975న బీర్ల సోమరాజు పిచ్చమ్మ దంపతులకు జన్మించారు. జీవిత భాగస్వామి బీర్ల అనిత, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు. బిఏ ,శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలో చదివారు.















ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు


















గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- దుంబాల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఎమ్మెల్యే సొంత గ్రామం సైదాపురం అభివృద్ధిపై ఎల్లప్పుడూ ప్రత్యేక దృష్టి పెడతారని ఆ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ దుంబాల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఐలయ్య జన్మదినం సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ పదేండ్ల కింద ఆయన సర్పంచ్‌గా ఉన్న సమయంలో అప్పటి సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి సహకారంతో రూ.కోట్ల నిధులు తీసుకొచ్చి ప్రతి గల్లీలో సీసీరోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయించారన్నారు. ఐదేండ్ల కింద పార్టీ అభ్యర్థి అయిన స్వంత అన్నను భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. ఎంపీటీసీగా, కోఆపరేటివ్ డైరెక్టర్‌గా పార్టీ అభ్యర్థులను సునాయసంగా గెలిపించుకోవడంలో ఐలయ్య పాత్ర కీలకమైందన్నారు. సైదాపురం గడ్డను కాంగ్రెస్‌కు అడ్డాగా మార్చారన్నారు. ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో కూడా చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి గ్రామం నుండి మెజార్టీ వచ్చిందని తెలిపారు. రాబోయే స్థానికసంస్థల్లో సైదాపురంలో కాంగ్రెస్ జెండాకు ఎదురేలేదని దీమా వ్యక్తం చేశారు.









అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 06-06-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 107
Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar
12 పేజీలు వెల : 6.50



విలువలు కాపాడడం న్యాయమూర్తుల బాధ్యత

- ఆక్స్‌ఫర్డ్‌లో చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ప్రసంగం

న్యూఢిల్లీ : వ్యవస్థను పరిరక్షించగల రాజ్యాంగ విలువలను కాపాడుతూ వాటిని కొనసాగించేలా చూడడమన్నది న్యాయమూర్తుల బాధ్యత అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. సమాజంలో న్యాయాధికారులు పోషించగల మానవీయ పాత్ర అనే అంశంపై ఆయన బుధవారం ఆక్స్‌ఫర్డ్ యూనియన్ సొసైటీలో ప్రసంగించారు. తదనంతరం విద్యార్థులు అడిగిన ...11లో

9న మోడీ ప్రమాణ స్వీకారం

మూడోసారి అధికార పగ్గాలు

- 17వ లోక్‌సభ రద్దుకు కేంద్ర మంత్రివర్గం సిఫారసు
- రాజీనామా లేఖను రాష్ట్రపతికి అందజేసిన ప్రధాని మోడీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో సాధారణ మెజారిటీ కంటే తక్కువ స్థానాలకే పరిమితమైన ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలతో కలిసి మరోమారు బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఈనెల 9న నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 7న కూటమి ఎంపీల సంతకాలు సేకరించి రాష్ట్రపతి ముర్ముకు సమర్పిస్తారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడటంతో 17వ లోక్‌సభ రద్దుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం బుధవారం సిఫారసు చేసింది. దీంతో 18వ లోక్‌సభ ఏర్పాటుకు, కొత్త ప్రభుత్వం పగ్గాలు చేపట్టడానికి మార్గం సుగమమైంది.

ప్రస్తుత లోక్‌సభ పదవీకాలం జూన్ 16తో ముగియడంతో మోడీ 2.0 చివరి మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రధాన మంత్రి నివాసంలో జరిగిన ...11లో

మోడీ పేరు ఏకగ్రీవం

- ఎన్డీఏ భేటీలో నిర్ణయం
- రాష్ట్రపతిని కలిసిన ఎన్డీఏ నేతలు

వివరాలు 11లో

ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తాం

బలమైన ప్రతిపక్షంగా సమస్యలపై పోరాడుతాం

- బీజేపీకి ప్రజలు తగిన సమాధానం ఇచ్చారు : ఇండియా ఫోరం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో బీజేపీ పాలనను అంతమొందించాలన్న ప్రజల ఆకాంక్షను సాకారం చేసేందుకు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటామని ఇండియా ఫోరం ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల సమీక్షపై బుధవారం సాయంత్రం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఇండియా ఫోరం భేటీ అయ్యింది. ఇందులో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ ప్రయత్నానికి వ్యతిరేకంగా తొందరపాటు చర్యలు తీసుకోకూడదని నిర్ణయించింది. బలమైన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను లేవనెత్తుతామని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా వ్యతిరేకిస్తామని ఇండియా ఫోరం నేతలు స్పష్టం చేశారు.

సమావేశానంతరం మల్లికార్జున్ ఖర్గే మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో బీజేపీ ద్వేషపూరిత రాజకీయాలకు ప్రజలు తగిన సమాధానం చెప్పారన్నారు. ఇది రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇచ్చిన తీర్పు అని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, మోడీ పాలనలో సృష్టించిన బీజేపీ క్రోనీ క్యాపిటలిజానికి వ్యతిరేకంగా ఉందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణపై ఓటర్లు ఆసక్తి చూపారని, ఇండియా ఫోరానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మోడీ నాయకత్వంలో బీజేపీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ఇండియా ఫోరం పోరాటం కొనసాగుతూనే ...11లో

బీజేపీ కోసం బీఆర్ఎస్ ఆత్మబలిదానం



క్రాస్‌ఓటింగ్‌తోనే ఆపార్టీకి డిపాజిట్లు గల్లంతు

- కేసీఆర్ రాజకీయ జూదరి
- ఆయనకు కుట్రలు, కుతంత్రాలే తెలుసు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆత్మప్రభోదానుసారం నడుచుకోవాలి
- ఇది మాకు రెఫరెండమే..ప్రజల ఆశీర్వాదం దక్కింది
- అసెంబ్లీ ఎన్నికల కంటే ఓట్ల శాతం పెరిగింది
- రాహుల్‌గాంధీ పాదయాత్రతో దేశమంతటా మెరుగైన ఫలితాలు
- మోడీ గ్యారంటీలకు కాలం చెల్లింది..ఆయన తప్పుకోవాలి

చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణస్వీకారానికి వెళ్తా : సీఎం రేవంత్‌రెడ్డి

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు

రాష్ట్రంలో ఇకపై ఏటా డిసెంబర్ తొమ్మిదో తేదీన తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ రోజు సచివాలయంతో పాటు అన్ని కార్యాలయాల్లోనూ ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. డిసెంబర్ 9న తెలంగాణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. ఈసారి ఉత్సవాలకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీని ఆహ్వానించే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి బీఆర్ఎస్ నాయకులు ఆత్మబలిదానం, అవయవదానం చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండమ్ అని చెప్పామనీ, ఆ మాట మీద నిలబడి ఉన్నామని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్ షేరింగ్ పెరిగిందన్నారు. ఇచ్చిన మాట మేరకు వంద రోజుల్లో ఐదు గ్యారెంటీలను అమలు చేయడంతో ప్రజలు 1.5 శాతం ఎక్కువ ఓట్లను వేసి ఆశీర్వదించారని తెలిపారు. 150 రోజుల పాదయాత్ర, ప్రజాస్వామిక వాదులను ఒక్కటి చేయడం, ఇండియా కూటమిని సమన్వయం చేసుకుని ముందుకు సాగడం లాంటి విషయాల్లో రాహుల్‌గాంధీ సక్సెస్ అయ్యారన్నారు. మోడీ గ్యారంటీకి కాలం చెల్లిందనీ, ఎన్డీఏ కూటమి నుంచి ఆయన తిరిగి ప్రధాని పదవి చేపట్టొద్దని హితవుపలికారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి 64 మంది ఎమ్మెల్యేలు, తమ మిత్రపక్షం సీపీఐ నుంచి ఒక ఎమ్మెల్యే గెలుపొందారనీ, అప్పుడు 39.5 శాతం ఓట్లు దక్కాయని చెప్పారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో 41 శాతం ఓట్లతో 8 ఎంపీ సీట్లు గెలిచామనీ, ఆ రకంగా 1.5 శాతం మేర ఓట్లు పెరిగాయని చెప్పారు. అదే సమయంలో కొత్తగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్థానాన్ని దక్కించుకున్నామన్నారు. 2019లో ...10లో

నేటినుంచి జయశంకర్ బడిబాట

19 వరకు నిర్వహణ

- సవరణ మార్గదర్శకాలు విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గురువారం నుంచి జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈనెల 19 వరకు నిర్వహిస్తారు. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం సవరణ మార్గదర్శకాలను బుధవారం జారీ చేశారు. అనంతరం సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్య బట్టు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల మూడు నుంచి ప్రారంభం కావాల్సిన బడిబాట కార్యక్రమం గురువారానికి వాయిదా పడిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. అన్ని ఆవాసాల్లో బడిఈడు పిల్లలను గుర్తించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదును పెంచాలనీ, నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. సర్కారు బడుల్లో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించాలని కోరారు. స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జీ), అమ్మ ఆదర్శ పాఠశాల ...10లో

ఉత్కంఠగా పట్టభద్రుల కౌంటింగ్..

- కొనసాగుతున్న మొదటి రౌండ్ లెక్కింపు
- ప్రతి రౌండ్‌లో 48 వేల ఓట్ల లెక్కింపు
- రాత్రి వరకు తేలనున్న ఫలితం
- పకడ్బందీగా కౌంటింగ్ : కలెక్టర్
- లెక్కించిన ఓట్లలో మల్లన్న ముందంజ

వివరాలు 2లో

హైదరాబాద్‌లో భారీ వర్షం

ఉరుములు, మెరుపులు

- ట్రాఫిక్ జామ్.. వాహనదారుల ఇబ్బందులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారింది. పలు ప్రాంతాల్లో ముందుగా ఓ వైపు ఎండ.. మరోవైపు వర్షపు జల్లులు పడ్డాయి. ఆ తర్వాత ఉరుములు, మెరుపుతో కూడిన భారీ వర్షం కురిసింది. దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, కూకట్‌పల్లి, బాలానగర్, మూసాపేట్, పరిసర ప్రాంతాల్లో వర్షం పడింది. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. శిల్పారామం, కొండాపూర్, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, తార్నాక, లక్డీకాపూల్, కోఠి, గచ్చిబౌలి, మాదాపూర్, లింగంపల్లి, కూకట్‌పల్లి, ఎర్రగడ్డ, పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకాపూల్, ట్యాంక్‌బండ్, లిబర్టీ, హిమాయత్‌నగర్, బషీర్‌బాగ్, నాంపల్లి, అబిడ్స్, పాతబస్తీ, చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, బార్కాస్, వనస్థలిపురం, మెహిదీపట్నంతోపాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో రహదారులపై ...11లో

నైతిక విజయం 'ఇండియా' దే..

పడిపోయిన మోడీ గ్రాఫ్

- చంద్రబాబు, నితీశ్‌కుమార్.. ఇద్దరూ మోడీ బాధితులే..
- వారు 'ఇండియా'కు మద్దతివ్వాలి
- సీపీఐ(ఎం)కు ఓటేసిన వారందరికీ కృతజ్ఞతలు : విలేకరుల సమావేశంలో జూలకంటి



నవతెలంగాణ -మిర్యాలగూడ

దేశవ్యాప్తంగా మోడీ గ్రాఫ్ పడిపోయిందని, నైతికంగా ఇండియా కూటమి విజయం సాధించిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో గతంలో బీజేపీకి 303 ఎంపీ సీట్లు ఉండేవని, ప్రస్తుతం 240 సీట్లకు పరిమితమైందని చెప్పారు. 63 సీట్లు బీజేపీ కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. రాముని పేరుతో అయోధ్యలో ఎన్నికలకు వెళితే అదే నియోజకవర్గంలో ఆ పార్టీ ఓడిపోయిందన్నారు. దేశవ్యాప్తంగా ఇండియా బ్లాక్‌ను ప్రజలు ఆదరించారని, మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో మోడీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని విపక్షాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ సరిగా పని చేయలేదని, విపక్షాలు చేసిన ఫిర్యాదులపై స్పందించినట్లయితే ఇండియా బ్లాక్‌కు మరిన్ని సీట్లు పెరిగేవని తెలిపారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు కు చంద్రబాబు, నితీశ్‌కుమార్ కీలకంగా మారారని, వీరు కూడా గతంలో మోడీ బాధితులేనని.. అనివార్యంగా, గత్యంతరం లేక మోడీకి మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, దేశ భవిష్యత్‌ను కాపాడేందుకు, లౌకికవాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ ఇరువురు ఇండియా బ్లాక్‌కు మద్దతు ఇస్తే బాగుంటుందని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి క్రాస్ అయ్యాయని, అందువల్లే ఎనిమిది స్థానాలు గెలిచిందని చెప్పారు. గెలిచిన ప్రజాప్రతినిధులు, పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. భువనగిరి పార్లమెంట్లో సీపీఐ(ఎం) ఒంటరిగా పోటీ చేసిందని, డబ్బులు ఖర్చు పెట్టకుండా పేద ప్రజల ఆదరాభిమానా లతో 28,730 ఓట్లు సాధించుకోవడంతో జహంగీర్ నైతికంగా విజయం సాధించి నట్టు చెప్పారు. సీపీఐ(ఎం)కు ఓటు వేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, బావండ్ల పాండు, వినోద్ నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి పాల్గొన్నారు.

ప్రజల్లోనే ఉంటా..

- భావోద్వేగానికి గురైన సుగుణ
- నైతికంగా కాంగ్రెస్‌దే విజయం : ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నికల్లో గెలుపోటములు సహజం.. తాను ఓడినా నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రజాసేవ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సుగుణ భావోద్వేగానికి గురవుతూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం, ఒక గొప్ప ఆశయంతోనే ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారి తరపున ప్రశ్నించే గొంతుకగా ఉంటానని అన్నారు. ఇప్పుడు ఓటమి చెందినా కుంగిపోకుండా ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని చెప్పారు. ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చామని, ప్రజల తీర్పును గౌరవిస్తామని అన్నారు. ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ నైతిక విజయం కాంగ్రెస్‌దేనన్నారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ స్వాగతిస్తామన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా రాజకీయాల్లో రాణించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్టానం ఆదివాసీ మహిళ ఆత్రం సుగుణక్కకు టికెట్ కేటాయించిందన్నారు. అందరి సమిష్టి కృషి వల్లే ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ఓట్లు సాధించిందన్నారు. ఇదే తమ గొప్ప విజయంగా భావిస్తున్నామని అన్నారు. బీజేపీ నాయకులు సంబరాలు చేసుకోవడం కాదని, ప్రజా సేవకు అంకితం కావాలని హితవు పలికారు. పార్లమెంట్‌లో ఓటమి చెందడానికి కొందరు కాంగ్రెస్ నేతలే కారణమని కొన్ని మీడియా సంస్థలు అసత్య ప్రచారం చేశాయని, అందులో వాస్తవం లేదని అన్నారు.

నిద్రిస్తున్న కార్మికుని పై నుంచి వెళ్లిన లారీ

- అక్కడికక్కడే మృతి



(ఫైల్)

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

పొట్టకూటి కోసం సొంతూరును వదిలి వచ్చి భవన నిర్మాణ పని చేస్తున్న కార్మికున్ని నిద్రలోనే లారీ పొట్టనపెట్టుకుంది. నిర్మాణంలో ఉన్న భవనం ఆవరణలో పడుకున్న కార్మికుని పైనుంచి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బీహార్‌కు చెందిన హరేరామ్ భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్నాడు. నిర్మాణంలో ఉన్న భవనం ఆవరణలోనే నిద్రించాడు. ఆ సమయంలో అతనిపై నుంచి రెడీమిక్స్ లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కల దాడిలో బాలుడి మృతి

- రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లో ఘటన

నవతెలంగాణ-మియాపూర్

కుక్కల దాడిలో బాలుడు మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిక్షాటన చేస్తున్న కుటుంబానికి చెందిన బాలుడు సాత్విక్(6) మంగళవారం సాయంత్రం ఆడుకుంటానని వెళ్లి కనిపించకుండా పోయాడు. ఎంత వెతికినా బాలుడి ఆచూకీ లభించలేదు. కాగా, బుధవారం ఉదయం మక్తాలోని నిర్మానుష్య ప్రాంతంలో బాలుని మృతదేహం కనిపించింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాలుని శరీరంపై ఉన్న గాయాలను బట్టి కుక్కలు దాడి చేసినట్టు గుర్తించారు. డంపింగ్ యార్డు కావడంతో అక్కడ అధికంగా కుక్కలు ఉంటాయని, కుక్కలే దాడి చేసి ఉంటాయని నిర్ధారించారు. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రజాతీర్పును గౌరవిస్తాం

సీపీఐ(ఎం)ను ఆదరించిన ఓటర్లకు కృతజ్ఞతలు

- ఎన్నికల్లో పోటీ చేసి లక్ష్యాలను చేరుకున్నాం
- ప్రజా పోరాటాలు ఆగవు : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో ప్రజాతీర్పును గౌరవిస్తున్నామని, సీపీఐ(ఎం)ను ఆదరించిన ఓటర్లకు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి, జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రజలే సీపీఐ(ఎం)కు విరాళాలు ఇచ్చి ఓట్లు వేశారని తెలిపారు. గతం కన్నా అధికంగా ఓట్లు వేసి ఆదరించారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరి ఎంపీగా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి సీపీఐ(ఎం) మూడు లక్ష్యాలతో ముందుకొచ్చిందన్నారు. పార్టీ చరిత్రను, విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. ప్రజా పోరాటాలతో వచ్చిన ఫలితాలను ప్రజలకు వివరించామన్నారు. వీటితోపాటు ఇతర పార్టీలు చేస్తున్న అవినీతి, అక్రమాలను బయట పెట్టామని చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వైఫల్యాలు, మతోన్మాద, ఆర్థిక, రాజకీయాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురాగలిగామన్నారు.

ఎన్నికల సందర్భంగా తనకు సహకరించిన పార్టీ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, మండల, గ్రామ కమిటీలు, పార్టీ సానుభూతిపరులు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీపీఐ(ఎం)కి వచ్చిన ఓట్లపై సమీక్ష చేసి లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పారు. భువనగిరి ఎంపీగా ఎన్నికైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు తీసుకు రావాలని కోరారు.ఎయిమ్స్ వైద్యశాలలో పూర్తిస్థాయిలో సేవల కోసం పోరాటం చేస్తామన్నారు. జిల్లా కేంద్రంలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలతో పాటు మెట్రో, ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్ల రాక కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా చౌటుప్పల్, ఇబ్రహీంపట్నం ప్రాంతాలకు రైలు సౌకర్యం కల్పిస్తామని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, కల్లూరు మల్లేశం, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ పాల్గొన్నారు.

పర్యావరణ విధ్వంసంపై గళమెత్తాలి

- చెరువులు, కుంటల కబ్జా పెను ప్రమాదం
- అడవులు అంతరించడం వల్లే కరువు, కాటకాలు : ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ లుబున సర్వత్



నవతెలంగాణ- ఓయూ

పర్యావరణ విధ్వంసంపై ప్రతి ఒక్కరూ గళం ఎత్తాలని ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ లుబున సర్వత్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల సంయుక్తంగా ఓయూలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సెమినార్‌లో లుబున సర్వత్ మాట్లాడుతూ.. నగరంలో వందల సంఖ్యలో చెరువులు, కుంటలు కబ్జాకు గురయ్యాయని, తద్వారా పర్యావరణానికి పెను ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కబ్జాకోరుల నుంచి చెరువులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందివ్వా లంటే నేడు సమాజంలో జరుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిర్మూలించాల్సిందేనని చెప్పారు. ప్రముఖ పర్యావరణవేత్త,ఐఐటీ శాస్త్రవేత్త బాబురావు మాట్లాడుతూ.. మానవుడు తన అవసరం కోసం ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో పెను విధ్వంసాన్ని కోరుకుంటున్నాడని చెప్పారు. కొందరు స్వార్థపరులు, స్వార్థ రాజకీయాలు, అభివృద్ధి చెందిన దేశాల ఆధిపత్య దాహం పంచభూతాలను కాలుష్య కాసారంగా మార్చుతున్నాయని చెప్పారు. ఉపరితల వనరులతోపాటు భూగర్భాలు, ఖనిజాలను విచక్షణా రహితంగా వాడటం వల్ల రానున్న రోజుల్లో కాలుష్యం పెరిగి సహజ వనరులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. అడవులు అంతరించిపోవడం వల్ల కరువు కాటకాలు సంభవిస్తున్నాయని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ సైనిక కార్యకలాపాల్లో వాడుతున్న ద్రావణాలు,ఇంధనాలు, విష రసాయనాలు పర్యావరణంలోకి విషాన్ని చేర్చుతున్నాయని వివరించారు.

జేఎన్‌టీయూ అకాడమిక్ అఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ కెఎం.లక్ష్మణరావు మాట్లాడుతూ.. విచ్చలవిడి వాహన వినియోగంతో వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతోందన్నారు. వ్యక్తిగత వాహనాల వినియోగంపై ప్రభుత్వం ఆంక్షలు విధించాలని కోరారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులంతా నడుం బిగించాలని కోరారు. భవిష్యత్‌లో ఎండల తీవ్రత పెరగకుండా ఉండాలన్నా, కరువు, కాటకాలు రాకుండా ఉండాలన్నా,సరైన సమయంలో వర్షాలు పడాలన్నా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చెప్పారు. ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పి.రజిని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర కార్యదర్శి రాజా, లింగస్వామి, అల్తాఫ్, సాయి, విద్యాసాగర్, మాణిక్యాలరావు, కళాశాల ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి, అధ్యాపకులు ప్రమీల, సంధ్యారాణి, కిరణ్ మై, విద్యార్థులు పాల్గొన్నారు.

నేనెవ్వరి దయాదాక్షిణ్యాలతో గెలవలేదు

- రేవంత్‌రెడ్డి కన్నా రెండు ఆకులు ఎక్కువే చదివా
- మెదక్‌లో నీలం మధు బలిపశువు : ఎంపీ రఘునందన్‌రావు




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తానెవ్వరి దయాదాక్షిణ్యాలతో ఎంపీగా గెలువలేదనీ, ప్రజల ఆశీస్సులతో విజయం సాధించానని మెదక్ ఎంపీ ఎం. రఘునందన్‌రావు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సొంత జిల్లాలో ఎమ్మెల్సీ అభ్యర్థిని, ఎంపీని గెలిపించుకోలేని రేవంత్‌రెడ్డి పొంకణాలు కొడుతున్నారని విమర్శించారు. ఆయన పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిన దొంగ అని సమాజానికంతా తెలుసునని దెప్పిపొడిచారు. రేవంత్‌రెడ్డీ..మల్కాజ్ గిరి సీటు ఎంతకు అమ్ముకున్నావు అని ప్రశ్నించారు. సిట్టింగ్ సీటు మల్కాజ్ గిరి ఓడిపోతే పట్టించుకోవడం లేదుగానీ మెదక్ గురించి ఎందుకని నిలదీశారు. హరీష్ రావు నాకు మద్దతు ఇచ్చారనీ తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిలో అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్‌రావును ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి డబ్బులు పంచుతుంటే ఎందుకు ఆపలేకపోయావని నిలదీశారు. ఒక్క పోలీస్ కూడా రేవంత్ రెడ్డి మాటలు వినడం లేదని బాంబు పేల్చారు. రేవంత్ రెడ్డి ప్రియ మిత్రుడు హరీష్ రావును సిద్దిపేటలో ఓడించేది బీజేపీ అభ్యర్థినే అని నొక్కి చెప్పారు. తాను తెలంగాణ కోసం రోడ్లెక్కి కొట్లాడాననీ, తన గురించి మాట్లాడేప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ గెలిచిన ఎనిమిది చోట్లా బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బదిలీ అయ్యిందా? అని ప్రశ్నించారు.హరీశ్‌రావు తనకు ఓట్లు వేయించారని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయడానికి రేవంత్‌రెడ్డి సిద్ధమేనా అని సవాల్ విసిరారు. నీలం మధు హరీశ్‌రావు శిష్యుడు కాదా? ఆయన్ను బలిపశువును చేసింది రేవంత్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. వాళ్లిద్దరూ కలిసి మధును బకరా చేశారని విమర్శించారు. పౌరుషముంటే కేసీఆర్, హరీశ్‌రావులను 25 రోజుల్లో అరెస్టు చేయాలని సవాల్ విసిరారు

మోడీకి ఎదురుదెబ్బ

తగ్గిన భారత ప్రధాని ప్రాభవం

- అధికారానికి కావాలి సాయం
- లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రదర్శనపై
- ప్రపంచ మీడియా నివేదన



న్యూఢిల్లీ : భారత్‌లో మంగళవారం వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై జాతీయ మీడియానే కాదు.. ప్రపంచ మీడియా కూడా దృష్టి సారించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, దాని కూటమికి చేదు ఫలితాలు వచ్చాయని పలు మీడియా సంస్థలు నివేదించాయి. పలు రకాల శీర్షికలతో కథనాలను, వార్తలను అందించాయి. ఇందులో 'ది వాషింగ్టన్ పోస్ట్', 'ది గార్డియన్', 'బీబీసీ' వంటి అంతర్జాతీయ వార్త సంస్థలు ఉన్నాయి.

మోడీకి, ఆయన పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ : ది వాషింగ్టన్ పోస్ట్

అమెరికా డైలీ 'ది వాషింగ్టన్ పోస్ట్'.. భారత్‌లోని లోక్‌సభ ఎన్నికలు ప్రధాని మోడీకి, ఆయన పార్టీ (బీజేపీ)కి పెద్ద ఎదురుదెబ్బగా అభివర్ణించింది. ప్రధాని మోడీ నాయకత్వాన్ని ఊహించని తిరస్కరణగా ఓటర్లు నిర్ణయించారని పేర్కొన్నది. ఈ ఫలితాలు దశాబ్దకాలంగా అత్యంత ప్రబలమైన భారత రాజకీయ నాయకుడి అజేయత ప్రకాశాన్ని ప్రభావితం చేశాయని వివరించింది. ఇన్నేండ్ల తర్వాత తొలిసారి మోడీ బలహీనంగా కనిపించారని ది వాషింగ్టన్ పోస్ట్ రాసుకొచ్చింది.

మెజారిటీ కోల్పోయిన మోడీ : ది గార్డియన్

ఎన్నికల్లో బీజేపీకి విజయం ఏకపక్షమని వేసిన అంచనాలు నిజం కాలేదని బ్రిటీష్ డైలీ ది గార్డియన్ పేర్కొన్నది. బలమైన ప్రధానికి, ఆయన హిందూ జాతీయవాద రాజకీయాలకు వ్యతిరేకంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎదురుదెబ్బలు తగిలినట్టు స్పష్టమైందని వివరించింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మోడీకి 'ఊహించని దెబ్బ'గా ఎలా నిలిచాయో తన కథనంలో 'ది గార్డియన్' రాసుకొచ్చింది.అలాగే, ఎన్నికల ప్రచారాల్లో మత రాజకీయాలను తీసుకొచ్చి ఓట్లను పొందుదామని బీజేపీ భావించిందని వివరించింది. ప్రతిపక్ష ఇండియా కూటమి విజయాన్ని హైలెట్ చేసింది.

తగ్గిన మెజారిటీతో మోడీ విజయం : బీబీసీ

లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో ప్రధాని మోడీ విజయాన్ని సాధించారని బీబీసీ నివేదించింది. మోడీ పదేండ్ల పాలనకు ఈ ఎన్నికలు రెఫెరెండం అని అంతా భావించారనీ, అయితే, ఎన్నికల ఫలితాలు మాత్రం ఎక్కువగా నిరుత్సాహపర్చాయని వివరించింది. ఆశించిన ఫలితాలు సాధించకపోవటంతో దేశవ్యాప్తంగా బీజేపీ కార్యాలయాలు 'విచారంగా, చీకటి'గా కనిపించాయని బీబీసీ రిపోర్టర్లు పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు బీజేపీకి పోటీనిచ్చాయని బీబీసీ గుర్తించింది.

అధికారం కోసం కావాలి సాయం : ది న్యూయార్క్ టైమ్స్

ది న్యూయార్క్ టైమ్స్.. మోడీ తన ప్రాభవాన్ని కోల్పోయారని పేర్కొన్నది. ఈ ఎన్నికల్లో ఆయన అధికారంలో ఉండాలంటే ఇతర పార్టీల సాయం కావాల్సి ఉంటుందని నివేదించింది. ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత మోడీపై కనబడిందని వివరించింది.

తెలంగాణలో భవిష్యత్తు బీజేపీదే

- ఓటుబ్యాంకు 35 శాతానికి పెరిగింది
- పేదలకు సొంతిండ్లు కట్టించడం మా బాధ్యత : ఎంపీ ఈటల



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు 8 స్థానాలను కట్టబెట్టి తెలంగాణలో భవిష్యత్తు బీజేపీదేనని సంకేతాలిచ్చారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలోని పేదలకు ఇండ్లు కట్టించే బాధ్యత తమదని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మోడీ మరోసారి ప్రధాని కావాలని యావత్ తెలంగాణ ప్రజానీకం కోరుకున్నదన్నారు. అందుకే ఈస్థాయిలో ఫలితాలు వచ్చాయని చెప్పారు. తమ పార్టీ ఓటు బ్యాంకు 35 శాతానికి పెరిగిందని చెప్పారు. ఓడిపోయిన స్థానాల్లో ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల్లో తప్ప అన్నింటిలోనూ ద్వితీయ స్థానంలో తమ అభ్యర్థులు నిలిచారన్నారు. బీజేపీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మల్కాజిగిరి తన సీటు, మహబూబ్‌నగర్ తన సొంత నియోజకవర్గం అని విర్రవీగిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు గట్టి బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వ సహాయసహకారాలను తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తే వెంటపడి పని చేయిస్తామన్నారు. నెహ్రూ తరువాత దేశ చరిత్రలో మోడీ మూడోసారి ప్రధాని కాబోతున్నారని చెప్పారు. ఇండియా కూటమి అధికారం చేపడుతుందనీ, చంద్రబాబు, నితీశ్‌కుమార్‌ను కలుస్తామని కాంగ్రెస్ నేతలు వెకిలి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఐదేండ్ల పాటు ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

2030 నాటికి మానవ మనుగడే ప్రశ్నార్థకం

- భూమి ఎడారీకరణను నివారించాలి
- రిటైర్డ్ శాస్త్రవేత్త, ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ కె.బాబురావు



నవతెలంగాణ-బంజారాహిల్స్

దేశంలో ఉష్ణోగ్రతలు ప్రస్తుతంలాగే పెరిగితే 2030 నాటికి మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని రిటైర్డ్ శాస్త్రవేత్త, ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ కె.బాబురావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం నెక్లెస్ రోడ్డులోని లవ్ హైదరాబాద్ వద్ద మానవహారం నిర్వహించారు. "సేవ్ హుస్సేన్ సాగర్ - సేవ్ హైదరాబాద్" నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి "మనభూమి - మన భవిత" నినాదంతో భూమి ఎడారీకరణను నిరోధించాలని, భూమిని కాపాడాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో ఎడారీకరణ 23 శాతంగా ఉండి, పెరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. దీనిని నిరోధించాలన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ అవసరాల కోసం విచ్చలవిడిగా థర్మల్ ప్లాంట్లను ప్రోత్సహించిందని, ఫలితంగా పర్యావరణానికి తీవ్ర విఘాతం ఏర్పడిందని తెలిపారు. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ సమీక్షను ఆర్థిక దుర్వినియోగం అనే కోణంలోనే చూస్తున్నదని, పర్యావరణ కోణంలో కూడా పరిశీలన జరగాలని సూచించారు. నగరాన్ని ఫార్మా హబ్‌గా మార్చి పెట్టుబడిదారుల లాభాల కేంద్రంగా మారుతున్నారని, కానీ పర్యావరణపరంగా నగరం తీవ్ర ప్రమాదంలో ఉందన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ.. హుస్సేన్ సాగర్ మంచి నీటి సాగర్‌గా ఉండేదని, నేడు కాలుష్య కేంద్రంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక వ్యర్థాలు ముఖ్యంగా ఫార్మా వ్యర్థాలు సాగర్‌లోకి వదులుతున్నారని, దాన్ని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హుస్సేన్ సాగర్‌ను ప్రక్షాళన చేసి మంచినీటి కొలనుగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ప్రభుత్వం.. ఆచరణలో కొబ్బరిలా హుస్సేన్ సాగర్‌ను భక్షించారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం మూసీ, హుస్సేన్‌సాగర్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో "మనభూమి-మన భవిత" అనే ఐక్యరాజ్యసమితి నినాదాన్ని ప్రతిబింబించేలా చేసిన "భూగోళం చిహ్నం" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య అధ్యక్షత వహించగా, ఎం.శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. హైదరాబాద్ జిందాబాద్ నాయకులు మల్లం రమేష్, పి.శ్రీనివాస్, మోహన్, సైదులు, సుకుమార్, రాజమౌళి, అస్మిత, సంగీత, మాధవి, శ్రీవల్లి, గోపాల్, నర్సింగ్‌రావు, రమేష్, రఘు, మల్లయ్య, బాబు పాల్గొన్నారు.

ఉత్కంఠగా పట్టభద్రుల కౌంటింగ్

- కొనసాగుతున్న మొదటి రౌండ్ లెక్కింపు
- ప్రతి రౌండ్‌లోనూ 48 వేల ఓట్ల లెక్కింపు
- రాత్రి వరకు తేలనున్న ఫలితం
- పకడ్బందీగా కౌంటింగ్ : కలెక్టర్
- లెక్కించిన ఓట్లలో మల్లన్న ముందంజ

నవతెలంగాణ -మిర్యాలగూడ

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ ఉత్కంఠ రేపుతోంది. బుధవారం ఉదయం 8 గంటలకు నల్లగొండలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కేంద్రంలో ప్రారంభమైన కౌంటింగ్ తొలుత బ్యాలెట్ బాక్స్‌లో నుంచి బ్యాలెట్ తీసి 25 చొప్పున కట్టలు కట్టారు. సాయంత్రం నాలుగ్గంటల వరకు కట్టలు కట్టడం పూర్తయింది. ఆ తర్వాత మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. మొత్తం కౌంటింగ్‌లో నాలుగు హాళ్లలో 96 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క హాల్లో 24 టేబుల్స్ ఉన్నాయి. టేబుల్‌కు 500 ఓట్ల చొప్పున ప్రతి రౌండ్లో 48 వేల ఓట్లు లెక్కించే విధంగా ఏర్పాటు చేశారు. మొదటగా చెల్లిన, చెల్లుబాటు కానీ ఓట్లను వేర్వేరు చేశారు. బుధవారం రాత్రి పది గంటల వరకు అందిన సమాచారం మేరకు లెక్కించిన ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ముందంజలో ఉన్నారు. కాంగ్రెస్‌కు 2167 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి 1573 ఓట్లు వచ్చాయి. అయితే చెల్లని ఓట్లు కూడా భారీగా పడినట్టు సమాచారం. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి 750 ఓట్లు పడ్డాయి.

ఈ పట్టభద్రుల నియోజకవర్గంలో మొత్తం 4,63,839 ఓట్లు ఉండగా, గత నెల 27న జరిగిన పోలింగ్‌లో 3,36,013 ఓట్లు నమోదయ్యాయి. ఓట్లను లెక్కించేందుకు 1800 మంది సిబ్బందిని నియమించారు. షిఫ్ట్‌ల వారీగా సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఒక బ్యాచ్ 900మంది విధులు నిర్వహించగా, మధ్యాహ్నం 3 గంటల నుంచి అర్ధరాత్రి వరకు మరో బ్యాచ్ విధులు నిర్వర్తించారు.

పకడ్బందీగా లెక్కింపు : కలెక్టర్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపును పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్, రిటైనింగ్ అధికారి దాసరి హరి చందన తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు.. పోలైన ఓట్లలో 51 శాతం వస్తే విజేతగా ప్రకటిస్తామని, రానిపక్షంలో అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని ఎలిమినేట్ చేసి అతని రెండో ప్రాధాన్యత ఓటును పోటీలో ఉన్న అభ్యర్థులకు కలిపి లెక్కిస్తామన్నారు. ఆ విధంగా 51 శాతం ఓట్లు వచ్చే వరకు లెక్కింపు జరుగుతుందన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుపు :తీన్మార్ మల్లన్న

పట్టభద్రులు అన్ని విధాలుగా ఆలోచించి ఓట్లు వేశారని, విజయం తనదేనని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ధీమా వ్యక్తం చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు.



కొద్ది తేడా.. రూపురేఖలు మార్చేసింది

- 0.7 శాతం ఓట్ల తగ్గుదలతో 63 సీట్లు కోల్పోయిన బీజేపీ
- 1.7 శాతం ఓట్ల పెరుగుదలతో సెంచరీకి చేరువైన కాంగ్రెస్

న్యూఢిల్లీ : ఓట్లకు, సీట్లకు ఏ మాత్రం సంబంధం ఉండదని లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మరోసారి నిరూపించాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి దేశవ్యాప్తంగా 37.3 శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పుడు ఆ పార్టీ పొందిన ఓట్ల శాతం 36.6 శాతం. గతంలో కంటే స్వల్పంగానే ఓటింగ్ శాతం తగ్గినప్పటికీ బీజేపీ ఏకంగా 63 స్థానాలు కోల్పోవడం గమనార్హం. 2019లో 303 స్థానాలు గెలుచుకున్న కమలదళం ఇప్పుడు 240కే పరిమితమైంది. ఫలితంగా సొంత బలంపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని కోల్పోయింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తన ఓటింగ్‌ను 19.5 శాతం నుంచి 21.2 శాతానికి, సీట్ల సంఖ్యను దాదాపు రెట్టింపునకు...అంటే 52 నుంచి 99కి పెంచుకుంది.

ఓటింగ్ శాతంలో స్వల్ప తేడా ఉన్నప్పటికీ సాధించిన సీట్ల సంఖ్యలో మాత్రం భారీ వ్యత్యాసం కన్పిస్తోంది. ఇలా ఎందుకు జరుగుతుంది? ఏదైనా పార్టీ ఒక రాష్ట్రంలో ఎక్కువ ఓట్ల శాతాన్ని పొందిందనుకోండి. గతంలో ఆ రాష్ట్రంలో పార్టీకి పెద్దగా ఓట్లు లేకుంటే ఇప్పుడు అవి పెరిగినా సీట్ల సంఖ్యలో మార్పు కన్పించదు. అదే బాగా పోటీ ఉన్న రాష్ట్రాల్లో ఓట్ల శాతం తగ్గితే సీట్లు కూడా భారీగానే కోల్పోవచ్చు.

బీజేపీ ఫలితాలు ఇలా...

ఉదాహరణకు తమిళనాడులో బీజేపీ ఓటింగ్ 3.6 శాతం నుంచి ఒక్కసారిగా 11.2 శాతానికి పెరిగింది. కానీ ఆ రాష్ట్రంలో పార్టీకి ఒక్క సీటూ రాలేదు. అదే విధంగా పంజాబ్‌లో కూడా ఓటింగ్ 9.6 శాతం నుంచి 18.6 శాతానికి పెరిగింది. అయితే అక్కడ భాగస్వామ్య పక్షాలేవీ లేకపోవడంతో సీట్లు పొందలేకపోయింది. పైగా గతంలో ఉన్న రెండు స్థానాలనూ కోల్పోయింది.

మరో కోణంలో చూస్తే బీహార్‌లో బీజేపీ మూడు శాతం ఓట్లను కోల్పోయింది. దాని ఓటింగ్ 23.6 శాతం నుంచి 20.5 శాతానికి పడిపోయింది. ఫలితంగా ఆ పార్టీ ఐదు స్థానాలు చేజార్చుకుంది. పశ్చిమ బెంగాల్‌లో కేవలం 1.6 శాతం ఓట్లు తగ్గడం వల్ల ఆరు స్థానాలు వదులుకోవాల్సి వచ్చింది. మహారాష్ట్రలో అత్యంత నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. అక్కడ బీజేపీ ఓటింగ్ కేవలం 1.4 శాతం మాత్రమే (27.6 శాతం నుంచి 26.2 శాతానికి) తగ్గింది. కానీ గతంలో గెలుచుకున్న స్థానాల్లో సగం ప్రత్యర్థులకు దక్కాయి. 2019లో 23 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు 10 స్థానాలకే పరిమితమవ్వాల్సి వచ్చింది.

కాంగ్రెస్ ఫలితాలు అలా...

కాంగ్రెస్ పార్టీ దీనికి భిన్నమైన ఫలితాలు పొందింది. మహారాష్ట్రలో ఆ పార్టీకి ఒక శాతం కంటే తక్కువ ఓట్లే పెరిగాయి. కాంగ్రెస్ ఓటింగ్ 16.3 శాతం నుంచి 17.1 శాతానికే పెరిగినప్పటికీ దాని సీట్లు మాత్రం ఒకటి నుండి 13కి చేరాయి. రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఓటింగ్ 34.2 శాతం నుంచి 37.9 శాతానికి పెరిగింది. అంతకుముందు ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఒక్క సీటూ లేదు. ఇప్పుడు ఏకంగా ఎనిమిది స్థానాలను సొంతం చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ఓటు షేర్ 6.3 శాతం నుంచి 9.5 శాతానికి పెరగ్గా సీట్ల సంఖ్య ఒకటి నుండి ఆరుకు చేరుకుంది.

సమాజ్‌వాదీకి...

లోక్‌సభలో మూడో అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించిన సమాజ్‌వాదీ పార్టీ యూపీలో తన ఓటింగ్‌ను 18 శాతం నుంచి 33.5 శాతానికి పెంచుకుంది. గతం లో ఎన్నడూ లేనంతగా దిగువసభలో 37 సీట్లు పొందింది. యూపీలో కాంగ్రెస్‌కు వచ్చిన 9 శాతం ఓట్లను కలుపుకుంటే ఇండియా బ్లాక్‌కు 43 శాతం ఓట్లు లభించాయి. ఫలితంగా ఎన్డీఏతో నువ్వా నేనా అనే రీతిలో పోరు జరిగింది. గత ఎన్నికల్లో సమాజ్‌వాదీ, బీఎస్పీ జట్టు కట్టి 37.3 శాతం ఓట్లు పొందాయి. ఎన్డీఏకు 50 శాతానికి పైగా ఓట్లు రావడంతో కూటమికి ప్రయోజనం దక్కలేదు. ఇప్పుడు కూటమిలో బీఎస్పీ లేకపోయినా ఎస్పీ-కాంగ్రెస్ జోడీ సత్తా చాటింది.

ఈ ఎన్నికల ఫలితాలు
బీజేపీకి గట్టి దెబ్బ : కేరళ సీఎం



తిరువనంతపురం : ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను ధ్వంసం చేసేలా బీజేపీ చేస్తున్న ప్రయత్నాలకు 2024 లోక్‌సభ ఫలితాలు గట్టి దెబ్బ అని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ బుధవారం అన్నారు. కాషాయ పార్టీకి అనుకూలంగా చేసిన ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలపై విజయన్ స్పందిస్తూ మతతత్వాన్ని ఉపయోగించి ముందుకు సాగాలన్న బీజేపీ ఎత్తులను భారత ప్రజలు విచ్ఛిన్నం చేశారని అన్నారు. త్రిసూర్‌లో బీజేపీ విజయాన్ని చాలా సీరియస్‌గా చూస్తున్నామని, దీనిపై సమీక్ష చేయనున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

తప్పుకుంటేనే మేలు

- పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదు
- పలువురు మంత్రులు ఓడారు
- పరాజయాలతో భారీగా తగ్గిన సీట్లు
- ఇక వారణాసికే పరిమితంకండి
- మోడీకి రాజకీయ విశ్లేషకుల సూచన



న్యూఢిల్లీ : కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు నరేంద్ర మోడీకి ఇప్పటికే రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఈసారి మాత్రం ఆయనకు తీవ్ర ఆశాభంగమే కలిగించింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బీజేపీని కనీసం మ్యాజిక్ ఫిగర్ వరకూ చేర్చలేకపోయాయి. ఎన్డీఏ సైతం పూర్తి ఆధిక్యత కనబరచలేకపోయింది.

ఈ నేపథ్యంలో ప్రధాని పదవిలో కొనసాగే నైతిక, రాజకీయ హక్కు మోడీకి లేదని, ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేసి నూతన నాయకుడిని ఎన్నుకునేందుకు బీజేపీకి అవకాశం ఇవ్వాలని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మోడీ తన పేరును ఉపయోగిం చుకుంటూనే ఈ ఎన్నికల్లో పోరాడారు. తన పేరు చెప్పుకునే ఓట్లు అభ్యర్థించారు. ఆయన పార్టీ మ్యానిఫెస్టోకి సైతం 'మోడీ కీ గ్యారంటీ' అని పేరు పెట్టారు. ఒక్క మాటలో చెప్పాలంటే మోడీ అంతా తానై చక్రం తిప్పారు. కాబట్టి పార్టీ పరాజయాలకు కూడా ఆయనే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుంది. బీజేపీ మ్యానిఫెస్టోలో మోడీ అనే పదం 67 సార్లు కన్పించింది. ఎంతగా మోడీ నామజపం చేసినప్పటికీ మెజారిటీకి అవసరమైన 272 సీట్లకు బీజేపీ చేరుకోలేక పోయింది. 2019లో గెలుచుకున్న స్థానాలను గణనీయంగా కోల్పోయింది.

నవ్వినా నాపచేనే పండింది

అమేథీలో అభ్యర్థిని ప్రకటించడంలో కాంగ్రెస్ తాత్సారం చేసింది. అప్పుడు రాహుల్‌ను ఉద్దేశించి మోడీ 'భయపడవద్దు' అంటూ అపహాస్యం చేశారు. చివరి క్షణంలో కాంగ్రెస్ పార్టీ అమేథీలో కిషోర్‌లాల్‌ను బరిలో దింపింది. ఆయన బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీని 1,67,196 ఓట్ల అధిక్యతతో ఓడించారు. వారణాసిలో మోడీకి వచ్చిన మెజారిటీ కంటే ఇది ఎక్కువే.

మంత్రుల పరాజయం

ఈ ఎన్నికల్లో పలువురు కేంద్ర మంత్రులు మట్టి కరిచారు. స్మృతి ఇరానీ, అజయ్ మిశ్రా తెనీ, అర్జున్ ముండా, కైలాష్ చౌదరి, సంజీవ్ బాల్యన్, మహేంద్ర నాథ్ పాండే, కౌశల్ కిషోర్, రాజీవ్ చంద్రశేఖర్, సాధ్వి నిరంజన్ జ్యోతి, భాను ప్రతాప్ సింగ్ వర్మ కపిల్ మోరేశ్వర్ పాటిల్, ఆర్‌కే సింగ్, వి.మురళీధరన్, ఎల్.మురుగన్, రావుసాహెబ్ దాదారావు దాన్వే, సుభాష్ సర్కార్ పరాజయం పాలయ్యారు. మంత్రుల పట్ల ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయిన నేపథ్యంలో వారితో పాటు ప్రధాని కూడా పదవిని త్యజించాల్సి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

వారణాసికే పరిమితమైతే మంచిది

మోడీ తన రాజకీయ జీవితంలో ఏనాడూ ఓటమి చవిచూడలేదు. గుజరాత్ శాసనసభలో ఆయన ముఖ్యమంత్రిగానే అడుగు పెట్టారు. పార్లమెంటులోనూ ప్రధానిగా ప్రవేశించారు.

అలాంటి నాయకుడికి తొలిసారిగా ఇప్పుడు చేదు అనుభవం ఎదురైంది. ఒకప్పుడు 'సంకీర్ణం' అంటే బలహీనమైనదని చెప్పిన మోడీ ఇప్పుడు మిత్రపక్షాలపై ఆధారపడాల్సి వస్తోంది. వాటి దయాదాక్షిణ్యా లతో ప్రభుత్వాన్ని నడపాల్సి వస్తోంది. ఎప్పుడు భాగస్వామ్య పక్షాలకు కోపం వస్తే అప్పుడు మోడీ కాళ్ల కింద పీఠం కదిలిపోతుంది. దీనిని నివారించడానికి కూడా మోడీ ముందున్న ఒకే ఒక ప్రత్యామ్నాయం ....ప్రధాని పదవి నుండి వైదొలిగి, వారణాసికే పరిమితమై రాబోయే ఐదు సంవత్సరాలు నియోజక వర్గ అభివృద్ధి కోసం పని చేస్తే మంచిదని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

అక్కడా పరాజయాలే

యూపీలోనే కాదు...పలు హిందీ రాష్ట్రాల్లో కూడా బీజేపీకి ఎదురు దెబ్బలు తగిలాయి. రాజస్థాన్‌లోని బన్స్వారాలో మోడీ చేసిన విద్వేష ప్రసంగం గుర్తుండే ఉంటుంది. అక్కడి ప్రజలు మోడీని తిరస్కరిస్తూ కాంగ్రెస్‌కు 2.47 లక్షల ఓట్ల మెజారిటీని అందించారు. మణిపూర్‌లో జాతుల మధ్య చెలరేగిన హింసాకాండ కూడా బీజేపీ ఓటమికి కారణమైంది. ఆ రాష్ట్రంలోని రెండు స్థానాలనూ కాంగ్రెస్ పార్టీ సుమారు లక్ష ఓట్ల మెజారిటీతో గెలుచుకుంది. మణిపూర్ హింసపై మోడీ ప్రదర్శించిన ఉదాసీనతను అక్కడి ప్రజలు క్షమించలేకపోయారు.

అయోధ్యలోనూ తప్పని ఓటమి

అయోధ్యలో రామమందిర నిర్మాణంపై బీజేపీ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. దేశ రాజకీయాలకు ఆ నగరాన్ని కేంద్ర బిందువుగా మార్చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నిర్మాణంలో ఉన్న దేవాలయంలో బాలరాముడి విగ్రహానికి జనవరిలో ప్రాణప్రతిష్ట చేశారు. ఆ కార్యక్రమానికి అతిరథ మహారథులను ఆహ్వానించారు. ఇంత చేసినా అయోధ్య రాముడు దయ తలచలేదు. అక్కడే (ఫైజాబాద్) బీజేపీ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. రాజకీయ ప్రయోజనాల కోసం రామమందిర నిర్మాణానికి విశేష ప్రాచుర్యం కల్పించిన ప్రధానిని యూపీ ప్రజలు తిరస్కరించారు.

ఆగిపోయిన విజయాల ప్రయాణం

నరేంద్ర మోడీ విజయాల ప్రయాణం దశాబ్దం క్రితం యూపీ నుండే ప్రారంభమైంది. యూపీ ప్రజల నిరాదరణతో ఇప్పుడది ఆగిపోయింది. ఆ రాష్ట్రంలో కోవిడ్ సమయంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోతే అలహాబాద్‌లోని త్రివేణీ సంగమంలో అంత్యక్రియలు జరిపారు. ఆ మరణాల లెక్క ఇప్పటి వరకూ బయటికి రాలేదు. నాలుగు దశాబ్దాల తర్వాత తొలిసారిగా అలహాబాద్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ విజయం సాధించింది. 58,795 ఓట్ల తేడాతో బీజేపీ ఓడింది. యూపీలో 2014లో 71 స్థానాలు, 2019లో 62 స్థానాలు గెలుచుకున్న బీజేపి ఇప్పుడు 33 సీట్లకే పరిమితమైంది. కేంద్రంలో సొంత బలంపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీకి 30 సీట్లు తక్కువ పడ్డాయి.

తెలుగు రాష్ట్రాలకూ
మతోన్మాద ముప్పు!

- బీజేపీ గెలుపుతో ఆందోళనలు
- పొరుగు నుంచీ ఉద్రిక్తతల ప్రేరణకు ఆస్కారం
- అప్రమత్తంగా ఉండాలంటున్న లౌకికవాదులు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ప్రస్తుత ఎన్నికల ఫలితాలు తెలుగు రాష్ట్రాలకు ఇంటా బయటా మతోన్మాద ముప్పును తెచ్చిపెట్టాయి. ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి కట్టగా, వైసీపీ ప్రభుత్వ నిరంకుశ, విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ప్రజలు పొత్తులో పోటీ చేసిన బీజేపీకి కొన్ని చోట్ల ఓటేసి గెలుపునందించారు. ఆ పార్టీ పది అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి తొమ్మిది చోట్ల గెలిచింది. ఆరు ఎంపీ స్థానాల్లో పోటీ చేసి మూడు చోట్ల నెగ్గింది. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. నోటా కంటే తక్కువగా, ఒక్క శాతం లోపు ఓట్లే బీజేపీకి వచ్చాయి. కూటమి కట్టి ఈమారు ఆ పార్టీ లాభపడింది. రెండున్నర శాతానికిపైగా ఓట్లు తెచ్చుకున్నట్లు ప్రాథమిక సమాచారం. కేంద్రంలో మోడీ సారథ్యంలో బీజేపీ అధికారంలోకొచ్చాక ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ ఒక పథకం ప్రకారం దేశ వ్యాప్తంగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందేందుకు యత్నిస్తోంది. ఏపీలోనూ అటువంటి ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. మరోవైపు తెలంగాణలోనూ బీజేపీ ఎనిమిది సీట్లను కైవసం చేసుకున్నది. ఇప్పటికే ఒడిశాను కమలం గుప్పెట్లోకి తెచ్చుకున్నది. ఎలాగైనా దక్షిణాదిలో సీట్లు పెంచుకోవాలని బీజేపీ ఎప్పటి నుంచో ఎత్తులేస్తోంది.

మత భావనల వ్యాప్తి

టీడీపీ హయాంలో విజయవాడలో రోడ్ల విస్తరణలో హిందూ దేవాలయాలను కూలగొట్టారని బీజేపీ పరివారం నానా యాగీ చేసింది. వైసీపీ వచ్చాక అంతర్వేదిలో రథం దగ్ధం హిందూ వ్యతిరేకుల కుట్ర అంటూ సాధు సంతులను పోగేసి గోల చేసింది. రామతీర్థంలో విగ్రహాలు, ఇంకా పలు ప్రదేశాల్లో హిందూ దేవుళ్ల విగ్రహాల ధ్వంసం వంటి సంఘటనలపై కృత్రిమ ఆందోళనలను ప్రేరేపించింది. తిరుమలలో వెంకటేశ్వర స్వామికి అపచారం జరిగిందని వాపోయింది. జగన్ క్రైస్తవాన్ని అనుసరిస్తూ హిందువులపై దాడులు చేయిస్తున్నారని ఆరోపణలు గుప్పించింది. వీలు చిక్కినప్పుడల్లా బీజేపీ, సంఘ్‌లు ప్రజల్లో మతోన్మాద భావనలను రెచ్చగొ డుతున్నా వైసీపీ పెద్దగా పట్టించుకోలేదు. పైన బీజేపీతో ఉన్న లాలూచీ వల్లనే జగన్ సర్కారు మతోన్మాద ప్రేరేపిత చర్యలపై సాచివేతగా ఉందని ఆరోపణలూ వచ్చాయి. దాదాపు రెండు దశాబ్దాల క్రితం హిందూపురంలో హిందువులు, ముస్లింల మధ్య ఘర్షణలను బీజేపీ లేవదీసింది. అప్పుడు కేంద్రంలో వాజ్‌పేయి ప్రభుత్వం, రాష్ట్రంలో టీడీపీ సర్కారు ఉంది. అప్పుడు కూడా టీడీపీ ఎన్డీఏలో ఉంది. కదిరిలోనూ గొడవలు జరిగాయి. ఈ పూర్వరంగంలో ఈసారి రాష్ట్రంలో సీట్లు తెచ్చుకున్న బీజేపీ ఊరికనే ఉండదని, ఏదొక వంకతో ప్రజల మధ్య విద్వేషాలకు ఒడిగడుతుందన్న ఆందోళనలు పౌరసంఘాలు, లౌకిక వాదుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇది చంద్ర బాబు ప్రభుత్వానికి తలనొప్పేనని అభిప్రాయపడుతున్నాయి. అస్సలు బీజేపీ అంటే తెలియని ధర్మవరం, జమ్మలమడుగు అసెంబ్లీ సీట్లలో ఆ పార్టీ గెలిచింది. బీజేపీ జాతీయ కార్యదర్శి, సంఘ్‌తో సంబంధా లున్న సత్యకుమార్ ధర్మవరంలో గెలిచారు. అలాగే నర్సాపురం ఎంపీగా గెలిచిన వర్మ సైతం సంఘ్‌కు అత్యంత ప్రీతిపాత్రుడని లౌకిక వాదులు గుర్తు చేస్తున్నారు.

పొరుగు నుంచీ...

మరో పొరుగు రాష్ట్రం ఒడిశా కూడా బీజేపీ సీట్లను పెంచుకుంది. ఒడిశాలో గత అసెంబ్లీ ఎన్నికల్లో 23 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన బీజేపీ అనూహ్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయికి పెరిగింది. ఆ రాష్ట్రంలోని 21 ఎంపీ స్థానాలకుగాను 2019 ఎన్నికల్లో 8 గెలిచిన ఆ పార్టీ, ఇప్పుడు 19 సీట్లకు ఎగబాకింది. తెలంగాణాలో ఒక్క అసెంబ్లీ సీటు ఉన్న బీజేపీ, 2023 ఎన్నికల్లో 8 సీట్లు తెచ్చుకుంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో అంతే సంఖ్యలో ఎంపీ స్థానాలను గెలిచింది. ఇక కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఇప్పటి లోక్‌సభ ఎన్నికల్లో 28 స్థానాలకు గాను 17 గెలిచింది. ఇటు రాష్ట్రం లోపల గతంలో లేని విధంగా ఎంఎల్‌ఏ, ఎంపీ స్థానాలను తెచ్చుకున్న బీజేపీ, పొరుగు రాష్ట్రాల్లోనూ ప్రాబల్యం చూపింది. ఈ నేపథ్యంలో ఎలాంటి మతోన్మాద జాడలూ లేని తెలుగు రాష్ట్రాల్లో ఉద్రిక్తతలు తలెత్తడానికి ఆస్కారం ఉందని, ప్రజలు, ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని లౌకిక, ప్రజాస్వామ్యవాదులు హెచ్చరిస్తున్నారు.



నీ సోదరినైనందుకు
గర్వపడుతున్నా..
రాహుల్ గాంధీకి ప్రియాంక భావోద్వేగ పోస్టు

న్యూఢిల్లీ : నీ సోదరి అయినందుకు గర్వపడుతున్నానని రాహుల్‌గాంధీని ఉద్దేశించి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రియాంక భావోద్వేగంగా ఒక పోస్టు చేశారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడైన నేపథ్యంలో ఈ పోస్టును చేశారు. ఎన్నికల యుద్ధభూమిలో రాహుల్‌గాంధీ సత్యాన్ని, నమ్మకాన్ని ప్రియాంక గాంధీ అభినందించారు. 'ఎవరు ఎన్ని అన్నా.. ఎన్ని చేసినా.. మీ నమ్మకాన్ని అనుమానిం చినా మీరు ధైర్యంగా ఉన్నారు. మీ నమ్మకాన్ని విడిచిపెట్టలేదు. నిజం కోసం పోరాటం ఆపలేదు. నిజాలను అణగదొక్కడానికి వారు అబద్ధాలను ప్రచారం చేసినా.. మీరు కోపం, విద్వేషం వ్యక్తం చేయలేదు' అని ప్రియాంక ప్రశంసించారు. రాహుల్ తన హృదయంలోని ప్రేమ, నిజం, దయతో పోరాటం చేసినందుకు ప్రియాంక అభినందించారు. 'ఇప్పటి వరకూ నిన్ను చూడలేని వారిని ఇప్పుడు నిన్ను చూడనీ.. కానీ మాలో చాలా మందికి తెలుసు, చూశాం నువ్వు మా అందరికంటే ధైర్యవంతుడని' అని ప్రియాంక తెలిపారు. హుల్‌గాంధీ.. నేను మీ సోదరి అయినందుకు గర్వపడుతున్నాను' అని ప్రియాంక చెప్పారు.

యూపీపై అంచనాలు తప్పాయి

- ప్రభుత్వ వ్యతిరేకతను పసిగట్టలేకపోయాం
- కులాల ప్రభావాన్ని ఊహించలేదు
- ఎగ్జిట్ పోల్స్‌పై సర్వే సంస్థల అంగీకారం



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు మంచి ఆధిక్యత లభిస్తుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయగా వాస్తవ ఫలితాలు అందరికీ దిగ్భ్రాంతిని కలిగించాయి. ఉత్తరప్రదేశ్‌లో తమ అంచనాలు తప్పాయని పలు సర్వే సంస్థలు అంగీకరించాయి. అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతూ 37 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ కూడా దాదాపు అంతే సంఖ్యలో స్థానాలు పొందింది. అయితే కాషాయ పార్టీకి యూపీలో 60 సీట్లు వస్తాయని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసిన సంగతి తెలిసిందే. అన్నింటికంటే ఆశ్చర్యాన్ని కలిగించిన విషయమేమంటే అయోధ్య (ఫైజాబాద్)లో బీజేపీ అభ్యర్థి పరాజయం చవిచూశారు. అక్కడ సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి అవధేష్ ప్రసాద్ గెలుపొందారు. దేశవ్యాప్తంగా ఎన్డీఏకు 361 నుండి 401 స్థానాలు, ఇండియా బ్లాక్‌కు 131-166 స్థానాలు వస్తాయని ఇండియా టుడే-యాక్సిస్ మై ఇండియా తెలిపింది. తమ అంచనాలు తప్పడంపై యాక్సిస్ మై ఇండియా ఛైర్మన్, ఎండీ ప్రదీప్ గుప్తా మాట్లాడుతూ తాము అనుకున్న దాని కంటే ఎన్డీఏకు 60 స్థానాలు తక్కువ వచ్చాయని చెప్పారు. పెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌పై తాము సరైన అంచనాలు వేయలేకపోవడమే దీనికి కారణమని ఆయన అంగీకరించారు. దళితుల ఓట్లు ఎటు వెళ్లాయో ఊహించలేకపోయామని, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలో సైతం తమ అంచనాల కంటే ఎన్డీఏకు 14, 10 స్థానాలు తగ్గాయని వివరించారు.

ఎన్డీఏకు 371-401 స్థానాలు వస్తాయని ఇండియా టీవీ-సీఎన్‌ఎక్స్ పోల్ తెలిపింది. యూపీ విషయంలో తమ అంచనాలు ఎందుకు తప్పాయో ఇంకా అధ్యయనం చేయలేదని సీఎన్‌ఎక్స్ డైరెక్టర్ భవేష్ ఝా చెప్పారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించి తమ అంచనాలు దాదాపు వాస్తవ ఫలితాలకు దగ్గరగానే ఉన్నాయని తెలిపారు.

ఎగ్జిట్ పోల్స్‌ను 'మోడీ ఫాంటసీ పోల్స్'గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేసేందుకు, డబ్బు సంపాదించాలని అనుకునే వారికి సాయపడేందుకు ఎగ్జిట్ పోల్స్ నిర్వహించారని సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. సర్వేల నిర్వాహ కులు, సెఫాలజిస్టులు మాత్రం తమను తాము సమర్థించుకునే ప్రయత్నం చేశారు. అయితే కీలక రాష్ట్రంలో ప్రజల మొగ్గు ఎటు వైపు ఉన్నదో ఊహించడంలో విఫలమయ్యామని, తప్పుడు అంచనాలకు వచ్చామని అంగీకరించారు. 'రాష్ట్రాల వారీగా వేసిన అంచనాల్లో కేవలం యూపీ విషయంలో మాత్రమే పొరపాటు జరిగింది. బెంగాల్, మహారాష్ట్రపై సరిగానే అంచనాలు వేశాం. యూపీలో మాత్రం అంచనాలు, ఫలితాలు వేర్వేరుగా ఉన్నాయి' అని సీ ఓటర్‌కు చెందిన యశ్వంత్ దేశ్‌ముఖ్ చెప్పారు. ఎన్డీఏకు 353-383, ఇండియా బ్లాక్‌కు 152-182 స్థానాలు వస్తాయని ఏబీపీ-సీ ఓటర్ తెలిపింది. సీట్ల విష యంలో అంచనాలు తప్పినా పార్టీలకు వచ్చిన ఓట్ల శాతాన్ని మాత్రం దాదాపుగా సరిగానే చెప్పామని దేశ్‌ముఖ్ తెలిపారు. ఎన్డీఏకు 362-392, ఇండియా బ్లాక్‌కు 141-161 సీట్లు వస్తాయని జన్ కీ బాత్ చెప్పింది. యూపీలో ప్రభుత్వ వ్యతిరేకత, కుల ప్రభావాన్ని సరిగా అర్థం చేసుకోలేకపోయామని జన్ కీ బాత్‌కు చెందిన ప్రదీప్ భండారీ చెప్పారు. సమాచారాన్ని శాస్త్రీయంగా విశ్లేషించి అంచనాలు రూపొందిస్తామని, అయితే యూపీలో కులాల ప్రభావాన్ని సరిగా ఊహించలేదని ఆయన తెలిపారు.

తగ్గిన ముస్లిం ప్రాతినిధ్యం

- బరిలో 78 మంది.. ఎన్నికైంది 24 మంది
- పోటీలో, గెలుపులో తగ్గిన అభ్యర్థుల సంఖ్య
- కాంగ్రెస్ నుంచి అధికంగా ఏడుగురు విజయం
- టీఎంసీ నుంచి ఐదుగురు, ఎస్పీ నుంచి నలుగురు
- గత ఎన్నికల్లో బరిలో 115 మంది.. గెలిచినవారు 27 మంది
- బీజేపీ నుంచి శూన్యం

దేశవ్యాప్తంగా 18వ లోక్‌సభకు గానూ మొత్తం 543 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో.. మైనారిటీలైన ముస్లిం అభ్యర్థులు తక్కువ మంది మాత్రమే ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా పలు పార్టీల నుంచి మొత్తం 78 మంది బరిలో ఉండగా.. 24 మంది మాత్రమే గెలిచినట్టు సమాచారం. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 115 మంది ముస్లిం అభ్యర్థులు పోటీలో నిలిచారు. 27 మంది మాత్రమే ఎన్నికయ్యారు. అయితే, బీజేపీ నుంచి ఏ ఒక్క అభ్యర్థి ఎన్నిక కాకపోవటం గమనార్హం.

కాంగ్రెస్ నుంచి అధికం

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నుంచి ముస్లిం ఎంపీలు అధిక సంఖ్యలో గెలిచారు. హస్తం పార్టీ గుర్తుపై ఏడుగురు విజయం సాధించారు. యూపీలోని ప్రధాన ప్రతిపక్షం సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) నుంచి నలుగురు గెలిచారు. పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నుంచి ఐదుగురు లోక్‌సభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ మిత్రపక్షం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) నుంచి ముగ్గురు, నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) నుంచి ఇద్దరు విజయం సాధించారు. ఎంఐఎం నుంచి ఒకరు, స్వతంత్రులు ఇద్దరు గెలుపొంది 18వ లోక్‌సభకు వెళ్లనున్నారు.

పశ్చిమ బెంగాల్ నుంచి మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్

ఈ సారి ఎన్నికల్లో గెలిచిన ముస్లిం అభ్యర్థుల్లో భారత మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్ కూడా ఉన్నాడు.తొలిసారిగా ఎన్నికల బరిలో నిలిచిన ఆయన పశ్చిమ బెంగాల్‌లోని బహరంపూర్ నుంచి తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) టికెట్‌పై పోటీ చేశాడు. ఈయన.. ఆరు సార్లు ఎంపీగా గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అధిర్ రంజన్ చౌధరీని 85,022 ఓట్ల తేడాతో ఓడించాడు. రాజకీయ అరంగేట్రంతోనే విజయం సాధించిన డాషింగ్ క్రికెటర్ యూసఫ్ పఠాన్.. తొలిసారిగా పార్లమెంట్ మెట్లు ఎక్కబోతున్నాడు.



యూపీలో ఇలా..

యూపీలోని సహరన్‌పూర్ నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఇమ్రాన్ మసూద్ 64,542 ఓట్ల తేడాతో విజయం సాధించాడు. సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అభ్యర్థి ఇక్రా చౌదరీ (29) కైరానా నుంచి గెలుపొందారు. బీజేపీ అభ్యర్థి ప్రదీప్ కుమార్‌పై 69,116 ఓట్ల తేడాతో నియోజకవర్గాన్ని సొంతం చేసుకున్నారు. ఘాజీపూర్ సీటు నుంచి అఫ్జల్ అన్సారీ విజయం సాధించారు. ఎస్పీ అభ్యర్థి మొహిబుల్లా రాంపూర్ స్థానం నుంచి పోటీ చేసి 87వేలకు పైగా మెజారిటీతో బీజేపీ అభ్యర్థి ఘనశ్యామ్ సింగ్ లోధిపై గెలుపొందాడు. అదే పార్టీ నుంచి సంభాల్ లోక్‌సభ స్థానానికి బరిలో దిగిన జియా ఉర్ రెహమాన్.. 1.2 లక్షల మెజారిటీని సాధించి బీజేపీ క్యాండిడేట్ పరమేశ్వర్‌లాల్ సైనీపై విజయం సాధించారు.

ఉమ్మడి జమ్మూకాశ్మీర్‌లో చక్కటి ప్రదర్శన

ఉమ్మడి జమ్మూకాశ్మీర్‌లోనూ ముస్లిం అభ్యర్థులు తమ సత్తా చాటారు. లడఖ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మహమ్మద్ హనీఫా.. 27,862 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జమ్మూకాశ్మీర్‌లోని బారాముల్లా నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన అభ్యర్థి అబ్దుల్ రషీద్ షేక్ కూడా విజయం సాధించారు. నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) టికెట్‌పై అనంత్‌నాగ్-రాజౌరీ నుంచి పోటీ చేసిన మియాన్ అల్తఫ్ అహ్మద్.. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీపై విజయం సాధించారు. శ్రీనగర్ ఎన్‌సీ అభ్యర్థి అగా సయీద్ రుహుల్ల మెహ్‌ది 3.56లక్షలకు పైగా ఓట్లను సాధించి గెలుపును సొంతం చేసుకున్నాడు.

అసద్.. హైదరాబాద్'షా'

ఇక హైదరాబాద్ సిట్టింగ్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ తన స్థానాన్ని మరోసారి నిలబెట్టుకున్నాడు. 3,38,087 ఓట్ల భారీ మెజారిటీతో బీజేపీ అభ్యర్థి మాధవీ లతను ఓడించి మరోసారి తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. ఆయనకు 6,61,981 ఓట్లు వచ్చాయి. ఈ విజయంతో ఆయన వరుసగా ఐదు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004 నుంచి ఆయన హైదరాబాద్ స్థానం నుంచి విజయం సాధిస్తూ వస్తున్నారు. అంతకముందు, 1984 నుంచి 1999 వరకు ఈ నియోజకవర్గం నుంచి అసదుద్దీన్ తండ్రి సుల్తాన్ సలాహుద్దీన్ ఓవైసీ వరుసగా ఆరు సార్లు ఎంపీగా ఎన్నికయ్యాడు.

సంపాదకీయం

దొంగ దెబ్బ



దేశ వ్యాప్తంగా ప్రజానీకం ఎన్నికల హడావిడిలో మునిగిఉన్న వేళ కేంద్ర ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా భారీ భారాన్ని మోపింది. కౌంటింగ్ కూడా జరగక ముందే కేంద్రం మోపిన ఈ భారాన్ని అత్యధికమంది ప్రజానీకం గుర్తించనే లేదు. జేబులు ఖాళీ కావడం ప్రారంభమైన తరువాతే అత్యధికులు ఈ భారాన్ని గుర్తించారు. ఇటువంటి వంచనా విన్యాసాలు నరేంద్రమోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి కొత్తేమీ కాదు. గతంలో కూడా ఈ తరహా అనుభవాలు ముఖ్యంగా పెట్రో ఉత్పత్తుల ధరల విషయంలో దేశ ప్రజానీకానికి ఉన్నాయి. ఎప్పటికప్పుడు మోసపు మాటలతో ప్రజానీకాన్ని మభ్య పెట్టే మోడీ ప్రభుత్వం ఈ సారి కూడా అటువంటి పనికే తెగబడింది. లోక్‌సభకు ఏడు విడతల పోలింగ్ ప్రక్రియ జూన్ ఒకటవ తేదీన ముగిసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజే (జూన్ 2) దేశ వ్యాప్తంగా టోల్ ఛార్జీలను పెంచింది. అదే రోజు దేశ వ్యాప్తంగా అమూల్, మదర్ డెయిరీ సంస్థలు పాల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. ఈ రెండూ ప్రభుత్వ నియంత్రణలో ఉండే సంస్థలే కావడం గమ నార్హం. ఈ సంస్థలు ధరల పెంపునకు సంబంధించి ప్రతిపాదనలు ఇచ్చి కొన్ని నెలలైనట్లు సమాచారం. ఇంత కాలం ఆ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఎందుకు పక్కన పెట్టిందో, పోలింగ్ ప్రక్రియ ముగిసీ, ముగియగానే ఎందుకు అనుమతించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే ధరల పెంపునకు అనుమతివ్వడంతో కేంద్ర ప్రభుత్వ పెద్దల మాటల్లోని అసలు నిజం బట్ట బయలైంది. 2022లో అమూల్ సంస్థ మూడు సార్లు ధరలను పెంచింది. అదే సంవత్సరం మార్చి డిసెంబర్ నెలల మధ్య మదర్ డెయిరీ దఫ దఫాలుగా లీటర్‌కు పది రూపాయాలు పెంచింది. ఎన్నికల ఏడాది కావడంతో 2023లో ఎటువంటి పెంపు చేయని కేంద్ర ప్రభుత్వం ఆ ప్రక్రియ ముగిసిన వెంటనే బాదుడు ప్రారంభించింది. ఏరు దాటాక తెప్ప తగలేయడం మోడీ సర్కారుకు కొత్తేమీ కాదు. అందుకే ప్రజలు ఎన్నికల్లో కర్ర కాల్చి వాతపెట్టినట్టు తీర్పిచ్చారు.

టోల్ ఫీజుల సవరణకు సంబంధించిన నిర్ణయం వార్షిక ప్రాతిపదికన జరుగుతుంది. ఈ ఏడాది కూడా దానికి సంబంధించిన ప్రతిపాదనలను గత డిసెంబర్, జనవరి నెలల్లోనే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ) కేంద్ర ప్రభుత్వానికి అందచేసింది. నూతన ఆర్థిక సంవత్సరంలో మొదటిరోజైన ఏప్రిల్ ఒకటి నుండి ఈ ప్రతిపాదనలు అమలులోకి రావాల్సి ఉంది. ఎన్నికల సమయం కావడంతో ఆ ప్రతిపాదనలకు తాత్కాలికంగా నిలుపుదల చేసిన కేంద్ర ప్రభుత్వం పోలింగ్ ప్రక్రియ ముగిసిన మరుసటి రోజు నుండే పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న 855 టోల్‌ప్లాజాల్లో సగటున 5 శాతం టోల్‌ఫీజు పెరిగింది. ఈ పెంపునకు సంబంధించిన ముందస్తు సమాచారం ఏమాత్రం లేకపోవడంతో అనేక చోట్ల వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొ న్నట్లు వార్తలు వచ్చాయి. కనీసం 5 రూపాయల నుండి 20 రూపాయల వరకు రోజువారీ ప్రయాణీకులపైనా, నెల పాస్‌లున్న వారికి రూ100 నుండి 400 రూపాయల వరకు భారం పడినట్లు వార్తలు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వశాఖ చేపట్టిన ఏడు పనుల్లో 7.50 లక్షల కోట్ల రూపాయల మేర అవకతవకలు చోటుచేసుకున్నట్లు గతేడాది కాగ్ ఇచ్చిన నివేదికలో పేర్కొంది. ఆ నివేదికలోని అంశాలపై ఇంతవరకు నామమాత్రపు చర్యలు కూడా తీసుకోని కేంద్ర ప్రభుత్వం టోల్ ఫీజుల పెంపునకు మాత్రం అనుమతిచ్చింది.

పాల ధరల పెంపు విషయంలోనూ ఇంతే. అన్ని రకాల పాలపై లీటరకు రెండు రూపాయల వంతున పెంచుకోవడానికి అమూల్, మదర్ డెయిరీలకు కేంద్రం అనుమతిచ్చింది. ద్రవ్యోల్బణం పెరుగుతుండటంతో ఉత్పత్తి ఖర్చు పెరుగుతోందని, ఫలితంగా ధరలు పెంచాల్సి వస్తోందని ఈ సంస్థలు ప్రభుత్వానికి నివేదించాయి. నెలల తరబడి దేశవ్యాప్తంగా చేసిన ఎన్నికల ప్రచారంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచామని, ధరలను నియంత్రించామని కేంద్ర మంత్రులు చేసిన ప్రచారానికి ఇది విరుద్ధం కావడం గమనార్హం. పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే ధరల పెంపునకు అనుమతివ్వడంతో కేంద్ర ప్రభుత్వ పెద్దల మాటల్లోని అసలు నిజం బట్ట బయలైంది. 2022లో అమూల్ సంస్థ మూడు సార్లు ధరలను పెంచింది. అదే సంవత్సరం మార్చి డిసెంబర్ నెలల మధ్య మదర్ డెయిరీ దఫ దఫాలుగా లీటర్‌కు పది రూపాయాలు పెంచింది. ఎన్నికల ఏడాది కావడంతో 2023లో ఎటువంటి పెంపు చేయని కేంద్ర ప్రభుత్వం ఆ ప్రక్రియ ముగిసిన వెంటనే బాదుడు ప్రారంభించింది. ఏరు దాటాక తెప్ప తగలేయడం మోడీ సర్కారుకు కొత్తేమీ కాదు. అందుకే ప్రజలు ఎన్నికల్లో కర్ర కాల్చి వాతపెట్టినట్టు తీర్పిచ్చారు. దీని నుంచైనా బీజేపీ ప్రభుత్వం ఏమైనా నేర్చుకుంటుందేమో చూడాలి. లేని పక్షంలో ప్రతిఘటనకు సిద్ధం కావడమే ప్రజానీకం ముందున్న మార్గం.

మతోన్మాదాన్ని తిప్పికొట్టిన ప్రజాతీర్పు



ఎస్. వీరయ్య



గత ఎన్నికలలో ఒంటరిగానే మెజారిటీ సాధించిన బీజేపీ ఇప్పుడు మిత్రులు ఉంటే తప్ప ప్రభుత్వం ఏర్పాటు చేయ గల స్థితిలో లేదు. సొంతగానే 370 సీట్లు సాధించాలనీ, ఎన్‌డిఏగా 400 దాటాలని కన్న కలలు కల్లలయ్యాయి. తాను ఆడింది ఆటగా సాగాలనుకున్న ప్రధానికి పగ్గాలు పడ్డాయి. మోడీ నాయకత్వంలో జరిగిన ఏ ఎన్నికలలోనూ ఇంతటి ఎదురు దెబ్బ చవిచూడలేదు. బీజేపీకి 65 సీట్లు తగ్గాయి. తన మంత్రివర్గ సహచరులు 13మంది ఓడిపోయారు. తమకు ప్రతిష్టాత్మకమైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలలో మోడీ దిగ్భ్రమకు లోనయ్యే ఫలితాలు చవిచూడాల్సి వచ్చింది. చివరకు తనకే వారణాసిలో మెజారిటీ అట్టడుగుకు జారిపోయింది. 2019లో 4,79,505ఓట్లు మెజారిటీ నుంచి ఇప్పుడు 3లక్షలకు పైగా తగ్గి కేవలం 1,52,513 ఓట్లు మాత్రమే ఆధిక్యత లభించింది. అంతేనా! అయోధ్య అంతర్భాగంగా ఉన్న ఫైజాబాద్ నియోజక వర్గంలో, పైగా 80శాతం హిందువులున్న చోట కూడా బీజేపీ ఓడిపోయింది.

ఎన్నికల ఫలితాల అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించిన ప్రధాని ముఖంలో నెత్తురు చుక్క లేదు. నిన్నటి దర్పం, ఆత్మవిశ్వాసం, ఉత్సాహం కానరాలేదు. ఆయన మూడోసారి ప్రధానమంత్రి కాలేనేమోనన్న భయం ఉన్నదని అనుకోలేము. తాము, తమ మిత్రులు కలిపి చావుతప్పి కన్ను లొట్టబోయినా మేజిక్ ఫిగర్ దాటారు. అయినా ప్రధానిలో ఎందుకంత నిర్వేదం? మరోవైపు ఏపి అసెంబ్లీ ఎన్నికలలో వైసిపి ఛాయలు కనుచూపుమేరలో కనిపించలేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ నేత ప్రజలకు ముఖం కూడా చూపించకుండా ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. ఈ మూడు సందర్భాలకూ ఒక సారూప్యత కనపడుతున్నది. అహంభావం, ఏకపక్ష ధోరణులను ప్రజలు అంగీకరించలేదు. కేవలం సంక్షేమ చర్యలతో శాశ్వత ఓటు బ్యాంకుగా మారడానికి ప్రజలు సిద్ధంగా లేరు. బీజేపీ విషయంలో కూడా మతం పేరుతో శాశ్వతంగా మోసపోవడానికి సిద్ధపడలేదు. వారి సమస్యలకు పరిష్కారం కోరుకుంటు న్నారు. పోరాడేందుకు హక్కులు కావా లంటున్నారు. శ్రామికులు ఐక్యంగా పోరాడాలను కుంటున్నారు. అందుకు ప్రజాస్వామ్యం, లౌకిక విలువలను కోరుకుంటున్నారు.

గత ఎన్నికలలో ఒంటరిగానే మెజారిటీ సాధించిన బీజేపీ ఇప్పుడు మిత్రులు ఉంటే తప్ప ప్రభుత్వం ఏర్పాటు చేయ గల స్థితిలో లేదు. సొంతగానే 370 సీట్లు సాధించాలనీ, ఎన్‌డిఏగా 400 దాటాలని కన్న కలలు కల్లలయ్యాయి. తాను ఆడింది ఆటగా సాగాలనుకున్న ప్రధానికి పగ్గాలు పడ్డాయి. మోడీ నాయకత్వంలో జరిగిన ఏ ఎన్నికలలోనూ ఇంతటి ఎదురు దెబ్బ చవిచూడలేదు. బీజేపీకి 65 సీట్లు తగ్గాయి. తన మంత్రివర్గ సహచరులు 13మంది ఓడిపోయారు. తమకు ప్రతిష్టాత్మకమైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలలో మోడీ దిగ్భ్రమకు లోనయ్యే ఫలితాలు చవిచూడాల్సి వచ్చింది. చివరకు తనకే వారణాసిలో మెజారిటీ అట్టడుగుకు జారిపోయింది. 2019లో 4,79,505ఓట్లు మెజారిటీ నుంచి ఇప్పుడు 3లక్షలకు పైగా తగ్గి కేవలం 1,52,513 ఓట్లు మాత్రమే ఆధిక్యత లభించింది. అంతేనా! అయోధ్య అంతర్భాగంగా ఉన్న ఫైజాబాద్ నియోజక వర్గంలో, పైగా 80శాతం హిందువులున్న చోట కూడా బీజేపీ ఓడిపోయింది. "సీతయ్య ఎవరి మాటా వినడు" అన్నట్లు అహంభావం ప్రదర్శించే ప్రధాని ఈ ఫలితాలతో నిశ్చేష్టుడైపోవడంలో ఆశ్చర్యమేముంది? పేలవంగా ప్రసంగించడం సహజమే కదా!

ప్రపంచవ్యాపితంగా మోడీ ఘనత వికసిస్తున్నదనీ, ఇది వికసిస్తున్న భారతదేశమనీ, రెండు దశల పోలింగ్‌లో ఎంత ప్రచారం చేసుకున్నా జనం పట్టించుకోలేదు. మూడవ దశ పోలింగు నుంచి ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. మతపరమైన విభజనతో 80శాతంగా ఉన్న హిందువులను తన ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకు ప్రయత్నించారు. మరో రెండు దశలు దాటిన తరువాత మత సామరస్యానికి తానే ప్రతీకగా చెప్పుకోవడం మొదలుపెట్టారు. బాల్యం నుంచి ముస్లిం కుటుంబాలతోనే కలిసిపోయి జీవించినట్టు చెప్పుకున్నారు. ఆరవ దశకు తానే దేవుడిని అన్నారు. ఏడవ దశ తర్వాత ధ్యానంలోకి వెళ్ళిపోయానన్నారు. నలభైఅయిదు గంటల ధ్యానం కూడా మతపరమైన పోలరైజేషన్‌కు ఉపయోగపడుతుందన్నది ఆయన ఎత్తుగడ. ఊసరవెల్లిని మోడీ మాత్రం మరపించారు. ఇన్ని జిత్తులు ప్రదర్శిస్తేగానీ ఆమాత్రం ఫలితాలు రాలేదు.

వారణాసిలో వాతలను, అయోధ్యలో ఓటమిని ఎట్లా అర్థం చేసుకోవాలి? ఈ రెండూ నిరంతరం భక్తిపారవశ్యంలో మునిగిన జనంతోనూ, ఆధ్యాత్మిక వాతావరణంలోనూ ఉంటాయి. పైగా ఏడు దశలలో జరిగిన పోలింగ్ ప్రక్రియలో ప్రధాని మోడీ విడతకొక్క నాటకానికి తెరలేపారు. ప్రపంచవ్యాపితంగా మోడీ ఘనత వికసిస్తున్నదనీ, ఇది వికసిస్తున్న భారతదేశమనీ, రెండు దశల పోలింగ్‌లో ఎంత ప్రచారం చేసుకున్నా జనం పట్టించుకోలేదు. మూడవ దశ పోలింగు నుంచి ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. మతపరమైన విభజనతో 80శాతంగా ఉన్న హిందువులను తన ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకు ప్రయత్నించారు. మరో రెండు దశలు దాటిన తరువాత మత సామరస్యానికి తానే ప్రతీకగా చెప్పుకోవడం మొదలుపెట్టారు. బాల్యం నుంచి ముస్లిం కుటుంబాలతోనే కలిసిపోయి జీవించినట్టు చెప్పుకున్నారు. ఆరవ దశకు తానే దేవుడిని అన్నారు. ఏడవ దశ తర్వాత ధ్యానంలోకి వెళ్ళిపోయానన్నారు. నలభైఅయిదు గంటల ధ్యానం కూడా మతపరమైన పోలరైజేషన్‌కు ఉపయోగపడుతుందన్నది ఆయన ఎత్తుగడ. ఊసరవెల్లిని మోడీ మాత్రం మరపించారు. ఇన్ని జిత్తులు ప్రదర్శిస్తేగానీ ఆమాత్రం ఫలితాలు రాలేదు. అయినా అయోధ్యలో, వారణాసిలో వచ్చిన ఫలితాలతో మోడీకి, ఆయన భక్తులకు నిద్ర పట్టక పోవచ్చు. ఇందులో పెద్దగా ఆశ్చర్యపడవల్సింది లేదు. ప్రజలలో అత్యధికులు భక్తులే. మోడీ పుట్టకముందునుంచీ, బీజేపీ ఆవిర్భవించకముందు నుంచీ, ఆర్ఎస్ఎస్ అంకురించకముందునుంచీ భక్తులే. సమస్యలు పెరిగినపుడు, పట్టించుకునే దిక్కు లేనపుడు దేవుడే దిక్కు అని జనం నమ్మకం. తాతల తండ్రుల నుంచీ కుటుంబంలో నేర్చుకుంటున్నది అదే. కానీ ఆధునిక సమాజంలో మనం ఉన్నాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించాలని వారు కోరుకుంటారు. పాలకులూ, పార్టీలు కూడా సమస్యల పరిష్కారానికి దేవుడినీ, మతాన్ని ఆశ్రయించమని ఉచిత సలహాలు ఇస్తే, ఆపాటికి అధికారంలో మీరు ఎందుకున్నారని ప్రశ్నిస్తారు. తమ బాధ్యతల నిర్వ హణలో విఫలమయినప్పుడే పాలకులు దేవుడివైపు, మతంవైపు ప్రజల దృష్టి మరలిస్తారని అర్థం చేసుకోవడం కష్టమేమీ కాదు. మతం గురించి చెప్పడానికి వారికి మతగురువులు ఉన్నారు. ఆధునిక వ్యవస్థలో ఒక రాజకీయ పార్టీనుంచి ప్రజలు ఆశిస్తున్నది అది కాదు.

ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కావాలని కోరుకున్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు కావాలనుకున్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్నే మార్చే ప్రయత్నాలను అంగీకరించలేదు. అందుకే మోడీ ఒల్లు జలదరించే తీర్పునిచ్చారు. 50రోజులు తనకు అధికారమిస్తే లీటరు పెట్రోలు రూ.50కే అందిస్తానని మోడీ 2014లో చెప్పారు. ఇప్పుడు 50 రోజులు కాదు, 3650 రోజులు గడిచాయి. పెట్రోలు రూ.50 కాదు, రూ.110కి పెరిగింది. డీజిల్, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. నిత్య జీవితావసర సరుకుల ధరలన్నీ ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మాట మరచిపోయారు. మద్దతు ధర చట్టబద్ధం చేసేందుకు సిద్ధంగా లేనని తెగేసి చెప్పారు మోడీ. కార్మికులు, వ్యవసాయ కార్మికులన్న మాటలే ప్రధానికి నచ్చవు. మహిళలపైన పెరిగిన లైంగిక దాడులు సైతం సంస్కారమనేలా దాని అర్థాన్ని మార్చేశారు. కుల దురహంకార దాడులు సహజం అనిపించారు. ఇవన్నీ ఇహలోకపు సుఖాలనీ, వీటిని త్యజించాలనీ భావించి ఆధ్యాత్మిక చింతనతో బీజేపీకి ఓటు వేయాలని ఆయన కోరిక.

'ఊరంతా ఒక దారయితే ఉలిపికట్టెది మరో దారి' అని సామెత. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలన్నీ బీజేపీ దూసుకుపోతున్నదని ఉధ్రుతలూ గించాయి. ఇవన్నీ గాలిమాటలేనని తేలిపోయింది. అంచనాలు తప్పాయా, లేక అంచనాల బేరమా? బేరసారాలే అయితే ఎవరికి లాభం? పోలింగ్ అయిపోయింది. అయినప్పటికీ ఉన్నది లేనట్టుగా చెప్పడం వల్ల రెండు రోజుల్లో వచ్చే లాభమేంటి? ప్రతిష్టాత్మక స్థానం పొందిన సెఫాలజిస్టు ప్రశాంత్‌కిషోర్‌కు కూడా బేరం గిట్టుబాటయిందని జనం మాట. కొంతమందికి నిజంగానే అంచనాలు తప్పి ఉండవచ్చు. బహుశా అందుకేనేమో ఒక సంస్థ యజమాని బహిరంగంగా టీవీ చర్చల్లోనే కంటతడి పెట్టారు. తమ విశ్వసనీయతకు సవాలుగా మారిందన్న బాధతో కావచ్చు. అత్యధిక సంస్థలకు ఈ బాధ లేదు. కావల్సిందేదో గిట్టినట్టే ఉన్నది. లేకపోతే ఐదు రాష్ట్రాలలో, ఉన్న స్థానాలకంటే ఎక్కువ సీట్లు బీజేపీ గెలుస్తుందని చెప్పవలసిన అవసరం ఏమున్నది? తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, బీహార్‌లలో ఉన్న పార్లమెంటు స్థానాలకంటే ఎక్కువ స్థానాలు బీజేపీ గెలుస్తుందని కొన్ని సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పాయి. అప్పటికప్పుడు రగిలే ఉద్వేగంలో ఇన్ని లోతులు చూడటం కష్టం. ఇవి అర్థం కావడానికి ఒకటి రెండు రోజులు పట్టింది. ఈలోపే జరగవల్సింది జరిగిపోయింది. అదానీ, అంబానీల కంపెనీల షేర్లు ఎగిసిపడ్డాయి. షేర్‌మార్కెట్ దూసుకుపోయింది. అదానీ కంపెనీల షేర్లు దుమ్మురేపాయి. అంబానీ కంపెనీల షేర్లు చరిత్రలో గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. వీరికి ఇంకేం కావాలి? వాస్తవ ఫలితాలతో అదే షేర్ మార్కెట్ అమాంతం కుప్పకూలింది. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టిన మధ్యతరగతి ప్రజలు 31లక్షల కోట్ల రూపాయలు కోల్పోయారు. రూపాయి విలువ 45పైసలు మరింత దిగజారింది. ఇది దేశం మీద మరింత భారం మోపింది. మోడీ గెలుస్తున్నాడంటే అదానీ, అంబానీల షేర్లు దూకుడు ప్రదర్శించాయి. ప్రజలు గెలుస్తున్నారంటే అవే షేర్లు కుప్పగూలాయి. అంబానీ, అదానీ, మోడీల బంధం అర్థం చేసుకోవడానికి ఇంకా ఏం కావాలి?

తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, బీహార్‌లలో ఉన్న పార్లమెంటు స్థానాలకంటే ఎక్కువ స్థానాలు బీజేపీ గెలుస్తుందని కొన్ని సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పాయి. అప్పటికప్పుడు రగిలే ఉద్వేగంలో ఇన్ని లోతులు చూడటం కష్టం. ఇవి అర్థం కావడానికి ఒకటి రెండు రోజులు పట్టింది. ఈలోపే జరగవల్సింది జరిగిపోయింది. అదానీ, అంబానీల కంపెనీల షేర్లు ఎగిసిపడ్డాయి. షేర్‌మార్కెట్ దూసుకుపోయింది. అదానీ కంపెనీల షేర్లు దుమ్మురేపాయి. అంబానీ కంపెనీల షేర్లు చరిత్రలో గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. వీరికి ఇంకేం కావాలి? వాస్తవ ఫలితాలతో అదే షేర్ మార్కెట్ అమాంతం కుప్పకూలింది. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టిన మధ్యతరగతి ప్రజలు 31లక్షల కోట్ల రూపాయలు కోల్పోయారు. రూపాయి విలువ 45పైసలు మరింత దిగజారింది. ఇది దేశం మీద మరింత భారం మోపింది. మోడీ గెలుస్తున్నాడంటే అదానీ, అంబానీల షేర్లు దూకుడు ప్రదర్శించాయి. ప్రజలు గెలుస్తున్నారంటే అవే షేర్లు కుప్పగూలాయి. అంబానీ, అదానీ, మోడీల బంధం అర్థం చేసుకోవడానికి ఇంకా ఏం కావాలి?

రాష్ట్రంలో మాత్రం బీజేపీ ఓట్లు, సీట్లు పెరిగాయి. ప్రత్యామ్నాయంగా ఎదిగిపోయామని బీజేపీ నేతలు ప్రకటించారు. కానీ ఇది బీఆర్ఎస్ స్వయంకృతాపరాధమే తప్ప బీజేపీ సొంత బలం కాజాలదు. ఆరు నెలల క్రితం శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ పొందిన ఓట్లు ఇప్పుడు 51 లక్షలు కోల్పోయింది. ఆమేరకు బీజేపీ అదనంగా 45లక్షల ఓట్లు పొందింది. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి పడ్డాయి. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకత్వం కండ్లు తెరిస్తే ఈ మార్పు స్థిరపడకుండా చూడవచ్చు. కాంగ్రెస్ వ్యవహార శైలి కూడా ఇందుకు కొంత కారణం. బీజేపీ ప్రమాదాన్ని గుర్తించడంలో ఎవరి బలహీనతలు వారు ప్రదర్శించారు. ఏమైనా వామపక్షాల మీద పెరిగిన బాధ్యతను ఈ ఫలితాలు సూచి స్తున్నాయి. ప్రజా ఉద్యమాల ఆవశ్యకతను పునరుద్ఘాటిస్తున్నాయి. ■

రెండు నెలవంకలు

రఫా గుడారాలు
ఛిద్రమవుతూ
పిల్లల దేహాలు
ముక్కలవుతూ
శత్రువు వేసిన బాంబు
కూడా నెత్తుటి కన్నీటి
చుక్క
విడుస్తున్నది.

రఫా ఆకాశమంతా
మిస్సైల్లు కమ్ముకుని
చిన్నారుల కలలను
చిదిమేస్తున్నవి

ప్రపంచమంతా
చూస్తూ నిస్సహాయంగా
దుఃఖిస్తున్నది



పిడికిలెత్తిన
విశ్వ విద్యాలయాలు
నీ స్వేచ్ఛ కోసం
నినదిస్తున్నవి

ఇక్కడి బస్తర్
ఆదివాసీ గూడేలపై
కార్పొరేట్
డ్రోన్ల కళ్లతో శత్రువు
చూస్తూ సాగిస్తున్న
హత్యాచార దమనకాండ

పాలస్తీనా
బస్తర్ రెండూ
నెత్తుటి ఆకాశంలో
వెలసిన నెలవంకలు

మీ ఆశల విత్తులు
నాటిన ఈ భూమి
మీ కలల ఫలాలను
తప్పక పుష్పిస్తుంది....

- కెక్యూబ్ వర్మ
9493436277

ఇజ్రాయిల్ - హమాస్: ఉగ్రవాది ఎవరు?



ఎ. సునీత
9490804098

అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయిల్ కట్టుకున్న నిర్భేద్య మయిన గేట్లు, గోడలని పాలస్తీనా రాజ్యంలోని గాజా ప్రాంతాన్ని పరిపాలించే హమాస్‌కి చెందిన సాయుధులు (పాలస్తీనాకి సైన్యం లేదు) ఛేదించినప్పుడు జరిగిన పాశవికమైన కొట్లాటల్లో 1200 మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్ సాయుధులు రెండు వందల మందిని కిడ్నాప్ చేసి తీసుకుపోయి వారిని వదలటానికి కొన్ని షరతులు విధించారు. 'ఇజ్రాయిల్ పాలస్తీనాపై తన దురాక్రమణకి, గాజాపై పద్దెనిమిదేండ్ల నుండి నడుస్తున్న దిగ్బంధానికి అంతం పలకాలి. పాలస్తీనా స్వతంత్ర రాజ్య సరిహద్దుల్ని గుర్తించి తన హద్దుల్లో తానుం డాలి. ఇప్పటివరకూ ఇజ్రాయిల్ కిడ్నాప్ చేసుకెళ్లి సైనిక కోర్టుల్లో విచారణ జరిపి, లేక అసలు విచారణ లేకుండానే జైళ్లల్లో కుక్కి పెట్టిన ఆరు వేలమంది పాలస్తీనా వాసులని (పిల్లలు, కవులు, స్త్రీలు, ఎన్నికయిన రాజకీయ ప్రతినిధులతో సహా) విడిచి పెట్టాలి. అంతేకాక, తనకిష్టమొచ్చినప్పుడల్లా పాలస్తీనా ప్రాంతా లపై, ప్రజలపై జరిపే మారణకాండల్ని, దాడుల్ని ఆపె య్యాలి.' ఈ షరతులతో గత ఆరునెలల్లో అనేక సార్లు హమాస్ తన దగ్గరున్న బందీలని విడుదల చేయడానికి ముందు కొచ్చింది. ఖతార్, ఈజిప్ట్ ప్రభుత్వాలు మధ్యవర్తులుగా ఇజ్రాయిల్ పభుత్వంతో చర్చలు జరిపాయి, కానీ ఇప్పటి వరకూ ఇజ్రాయిల్, నెతన్యాహూ, అతని పార్టీ ఏ చర్చలనీ ముందుకు సాగనివ్వలేదు.

అప్పటికే అనేక రకాలుగా జన సమ్మతి కోల్పోయిన అతివాద బెంజమిన్ నెతన్యాహూ ప్రభుత్వం అక్టోబర్ 7న జరిగిన దాడుల్ని దేశం మీద, యూదు అస్తిత్వం మీద దాడిగా చూపించి కనీవినీ ఎరుగని రీతిలో 25 మైళ్ళ గాజా అంతు చూస్తామని (బిబ్లికల్ భాషలో ఆర్మగెడాన్) ప్రకటించింది. అన్నట్లుగానే గాజా ప్రాంతం మీద వేల టన్నుల బాంబులు కురిపించింది. 14 లక్షల మంది ప్రజల్ని ఇల్లూ, వాకిలీ, ఊరూ అన్నీ వదిలేసి ఉత్తర గాజా నుండి పొమ్మంది. అక్కడ నుండి ఖాన్ యూనిస్ ప్రాంతానికి, తర్వాత రఫాకి పొమ్మని, ఇప్పుడు రఫా మీద బాంబింగ్ మొదలుపెట్టింది. రఫా పక్కనే ఈజిప్టు సరిహద్దులు. లక్షలాది ప్రజల్ని అటు నుండి ఇటూ, ఇటు నుండి అటూ తరిమికొడుతూ, తిరిగే వాళ్ళ మీద బాంబులేస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో అనేక జర్నలిస్టులు, డాక్టర్లు, ప్రొఫెసర్లు, కవులు, రాజకీయ నాయకులని, ఎవరయితే సమాజ మనుగడకి, అస్తిత్వానికి అవసరమో వారినీ, వారి కుటుంబాలని గురి చూసి చంపుతోంది. ఒక ప్రజా అస్తిత్వానికి అవసరమయ్యే ఆస్పత్రులు, యూనివర్సిటీలు, ఫ్యాక్టరీలు, స్కూళ్ళు, శ్మశానవాటికలతో సహా నామరూపాలు లేకుండా నాశనం చేసేసింది. రక్షిత నీటి సరఫరా, వ్యర్థ పదార్థాల రీసైక్లింగ్ సదుపాయాల పైనా బాంబులు వేసింది.

ఐక్య రాజ్య సమితి పంపించిన తిండి సామాగ్రి వచ్చినప్పుడు తీసుకోవటానికి వచ్చిన ప్రజల మీద కాల్పులు జరిపి వందలాది మందిని చంపింది. ఆ సిబ్బంది పైన దాడులు చేస్తోంది. హస్పిటల్లో రోగుల్ని, వారిని వదలి వెళ్లలేమన్న డాక్టర్లని, చిత్ర హింసలు పెట్టి, కాళ్లూ చేతులూ కట్టేసి, బతికున్న వారిని పాతి పెట్టి వారిపైన బుల్డోజర్లు నడిపింది. బయటి నుండి వచ్చే సహాయ సామాగ్రిని రాకుండా గేట్లు మూసేసింది. 20 లక్షల జనాభాని (హైదరాబాద్‌లో పావు వంతు చోటులో) ఏ సౌకర్యం లేకుండా భయంకరంగా, బలవంతంగా మాడ్చి చంపాలనే ప్రయత్నంలో వుంది. పదేండ్లలో ఇరాక్ మీద, ఇరవై ఏండ్లలో అఫ్ఘనిస్తాన్ మీద అమెరికా వేసినన్ని బాంబులు ఇప్పటికే వేసేసింది. అన్నేండ్లలో అమెరికా చంపినంతమంది పిల్లల్ని ఆరు నెలల్లో చంపేసింది. ఇజ్రాయిల్ సైన్యం తాము చేస్తున్న తాము ఘోరాలని తామే షూట్ చేసి అన్ని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారు. పాలస్తీనా బందీలని బట్టలువిప్పి, మంచాలకి కట్టేసి, నెలల తరబడి తిండి పెట్టకుండా కొట్టి, ఆడవాళ్ళపై లైంగికంగా దాడులు చేసి, చిత్రహింసలు పెట్టి చంపుతున్నారు. రోజుకొక మాస్ గ్రేవ్ (సమూహ సమాధి) బయట పడుతోంది. వారు చేసే ఘోరాలకి అంతూ పొంతూ లేకుండా వుంది.

దీనికంతా కారణం హమాస్ అక్టోబర్ 7న పాల్పడిన చర్యలు అంటూ ఒక ఉధృతమైన ప్రచార యుద్ధాన్ని ప్రపంచం



హమాస్‌పై ఉగ్రవాద ముద్ర వేసే ముందు అఫ్ఘనిస్తాన్‌లో బిన్‌లాడెన్ ఉన్నాడని బాంబులు వేసిన అమెరికాను ఎలా చూడాలి? ఇరాక్‌లో అణుబాంబులు, మారణాయుధాలు ఉన్నాయని యుద్ధానికి దిగి ఏకంగా ఆ దేశ అధ్యక్షుడినే ఉరితీయడాన్ని ఏ చర్య కింద పరిగణించాలి? ఇప్పుడు హమాస్ నెపంతో ఇజ్రాయిల్‌కు దన్నుగా నిలిచి గాజాపై టన్నులకొద్దీ బాంబులేసి వేలాది మందిని చంపటాన్ని ఏమనాలి? లక్షలాది మంది నిరాశ్రయుల్ని చేసి, ఆర్థికంగా దిగ్బంధించి ప్రజలు అత్యవసరమైన మందులు దొరక్కపోవడం, కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితిని కల్పించడాన్ని ఏ చట్టంకింద చూడాలి? పాలస్తీనా పౌరులను అత్యంత క్రూరంగా హింసించి, కసితో, పగతో, తీరని ప్రతీకారేచ్ఛతో, అంతులేని దుర్మార్గంతో ప్రవర్తించటాన్ని ఏ ఉగ్రవాదంగా పిలవాలి?

మీదికి వదిలింది. నలభై మంది పసిపిల్లల కంఠాలు తెగ కోశారని, ఆడవాళ్లపై పాశవికంగా అత్యాచారాలు జరిపారని అంటూ అబద్ధపు డిజిటల్ వీడియోల్ని తయారు చేసింది. అయితే ఇజ్రాయిల్‌కె చెందిన హార్ట్జ్ దిన పత్రిక కేవలం ఇద్దరు పిల్లలు మాత్రమే చనిపోయారని, చనిపోయిన స్త్రీలలో ఎవరూ అత్యాచారానికి గురి కాలేదని తన పరిశోధనా వ్యాసంలో ప్రచురించింది. పోలీసు అధికారులు దాన్ని ధ్రువ పరిచారు. ఆ రోజున చనిపోయిన 1200 మందిలో దాదాపు 400లకు పైగా పౌరులు ఇజ్రాయిల్ సైన్యం జరిపిన కాల్పుల్లో చనిపోయారని ఆ ప్రభుత్వ దర్యాప్తులోనే తేలింది. పెద్దగా బయటికి రాని ఇజ్రాయిల్ విధానం ఏంటంటే - బందీల గురించి పట్టించుకోవద్దు అనే హానిబాల్ విధానం. బందీలపై సంప్రదింపులు బలహీనతకి దారి తీస్తాయని, పాలస్తీనా రాజకీయ ప్రతినిధుల డిమాండ్లకు అనవసరంగా ఒప్పుకోవాల్సి వస్తుందని, ఎవరయినా బందీలయితే వారిని చనిపోయిన వాళ్ల కింద పరిగణించాలన్నదే ఈ విధాన సారాంశం. అందువల్లే బందీల గురించిన ఏ చర్చలనూ ముందుకు పోనివ్వలేదు. హమాస్ వదిలేసిన ఇద్దరు బందీలని, తెల్ల జండాలు ఊపుతూ వచ్చిన వారిని, ఇజ్రాయిల్ సైన్యం కాల్చి చంపేసింది. గాజా మీద చేసిన దాడుల్లో చాలా మంది బందీలు చనిపోయారు. తమ వాళ్లని తీసుకురావాలని నిరసనలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులపై, యుద్ధం ఆపాలనే వాళ్లపై ఇజ్రాయిల్ పోలీసులు దురుసుగా వ్యవహరిస్తున్నారు.

హమాస్ గురించిన ప్రచార ఉధృతంలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ 1948 నుండి చేస్తూ వస్తున్న, ఇప్పుడు చేస్తున్న ఘోరాలు ఎంత మరుగు పడిపోయాయంటే పాలస్తీనా ప్రజలకి దశాబ్దాల పాటు మద్దతిచ్చిన మన దేశంలో కూడా ఇజ్రాయిల్‌కి వెళ్లి దాని తరఫున పోరాటం చేస్తాం అనే వాళ్ళు, 'ముస్లిములు ఎక్కడుంటే అక్కడ అలజడి ఉంటుంది' అనే వాళ్ళు, 'టెర్రరిస్టులంటే ముస్లింలు' అనే వాళ్ళు కూడా తయారయ్యారు. 'టెర్రరిజం' అనే బూచి గత ముప్ఫయి ఏండ్లుగా తెల్లజాతి దేశాల ప్రభుత్వాలకి (వారి తోకల్లాంటి ఇతర ప్రభుత్వాలకి) ప్రధానంగా ముస్లిం దేశాలయిన ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, లిబియా, లెబనాన్‌దేశాలపై అమెరికా నేతృత్వంలో జరిపిన అనేక మారణ హోమాలకి జన సమ్మతి (కన్సెన్ట్)ని ప్రభావశీలంగా కూడగట్టు కోవటానికి పనికొచ్చింది. 'టెర్రరిజం'కి ఇస్లాం మతానికీ అవినాభావ బంధాలున్నాయనే నమ్మకాన్ని, ముస్లిం ద్వేష ప్రచారం (ఇస్లామోఫోబియా)లో భాగంగా అనేక దేశాల ప్రజల్లో అనేక సమాచార సాధనాల ద్వారా చొప్పించారు. ఇజ్రాయిల్ పాత్ర ఇందులో కీలకం. అరబ్బు దేశాల్లో జాతీయతా భావాలుండటం వల్ల తన ఉనికికే ముప్పొస్తుందనే జ్ఞానం ఇజ్రాయిలకుంది. దానితో పాటుగా ప్రపంచంపై తన ఆధిప త్యం కోసం, చమురు నిల్వల కోసం అమెరికా, దాని మిత్ర దేశా లు ఇజ్రాయిల్ ఏం చేసినా దాన్ని వెనకేసుకుంటూ రావటంతో, ఎవరూ తననేమీ చెయ్యలేరని అంతులేని ధైర్యం దానికి వచ్చింది.

ఉగ్రవాదం అనే ముద్రని అన్ని రకాల సాయుధ పోరాటాలకు, సంస్థలకి, గుంపులకి వాడటం 2001లో న్యూయార్క్‌లో ట్విన్ టవర్ల పై దాడి జరిగిన తర్వాత గత రెండు దశాబ్దాలలో పెరిగింది. వివిధ రకాల భావజాలాలతో, ఉద్దేశాలతో, లక్ష్యాలతో రక రకాల దేశాల్లో ఆయా ప్రభుత్వాలకి వ్యతిరేకంగా లేక స్వతంత్రం కావాలని, లేదా దేశాల కతీతంగా పనిచేసే సాయుధ పోరాటాలు, సంస్థలన్నింటినీ కలిపి 'ఉగ్రవాదం' అని వర్ణించటం అమెరికా నేతృత్వంలో జరిగిన గ్లోబల్ ప్రచార ఫలితమే. అమెరికా కూడా అంతర్జాతీయ ఉగ్రవాది అని నిషేధించి, యుద్ధం చేసిన తాలిబాన్ సంస్థకే అఫ్ఘనిస్తాన్‌ని అప్పగించి అక్కడి నుండి వైదొలగింది. ఇజ్రాయిల్ కూడా పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌ని ఉగ్రవాది అనేది, ఆ తర్వాత దాని ఎన్నికల అంగమైన ఫతాని దెబ్బకొట్టటానికి హమాస్‌ని వెనుక నుంచి ప్రోత్సహించింది కానీ గాజా ప్రజలు వారిని 2006లో ఎన్నుకున్న తర్వాత టెర్రరిస్టులని ముద్ర వేసింది. ప్రభుత్వాలు తాము చేసే హింస సాధికారమైందనీ, ఇతరులు చేసే హింసని ఉగ్రవాదమనీ ఆయా దేశ ప్రభుత్వాలు ముద్ర వేస్తాయని గుర్తుంచుకుంటే టెర్రరిజం చుట్టూ నడిచే రాజకీయ ఎత్తుగడలు అర్థమవుతాయి.

హమాస్‌పై ఉగ్రవాద ముద్ర వేసే ముందు అఫ్ఘనిస్తాన్‌లో బిన్‌లాడెన్ ఉన్నాడని బాంబులు వేసిన అమెరికాను ఎలా చూడాలి? ఇరాక్‌లో అణుబాంబులు, మారణాయుధాలు ఉన్నాయని యుద్ధానికి దిగి ఏకంగా ఆ దేశ అధ్యక్షుడినే ఉరితీయడాన్ని ఏ చర్య కింద పరిగణించాలి? ఇప్పుడు హమాస్ నెపంతో ఇజ్రాయిల్‌కు దన్నుగా నిలిచి గాజాపై టన్నులకొద్దీ బాంబులేసి వేలాది మందిని చంపటాన్ని ఏమనాలి? లక్షలాది మంది నిరాశ్రయుల్ని చేసి, ఆర్థికంగా దిగ్బంధించి ప్రజలు అత్యవసరమైన మందులు దొరక్కపోవడం, కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితిని కల్పించడాన్ని ఏ చట్టంకింద చూడాలి? పాలస్తీనా పౌరులను అత్యంత క్రూరంగా హింసించి, కసితో, పగతో, తీరని ప్రతీకారేచ్ఛతో, అంతులేని దుర్మార్గంతో ప్రవర్తించటాన్ని ఏ ఉగ్రవాదంగా పిలవాలి? ■

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం జూన్ 06, 2024 www.navatelangana.com

నీట్ ఫలితాల్లో 'టైం' పూర్వ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-హాలియా



నీట్ ఫలితాల్లో స్థానిక టైం స్కూల్ విద్యార్థులు నెమలి గీతాంజలి మార్కులు 535, ఆంగోత్ శ్రీకాంత్ 513 మార్కులను సాధించారు. బుధవారం విద్యార్థులను పాఠశాల యాజమాన్యం నులక రవీందర్ రెడ్డి, మంద నర్సిరెడ్డి , మంద నరేందర్ రెడ్డి ,పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చామలను సన్మానించిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్



భువనగిరి పార్లమెంటు సభ్యునిగా గెలుపొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని బుధవారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ శాలువా కప్పి పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఇద్దరి మధ్యే పోటీ..!

- 2వ ప్రాధాన్యత ఓటు పై ఆశలు
- కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు
- డీఎస్పీ పార్టీ అభ్యర్థి దుర్గ ప్రసాద్ నిరసన

నవతెలంగాణ- మిర్యాలగూడ

నల్గొండ ,ఖమ్మం ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్యనే పోటీ నెలకొన్నది. ఈ ఇద్దరి మధ్యనే మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలుపోటములు ఉంటాయని భావించినప్పటికీ స్పష్టమైన మెజార్టీ వస్తుందో రాదోనని మరోవైపు వారిలో ఆందోళన నెలకొంది. రెండవ ప్రాధాన్యత ఓటు పైనే ఇద్దరు ప్రధానంగా ఆశలు పెట్టుకున్నారు. ఆ ఓట్లతో నైనా గెలుపు ఖాయం అవుతుందని ధీమాలో ఉన్నారు. బుధవారం ప్రారంభమైన ఓట్ల లెక్కింపు రాత్రి పొద్దుపోయేంతవరకు మొదటి రెండు ఓట్లను లెక్కించారు. మొదటి రౌండ్లో 48 వేల ఓట్లను లెక్కించగా ఈ ఇరువురు మధ్యనే ప్రధానంగా పోటీ నెలకొనట్లు సమాచారం. అందిన సమాచారం మేరకు ఈ ఇరువురు పోటాపోటీగా ఓట్లు సాధించినట్లు సమాచారం. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ఫలితం రాత్రి 11 గంటల తర్వాత వెలువడింది. ఆ తర్వాత కూడా ఓట్ల లెక్కింపు చేస్తూనే ఉన్నారు. గురువారం అర్ధరాత్రి తర్వాత పూర్తి ఫలితం తేలే అవకాశాలు కనిపిస్తుంది.

డీఎస్పీ అభ్యర్థి నిరసన...

దళిత సమాజ్ పార్టీ అభ్యర్థి బరిసెల దుర్గాప్రసాద్ బుధవారం రాత్రి కౌంటింగ్ కేంద్రా వద్ద నిరసన తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నిసార్లు వెళ్లి వచ్చిన పోలీసులు అభ్యంతరం తెలపడం లేదని, తనను మాత్రం పలుమార్లు పోలీసులు అడ్డుకుంటున్నారని పోలీసులతో వాగ్వివాదానికి దిగారు.



తమతో పాటు తమ ఏజెంట్లను కూడా కౌంటింగ్ కేంద్రంలోకి రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని నిరసిస్తూ అక్కడే ఆందోళన చేశారు. పోలీసుల ఉన్నతాధికారుల జోక్యంతో దుర్గ ప్రసాద్ ఆందోళన విరమించుకున్నారు.

ఎమ్మెల్సీ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం

- నాలుగు హాళ్లు 96 టేబుళ్లు ఏర్పాటు
- ఒక్క రౌండ్లో 48 వేల ఓట్ల లెక్కింపు
- లెక్కింపు ఏడు రౌండ్లలో పూర్తయ్యే అవకాశం
- రిటర్నింగ్ అధికారి హరిచందన దాసరి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



వరంగల్,ఖమ్మం,నల్గొండ శాసనమండలి ఉప ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పై బుధవారం వరంగల్, ఖమ్మం,నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతున్న అనిశెట్టి దుప్పలపల్లి గోదాము వద్ద ఆమె మీడియాతో మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైందని, బ్యాలెట్ పేపర్స్ బండిల్స్ కట్టే ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంటకు పూర్తవగానే మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు మొదలవుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ లో భాగంగా ఒక్కో హాల్లో 24 టేబుల్ లో చొప్పున నాలుగు హాల్లో ఈసారి 96 టేబుల్స్ ఏర్పాటు చేశామని, ఒక్కో టేబుల్ కు 500 చొప్పున ఒక రౌండ్ లో 48 వేల ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు సందర్భంలోనే చెల్లిన ఓట్లను, చెల్లని ఓట్లను వేరు చేసి లెక్కిస్తారని చెప్పారు.మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు 7 రౌండ్లలో పూర్తయ్యే అవకాశం ఉందని,మొదటి ప్రాధాన్యత ఓట్ల లో ఫలితం తేలనట్టయితే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు సైతం ఇదే పద్ధతిలో కొనసాగుతుందని తెలిపారు. ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ ఎం ఎల్ సి ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, అన్ని ర్యాంకులకు చెందిన 800 మంది పోలీసులు కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తులో పనిచేస్తున్నారని తెలిపారు.ఒక్కో కౌంటింగ్ హాల్ వద్ద డీఎస్పీ ర్యాంక్ అధికారి ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందని,కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఇదే భద్రత కొనసాగుతుందని తెలిపారు.

కరాటేతో విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం

- ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పి. నర్సిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన యుద్ధ కళ కరాటే అని, కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, ఆరోగ్యంతో పాటుగా చదువులో రాణిస్తారని ఎంవియన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పి. నర్సిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంవియన్ విజ్ఞాన కేంద్రంలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు చిన్నతనం నుండే మానసికంగా పరిపక్వత చెందుతారన్నారు. ఆ విద్యార్థులే అన్ని రంగాల్లో వికసిస్తారని తెలిపారు. తమ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గతంలో గ్రూప్-2, ఎస్ఐ, కానిస్టేబుల్ కోచింగ్ ఇచ్చి సలహాలు, సూచనలు అందించినట్టు తెలిపారు. ఉచిత కరాటే శిక్షణను రెగ్యులర్‌గా నిర్వహిస్తున్నామని ఇక్కడ నేర్చుకున్న విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించారని అన్నారు. దీనిని మరింత విస్తరించేందుకు ఎక్కువ మంది విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణను ఇప్పిస్తామన్నారు. ఉచితంగా నిర్వహిస్తున్న పోటి పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులు గ్రంధాలయం, స్టడీహాల్‌ను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. జపాన్ కరాటే అసోసియేషన్ దక్షిణ భారత రాష్ట్రాల చీఫ్ ఎగ్జామినర్ సెన్సాయి ఆర్ సుదర్శన్ మాస్టర్ మాట్లాడుతూ.. కరాటే ఒలంపిక్‌లో మరియు స్పోర్ట్స్ అథరిటీలో భాగం అయినందున విద్యార్థులకు ఉపయోగకరంగా ఉటుందని అన్నారు. కావున తల్లిదండ్రులందరు తమ పిల్లలను కరాటే శిక్షణకు పంపించాలని కోరారు. ఆగస్టు నెలలో నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో రాష్ట్రస్థాయి కరాటే పోటీలను మరియు జనవరిలో అంతర్జాతీయ కరాటే పోటీలను హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని రకాల స్కూల్ గేమ్స్‌లో భాగంగా కరాటే ఉంటుందన్నారు. అందుకే విద్యార్థులకు కరాటే కూడా ఒక క్రీడగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు కె.నగేష్, సాగర్, పవన్ కళ్యాణ్, నిఖిల్, విష్ణు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

అబ్బయ్య మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



కురుమతి అబ్బయ్య మృతి సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. అబ్బయ్య మృతి పట్ల బుధవారం ఆయన సంతాపం తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గట్టుప్పల సీపీఐ(ఎం) గ్రామ శాఖలో చురుకైన పాత్ర వహిస్తూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలలో ప్రజల పక్షాన జరిగే ప్రజా ఉద్యమాలలో ప్రజా సమస్యల పరిష్కరించాలని ప్రజా ఆందోళన కార్యక్రమాలో ముందుండేవాడని అన్నారు. అబ్బయ్య మరణం సీపీఐ(ఎం) గట్టుపల శాఖకు తీరనిలోటు అన్నారు. అబ్బయ్య సాధన కోసం ప్రతి ఒక్క పార్టీ సభ్యులు కృషి చేయాలా అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గట్టుపల్ మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్ అచ్చిని శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎండి రబ్బాని, గ్రామ శాఖ కార్యదర్శి ఖమ్మం రాములు వల్లూరి శ్రీశైలం కర్నాటి తుకారం కర్నాటి యాదయ్య పెద్దగాని నరసింహ బొబ్బల చంద్రయ్య ఖమ్మం అబ్బయ్య నల్లవెల్లి బిక్షం గోలి బిక్షం ముసుకు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం తో పాటుగా ,పట్టణంలోని పౌరులకు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ 31 బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అనుజ్మన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉన్నందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. ఉపేందర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఎన్‌సీసీ క్యాడేట్లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రతి పౌరుడు చెట్లు నాటి ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి సుబేదార్ మేజర్ ఎల్ మాధవరావు, ఎన్జీ కళాశాల ఎన్సిసి ఆఫీసర్ చిలుముల సుధాకర్, అధికారులు చంకూర్ సింగ్, నాగఫణి, సంతోష్, ఎన్సీసీ క్యాడేట్ లు పాల్గొన్నారు.

8న జాతీయ లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈ నెల 8న నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాలలో జాతీయ లోక్‌అదాలత్‌లు నిర్వహింస్తున్నామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఎం. నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లలో సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూవివాదాలు, వినియోగదారుల కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, ఇతర సివిల్ దావాలు పరిష్కరించుకోవచ్చని, ఇట్టి అవకాశాన్ని కక్షిదారులందరూ వినివినియోగించుకొని సమన్యాయం, సత్వర న్యాయం పొంది తమ సమయాన్ని ఆదా చేసుకోవలసిందిగా సూచించారు. ఇప్పటికే దాదాపు 13,722 కేసులను రాజీపడదగినవిగా గుర్తించబడినట్లు, ఈ జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, ఇన్సూరెన్స్ అధికారులు, రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు తమవంతు సహకారాన్ని అందిస్తారని, దీనివలన ఇరుపక్షాలు సామరస్య వాతావరణములో అప్పీలుకు తావు లేని తీర్పు, కోర్టు ఫీజు వాపసు కూడా పొందుతారని తెలిపారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన బ్రహ్మదేవర రఘురాం ఇటీవల మృతి చెందారు. బుధవారం ఆయన దశదినకర్మకు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

పెండింగ్ బకాయిలపై 8న ధర్నా

- వృకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఉపాధిహామీ పని చేసిన కూలీలకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న నల్లగొండలోని ఉపాధి హామీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వృకాస(వ్యవసాయ కార్మిక సంఘం) రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పేర్కొన్నారు. ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. బుధవారం నార్కట్‌పల్లి ఏపీఓకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ బకాయిలు చెల్లించాలని, ఉపాధి హామీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పిస్తూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.600 దినసరి కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో పని దినాలు తగ్గిపోయాయని గ్రామీణ ప్రాంతంలో ఉన్న కార్మికులు ఉపాధి పై ఆధారపడి జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 8న నల్గొండ డ్వామా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్టు ఈ ధర్నాలో వ్యవసాయ కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు పెద్దలు , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు మండల నాయకులు దండు శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో మెరిసిన గిరిజన ముత్యం ..!

- ఆల్‌ఇండియా స్థాయిలో 18వ ర్యాంక్
- అభినందించిన కుటుంబ సభ్యులు, బంజారా ఉద్యోగుల సంఘం

నవతెలంగాణ-మిర్యాలగూడ



జాతీయ స్థాయిలో మెడిసిన్‌లో సీట్లు కేటాయించేందుకు నిర్వహించిన నీట్ పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనబర్చి ర్యాంక్ సాధించిన బంజారా ఆణిముత్యం భూక్యా సిరి వెన్నెల సాయిని తల్లిదండ్రులు, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు అభినందించారు. మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు భూక్యా శ్రీనివాస్ రావు నాయక్,భూక్యా బుజ్జి దంపతుల కుమార్తె సిరి వెన్నెల సాయి ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో జాతీయ స్థాయిలో గిరిజన కేటగిరిలో 18వ ర్యాంక్ సాధించగా జనరల్ కేటగిరిలో 4125వ ర్యాంక్ సాధించి మిర్యాలగూడకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు మిర్యాలగూడలో, 8నుంచి పదో తరగతి వరకు కేకేఆర్ గౌతమి, ఇంటర్మీడియట్ విజయవాడలోని నారాయణ కళాశాలలో విద్యా అభ్యసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య రంగంలో రాణించి, ప్రజలకు నిత్యం వైద్యం అవసరమయ్యే కోర్స్ పూర్తి చేసి పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తానని చెప్పారు. ప్రతిభ కనబర్చిన సిరి వెన్నెల సాయిని, వారి తల్లితండ్రులు స్వీట్లు తినిపించి అభినందించగా బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ సైతం కలిసి అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో చేరి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లోని నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాన-చిట్యాలటౌన్



చిట్యాల జెడ్పీ హెచ్ఎస్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనులను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి పరిశీ లించారు. అనంతరం ఆయన విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టుతున్న కేంద్రం వద్దకు వెళ్ళి యూనిఫామ్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని నిర్మాణ పనులు పాఠశాలల పునఃప్రారంభం నాటికి పూర్తి కావాలన్నారు. విద్యార్థులకు అందించాల్సిన యూనిఫామ్స్ కుట్టుపని వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత సమయంలో యూనిఫామ్స్‌ను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఈఓ కుకుట్ల నర్సింహ్మా, పీఆర్ డీఈ ఆర్ మహేష్, ఏఈ మల్లికార్జున్, ఐఈఆర్పీ బోయ శ్రీనువాసులు, సీఆర్పీ జాన్ పాల్గొన్నారు.

చదువుతోనే మంచి భవిష్యత్తు



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులు చదువులో రాణించినట్లయితే మంచి భవి ష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఇటీవల వెలువడిన నీట్ పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని కెఎల్ఎన్ కళాశాలకు చెందిన విద్యార్థులు బి.మేఘన-632, బి.అద్విత్‌కృష్ణ-631, ఎస్ సమీర్-491, బి.అఖిల-428, పి.సంజన -397 ర్యాంకులు సాధించి జిల్లాలోనే అత్యుత్తమ ప్రతిభ చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వైద్యులుగా మారి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని సూచించారు. విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషిచేసిన కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్, డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పీఎల్ఎన్.రెడ్డి, హనుమంతరెడ్డిలను అభినందించి ఇంకా అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థానాల్లో నిలపాలని సూచించారు.

నీట్ ఫలితాల్లో...
ప్రగతి కళాశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నల్లగొండటౌన్





సోమవారం ప్రకటించిన నీట్ ఫలితాలలో నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. కళాశాలకు చెందిన కె. సాయిచరణ్ 610, బి. శ్రీలేఖ 587, శ్రీనందన561, డి. సాయిప్రసాద్ 559, ఎస్. రూపాంజలి555, ఎమ్. మనోజ్ 551, బి. నవీన 549, డి. దూపంత్ కుమార్ 547, జె. యశ్వంత్ 538, అఫ్రోముస్కాన్532, ఎస్. దినేష్ 519, ఆర్. చందన దుర్గ 514, డి. హనుమంతు 495, మహేంద్ర 482, సంతోష్ 475, ఏం మోహన్ 474, అనురాధ 472, వంశీ, 464 మార్కులను సాధించి నల్లగొండ జిల్లాలో ప్రగతి జూనియర్ కళాశాల ది బెస్ట్ కళాశాల అని నిరూపించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అందుకు సహకరించిన అధ్యాపక బృందానికి చైర్మెన్ చందాకృష్ణమూర్తి, డైరెక్టర్లు ఎ. నరేందర్ బాబు, ఎన్. శశిధర్రావు, చందా శ్రీనివాస్, పైళ్ళ రమేష్రెడ్డి అభినందనలు తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో కూడిన ప్రణాళికబద్ధమైన విద్యాబోధన, అంకితభావం కలిగిన యాజమాన్యం,అధ్యాపకబృందం కృషివల్ల ఉత్తమ ఫలితాలు సాధించామన్నారు. ఇదే స్పూర్తితో జాతీయస్థాయి పరీక్షలు అయిన, ఐఐటీ - జేఈఈ అడ్వాన్స్, నీట్ ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా స్పెషల్ బ్యాచ్లు ప్రారంభించామని తెలిపారు.

పిడుగుపాటుకు ఎద్దు, 20 మేకలు మృతి

నవతెలంగాణ-పెద్దవూర



మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి పిడుగుపడడంతో ఎద్దు, 20 మేకలు మృత్యువాత పడ్డాయి. వివరాల్లోకి వెళితే.. మండలంలోని కుంకుడు చెట్టు పంచాయతీ పరిధిలోని నేరటోనీగూడెం గ్రామానికి చెందిన నీరుటి రైతు సైదయ్యతన ఇంటిముందు ఉన్న వేప చెట్టుకు తన రెండు ఎద్దులను రోజులాగే కట్టేశాడు. మంగళవారం రాత్రి 10:30 గంటల సమయంలో ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ క్రమంలో పిడుగుపడడంతో ఒక ఎద్దు అక్కడి కక్కడే మృతి చెందింది. సుమారు రూ.70 వేల విలువ గల ఎద్దు మృతి చెందడంతో తాను జీవనోపాధి కోల్పోయానని రైతు సైదయ్య కుటుంభ సభ్యులు బోరున విలిపించారు. వ్యవసాయమే అధారంగా బ్రతుకుతున్న తనకు ప్రభుత్వమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వేడుకున్నారు. బాధిత కుటుంబసభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి జేసిబి సహాయంతో మృతి చెందిన ఎద్దును తీసేశారు. పరామర్శించిన వారిలో ఉప సర్పంచ్ పాకాల ఎల్లయ్య, నాయకులు దండు బిక్షం, నార్ల శ్రీనివాస్, గ్రామస్తులు ఉన్నారు.

మండలంలోని నీమానాయక్ తండా పంచాయతీ పరిధిలోనీ పుల్యా తండాలో గ్రామానికి చెందిన రమావత్ శ్రీను నాయక్ నాలుగు మేకలు, రామావత్ సక్కునాయక్ ఆరు మేకలు, రమావత్ మాత్య నాయక్ నాలుగు మేకలు, రామావత్ భీకోజీ నాయక్ మూడు మేకలు, ఊరబాయి తాండకు చెందిన రమావత్ ముని నాయక్ మూడు మేకలను మంగళవారం మేపుకొని పూల్య తండా సమీపంలోని వరద కాలువలు పక్కన ఏర్పాటు చేసిన కొట్టంలో ఉంచారు. మంగళవారం వారం రాత్రి 10.30 గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి గొర్లు ఉన్న కొట్టంలో పిడుగు పడడంతో 20 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. అక్కడ పడుకున్న కాపర్లకు ఎలాంటి ప్రాణనష్టం జరగక పోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. దాదాపు 2లక్షల విలువ చేసే మేకలు మృతి చెందడంతో బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రకృతిని ప్రేమించండి...
పర్యావరణాన్ని పరిరక్షించండి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రకృతిని ప్రేమించండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నల్లగొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోర్టు ప్రాంగణంలో 40 మొక్కలు నాటారు. అనంతరం ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఒక మొక్క నాటి కాలుష్యాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సంపూర్ణ ఆనంద్, ఉమెన్ కోర్టు జడ్జి కవిత, సీనియర్, జూనియర్ జడ్జిలు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిరిగిరి వెంకటరెడ్డి, గిరి లింగయ్య గౌడ్, గోలి అమరేందర్, ఇతర న్యాయవాదులు, నల్లగొండ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాతంగి వీరబాబు, కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | జూన్ 06, 2024 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



నవతెలంగాణ-చివ్వెంల

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని ఐలాపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐలాపురంలోని 365 బీబీ జాతీయ రహదారిపై సుమారు వయస్సు 45 - 50 ఏండ్ల వయస్సు గల మహిళ ఐలాపురం స్టేజి సమీపంలో బిక్షాటన చేస్తూ తిరుగుతున్నది. మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సదరు మహిళ కాళ్లకు చేతులకు ఇతర చోట్ల బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మహిళ ఎత్తు సుమారు 5 అడుగులు, చామన చాయ రంగు, కాషాయం రంగు చీరపై తెలుపు రంగు పుల్ డిజైన్, గ్రీన్ కలర్ జాకెట్, పింక్ కలర్ లంగా ధరించి ఉన్నదని తెలిపారు. వివరాలు తెలిసిన వారు చివ్వెంల ఎస్సై నెంబర్ 8712686031కు సమాచారం ఇవ్వాలని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

శ్రీ లక్ష్మీనరసింహుని నిత్యకల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహుని నిత్య కల్యాణం బుధవారం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించారు. ఈ కల్యాణంలో పరిటాల గీత వెంకట సత్యనారాయణ, గుండా శంకర్ రావు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

నైతిక విలువ ఉంటే జగదీశ్ రెడ్డి రాజీనామా చేయాలి

- ప్రజల విశ్వాసంతోనే కాంగ్రెస్ ఘన విజయం
- విలేకరుల సమావేశంలో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పొందిన నేపథ్యంలో నైతిక బాధ్యత వహిస్తూ జగదీష్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. నల్గొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట నుండి 4,600 ఓట్లతో గెలిచిన జగదీశ్ రెడ్డి కి ఎంపీ ఎన్నికల్లో మాత్రం బి.ఆర్.యస్ అభ్యర్థి 70 వేల ఓట్ల తేడాతో వెనుక బడ్డారని ఎద్దేవా చేశారు. దీనికి జగదీశ్ రెడ్డి బాధ్యత వహించాలని కోరారు.దమ్ముంటే పదవికి రాజీనామా చేసి తనపై ఎమ్మెల్యే గా పోటీ చేయాలన్నారు. లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో తాను గెలుస్తానని పేర్కొన్నారు. దీనికి జగదీష్ రెడ్డి సిద్ధమా అని సవాల్ విసిరారు. గెలిచిన తర్వాత సూర్యాపేట ప్రజలను జగదీష్ రెడ్డి మర్చిపోయారని విమర్శించారు. ఇప్పటి వరకు ఆయన కనీసం ఏ శాఖను సమీక్ష చేయలేదన్నారు. పది సంవత్సరాల కాలంలో అధికారులు అంతా పూర్తిగా అవితినీతిలో కూరుకుపోయారని ఆరోపించారు. పది సంవత్సరాలు చేసిన అవినీతి, అక్రమాలను అన్నింటిని బయటికి తీస్తామని పేర్కొన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావులను సూర్యాపేటకు పిలిపించి ప్రతి శాఖతో సమీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ప్రతిశాఖలో జరిగిన అవినీతిని వెలికితీస్తామని తెలిపారు. బీఆర్ఎస్ కండువా కప్పుకున్నవారికే ప్రభుత్వ పథకాలు అందజేశారని ధ్వజమెత్తారు.

హరితహారంలో కూడా విపరీతమైన అవినీతి జరిగిందన్నారు. మున్సిపాలిటీలో కనీస విది విధానాలు లేకుండా అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇల్లు కట్టకుండా అనుమతి ఇచ్చిన వాటిపై విచారణ జరిపించి వాటిని రద్దు చేస్తామన్నారు. మూసి కింద ఉన్న ప్రతి ఎకరాకు రెండు పంటలకు నీరు అందే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. మంచినీరు లేని ప్రతి గ్రామానికి త్రాగునీరు అందిస్తామన్నారు. మెడికల్ కాలేజీని అందరికి అందుబాటులో ఉండే విధంగా చూస్తామన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతామని తెలిపారు. స్థానిక సంస్థలు సమీపిస్తున్న వేళ అన్ని సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఓటమి చెందిన స్థానాల్లో బీఆర్ఎస్ వాళ్ళు బీజేపీకి ఓట్లు మళ్లించడం వల్లే గెలుపు సంఖ్య తగ్గిందన్నారు. ప్రజా దర్బార్ నిరంతరం కొనసాగించ బడుతుందని చెప్పారు. ప్రజలకోసం తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిస్థితి జీరో అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో 4,600 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి చెందిన తమ పార్టీకి ఈ ఎన్నికల్లో 70 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చిన సూర్యాపేట ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తుంగతుర్తిలో సైతం 70 వేల మెజార్టీ సాధించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రజలకు కాంగ్రెస్‌పై విశ్వాసం ఉండడం వలనే ఈ ఘన విజయాలను సాధించామని స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి..

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పార్టీ నాయకులు పనిచేయాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. నల్గొండ పార్లమెంటు సభ్యులుగా రికార్డు మెజారిటీతో కుందూరు రఘువీర్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గం నుండి కుందూరు రఘువీర్ రెడ్డికి 70 వేల భారీ మెజారిటీ ఇవ్వడంలో కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కు ధన్యవాదములు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ఎన్నికల కోడ్ వలన ప్రభుత్వ కార్యక్రమాలు నిలిచిపోయాయని, కోడ్ తరువాత జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సూర్యాపేటలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అభివృద్ధి పథకాల అమలుపై చర్చిస్తామని అన్నారు. ఈ సమావేశాల్లో.. ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, సీనియర్ నాయకులు వేనారెడ్డి, చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, కాకి కృపాకర్ రెడ్డి పాల్గొన్నారు.



15 నుంచి సీపీఐ(ఎం)
రాజకీయ శిక్షణాతరగతులు

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

జూన్ 15 నుండి 17 వరకు మండల కేంద్రంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మడ్డి అంజిబాబు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. మోడీ రెండు దఫాలు ప్రధానిగా పరిపాలన చేసి అనుసరించిన విధానాల మూలంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో తన ప్రతిష్ట మసక బారిందన్నారు. మతం, కులం పేరుతో రాజకీయాలు చేసిన మోడీని అయోధ్యలో వెనక్కి కొట్టడం శుభ పరిణామని అన్నారు. 400 సీట్లు వస్తాయని విస్తృత ప్రచారం చేసిన మోడీకి సొంతంగా మ్యాజిక్ ఫిగర్ కూడా రాలేదన్నారు. దేశంలో తనకు ఎదురు లేదని ముచ్చటగా మూడోసారి 400 సీట్లతో అధికారంలోకి వస్తావని విర్రవీగిన మోడీకి దేశ ప్రజలు తగిన తీర్పునిచ్చారని అన్నారు. కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతతత్వ విధానాలతో దేశంలో ప్రజాస్వామ్యం మంట గెలిచే ప్రమాదం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే మోడీని బీజేపీని ప్రభుత్వం ఏర్పాటు చేయకుండా ప్రజాస్వామ్య శక్తులు ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని అన్నారు. దేశవ్యాప్తంగా రాజకీయాలు వేగంగా మారుతున్నటువంటి సందర్భంలో పార్టీ నాయకులను కార్యకర్తలను చైతన్యం చేయడం కోసం రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా పోరాటాలకు చైతన్యానికి కేంద్రమైన మండల కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల జయ ప్రధానికి అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, మండల నాయకులు నెమ్మాది అడివయ్య, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమిది రాములు, నెమ్మాది లక్ష్మమ్మ, ఇరుగు రమేష్, బుచ్చి రాములు, గోపాల్ దాసు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో దిశ్వితకు ఉత్తమ ర్యాంకు

నవతెలంగాణ-తుంగతుర్తి



మంగళవారం విడుదల చేసిన నీట్ ఫలితాల్లో ఎడ్లసాయి దిశ్విత ఉత్తమ ఉత్తమ ర్యాంకు పొందారు. నీట్ పరీక్షలో సాయి దిశ్వితకు 720 మార్కులకు 657 మార్కులు వచ్చాయి. ఆలిండియా స్థాయిలో 23,303వ ర్యాంకు, కేటగిరిలో 491వ ర్యాంకు సాధించి ప్రతిభ చూపారు. సాయి దిశ్విత ప్రాథమిక విద్యను హుజూర్నగర్‌లో ఉన్నత విద్యను సూర్యాపేట జయ స్కూల్లో ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ హైదరాబాదులో పూర్తి చేశారు. జాతీయస్థాయిలో 98.97 పర్సంటైల్‌తో ఉత్తమ ప్రతిభ కనపరిచిన సాయి దీక్షితను బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు. సాయి దిశ్విత తల్లిదండ్రులు ఎడ్ల గోపయ్య, శారద ఇద్దరు తుంగతుర్తి మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన సాయి దిశ్విత మాట్లాడుతూ ఏరోజు సిలబస్ ఆరోజే పూర్తి చేసి పరీక్షలకు అందుబాటులో ఉన్న సమయాన్ని సరిగ్గా సద్వినియోగం చేసుకోవడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. స్నేహితులతో కలిసి గ్రూప్ స్టడీ చేసి మాక్ టెస్టులు రాయడం వల్ల మాలో మాకు పోటీ ఉండేదని గ్రూప్ స్టడీ ఎంతో సహకరించిందని తెలిపారు. ప్రశ్నను చదవడం అర్థం చేసుకోవడంలో పొరపాటు చేయొద్దని సూచించారు. తన తల్లిదండ్రులు ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చి దిద్దుతున్నారని, తాను మాత్రం కార్డియాలజీ పూర్తి చేసి పేద ప్రజలకు సేవ చేయాలని అనుకుంటున్నాను అన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థినికి ఉత్తమ ర్యాంకు..

నీట్ ఫలితాల్లో మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి 512 మార్కులతో జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించింది. శిగ గౌతమి ప్రభుత్వ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుంట రమేష్ ఉపాధ్యాయ బృందం యాకమల్లు, కరియప్ప, మానసవీణ, కరుణాకర్, రాజేందర్, గౌతమికి అభినందనలు తెలిపారు.

నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ

నవతెలంగాణ-తుంగతుర్తి

లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఊహించని మెజార్టీ వచ్చింది. మెజారిటీ వస్తుందనుకున్నప్పటికి ఇంత భారీ మెజారిటీ వస్తుందని ఎవరూ ఊహించలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలుకు 1,29,535 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థికి 78,441 ఓట్లు, బీజేపీ అభ్యర్థికి 4,412 ఓట్లు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ 51,094 దీనికి భిన్నంగా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓట్లు గణనీయంగా పెరిగాయి. నియోజకవర్గంలో బీజేపీకి 32,964 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థికి 39,678 ఓట్లు వచ్చాయి. కాగా కాంగ్రెస్ అభ్యర్థికి 1,03,087 ఓట్లు వచ్చాయి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెజార్టీ 63,409గా నమోదైంది.



గ్రీన్ క్లబ్ ట్రస్ట్‌కు గ్రీన్ ఛాంపియన్ అవార్డు

నవతెలంగాణ-సూర్యాపేట

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన, నీటి వనరుల సంరక్షణపై విద్యార్థులను సమాజంలోని ప్రజలను చైతన్యవంత పరుస్తున్నందుకు గాను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేటకు చెందిన గ్రీన్ క్లబ్ ట్రస్ట్ గ్రీన్ ఛాంపియన్ 2024 అవార్డును పొందింది. బుధవారం హైదరాబాదులోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయ ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు ను గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ ముప్పారపు నరేందర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్‌లు తీసుకోవడం జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా మీలా జయదేవ్, జెఎన్టియు యూనివర్సిటీ ప్రొఫెసర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డిమందు సీజ్

- జిల్లా టాస్క్ ఫోర్స్, తిరుమలగిరి, అర్వపల్లి పోలీసుల అధ్వర్యంలో తనిఖీలు
- నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్ : ఎస్పీ రాహుల్ హెగ్డే



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా టాస్క్ ఫోర్స్, తిరుమలగిరి, అర్వపల్లి పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విస్తృత తనిఖీల్లో నకిలీ విత్తనాలు, ప్రభుత్వం నిషేధించిన గడ్డిమందు పట్టుబడ్డాయి. తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 52 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, 300 లీటర్ల నిషేధిత గడ్డి మందు స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. దీనిపై జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తిరుమలగిరి పట్టణానికి చెందిన సంకేపల్లి సోమిరెడ్డి, ఈదుల పర్రె తండకు చెందిన గుగులోత్ ప్రేమ్ కుమర్‌లు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రలలో భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తు అక్రమార్జనకు పాల్పడుతున్నారు.. పరారీలో ఉన్న నాగ మల్లేశ్వర్‌రావు గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి నుండి తిరుమలగిరికి చెందిన అనంత రెడ్డి నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి సోమిరెడ్డి, ప్రేములకు అమ్మగా వారు ఆ విత్తనాలను అధిక ధరలకు రైతులకు అమ్ముతూ లబ్ధి పొందుతున్నారు. ఈ క్రమంలో వారు నకిలీ విత్తనాలు అమ్మడం కోసం తీసుకెళు తుండగా సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో వారు చేసిన నేరాన్ని ఒప్పుకోవడంతో వారిని అరెస్టు చేశారు. వారి నుండి సుమారు లక్ష 25 వేల విలువైన 52 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, మూడు లక్షల యాబై వేల రూపాయల విలువగల 300 లీటర్ల నిషేధిత గడ్డి మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా ఈ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని, నలుగురు పరారీలో ఉన్నారని ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింటే తక్షణమే 8712686026 వాట్సప్ నంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని ఎస్పీ పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు సీజ్ చేసిన కేసులో బాగా పని చేసిన పోలీసు అధికారులను సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో సూర్యాపేట డీఎస్పీ రవి, నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి, తిరుమలగిరి, అర్వపల్లి ఎస్సైలు సత్యనారాయణ, యాకూబ్, సిబ్బంది పాల్గొన్నారు.



రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందించాలి

- ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకి వినతి

నవతెలంగాణ-అర్వపల్లి

రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై ప్రభుత్వం అందించాలని, జూన్ నెలలోపే రైతులకు రుణమాఫీ చేయాలని రైతాంగానికి ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ మాటలాడతూ యంత్ర పరికరాలను 50 శాతం సబ్సిడీ పైన అట్లాగే దళిత, గిరిజన చిన్న సన్నకారు రైతాంగానికి ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలన్నారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీని చేసి నూతన రుణాలను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకం అందరికీ ఇవ్వాలని దాని ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పకృతి విలయతాండవం వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, పోలేబోయిన పెద్ద లింగయ్య, వడకల భయన్న, పలేర్ల సోమన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు పర్యావరణం మూలాధారం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సమస్త జీవకోటి మరనుగడకు మరియు మానవ మనుగడకు పర్యావరణం మూలాధారమని సీనియర్ సివిల్ జడ్జి జట్ట శ్యాం కుమార్ అన్నారు. బుధవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్టు ప్రాంగణంలో జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా కృషి చేయాలన్నారు. పర్యావరణం పరిరక్షించకపోతే భవిష్యత్తులో మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లుతుందన్నారు అధిక వేడి అధిక వర్షాలు వంటి వాటితో అపార నష్టం వాటిలే అవకాశం ఉందని పర్యావరణ శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారన్నారు. ప్రతి పౌరుడు ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి పెంచాలన్నారు. దీనివలన మంచి ఫలితాలు వస్తాయన్నారు. జూనియర్ సివిల్ జడ్జ్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొంతమంది స్వార్థంతో అడవులను నరికి వేయడం వల్ల చెరువులను కుంటలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేయడం వంటివి చేస్తున్నారన్నారు. దీనివల్ల పర్యావరణానికి విఘాతం కలిగి దుష్పరిణామాలు



హుజూర్‌నగర్..

సంభవిస్తున్నాయన్నారు. ఇటువంటి చర్యలను నియంత్రించాల్సిన అవసరం పౌరులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు ఎమ్మెస్ రాఘవరావు గోపీనాథ్ జుట్టుకొండ సత్యనారాయణ దాసరి మోహన్ మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది శ్యాం కుమార్ సుశీల పారా లీగల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి:

ప్రపంచం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్రతీ సంవత్సరం మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు వాడకూడదని సూచించారు. మానవ జీవికి, జంతు జీవులకు చెట్లు ఎంతో



తిరుమలగిరి..

ఉపయోగకరమని, మానవ మనుగడకు మూలాధారమైన చెట్లను కాపాడుకోవాలని కోరారు. పక్షులకు, జంతు జీవులకు జీవనాధారమైన చెట్లను పెంచాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఎచ్ఓ మాలోతు బిచ్చునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల:

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల నేరేడుచర్లలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, గాలి నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. మొక్కలు నాటుట ద్వారా పచ్చదనం పెరిగి వాతావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా అధిక వర్షాలు మరియు మానవాళి మనుగడకు అనుకూలంగా ఉంటుందని



నేరేడుచర్లలో..

తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు కంది బండ శ్రీనివాస్ క్లబ్ ఉపాధ్యక్షులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి క్లబ్ సభ్యులు ఎస్ కే యూసుఫ్, ఎం వెంకట్ రెడ్డి, రాచకొండ విజయలక్ష్మి, కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత అంగన్వాడి సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యాపేట:

పర్యావరణాన్ని పరిరక్షిస్తే వాతావరణ సమతుల్యత జరిగి ప్రాణకోటి ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా కోర్టు న్యాయమూర్తి మారంపూడి శ్యాంశ్రీ, లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ పి శ్రీవాణి, ప్రిన్సిపల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సురేష్, అదనపు ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ జె ప్రశాంతి లు అన్నారు. డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా కోర్టులో నిర్వహించిన



సూర్యాపేటలో..

ఎన్విరాన్మెంట్ అవేర్నెస్ ప్రోగ్రాంలో వారు మాట్లాడారు. వృక్షో రక్షితి రక్షితః అనే సిద్ధాంతం ప్రకారం మొక్కలను పెంచి ప్రకృతిని కాపాడాలని సూచించారు. అనంతరం కోర్టుల విశ్రాంత భవన ప్రాంగణంలో జడ్జిలు, బార్‌సోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ న్యాయవాదులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి డపుకు మల్లయ్య, జె. చంద్ర మౌళి, జిల్లా కోర్టుల పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కొంపెల్లి లింగయ్య యాదవ్, నాతి సవేందర్, కాకి రామ్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వసంత సత్యనారాయణ పిళ్ళయ్ యాదవ్, సీనియర్ న్యాయవాదులు జె. శశిధర్, గొండ్రాల అశోక్, మారపాక వెంకన్న, భాగాల నరసింహ, గాదే రమాదేవి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ బట్టిపల్లి ప్రవీణ్, పెండెం వాణి, ప్రియదర్శిని, లీగల్ సర్వీస్ అథారిటీ సూపరింటెండెంట్ కే పద్మజ, సిబ్బంది భాషా నాయక్, ముని, రాధా, రాంబాబు, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలకు సన్మానం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డిలను బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు సహకరించిన నాయకులకు, ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ గెలుపు కోసం అనునిత్యం కష్టపడ్డ



మునుగోడు ఎమ్మెల్యే రాజ గోపాల్‌రెడ్డిని కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయ కులు కరంతోతు భిక్షపతి నాయక్, కాట్రోత్ సాగర్, జగన్ నాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ర్యాలీ సందర్భంగా మంగళవారం భువనగిరిలో ప్రమాద వశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్త ఉజ్జేర్ అహ్మద్ ను బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాగా హైదరాబాద్ పంజగుట్టలోని నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్నారు. స్పెషల్ కేర్ తీసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.





మంత్రిని కలిసిన భువనగిరి ఎంపీ చామల

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినీమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో బుధవారం భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికలలో ఘన విజయం సాధించి ఎంపీగా గెలుపొందిన చామల కిరణ్ కుమార్‌రెడ్డిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, పార్టీలకతీతంగా అందరి సహకారంతో ముందుకెళ్లనున్నట్టు తెలిపారు. తనమీద నమ్మకంతో కాంగ్రెస్ గుర్తు చేయి గుర్తుకు ఓటు వేసి, భువనగిరి ఎంపీగా గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఈటల రాజేందర్‌ను కలిసిన భువనగిరి శ్రీనివాస్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటలరాజేందర్‌ను తెలంగాణ వాదుల ఐక్యవేదిక రాష్ట్ర భువనగిరి శ్రీనివాస్ నేత బుధవారం మర్యాదపూర్వకంగా ఆయన్ను కలిసి, సన్మానించారు. ఎంపీగా గెలుపొందడం పట్ల ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈటలతో పాటుగా ఈటల జమున, ఈటల భద్రన్నను సైతం కలిశారు. ఈ కార్యక్రమంలో దిడ్డికాడి వెంకటేష్, దిడ్డికాడి నర్సింగ్‌రావు, పవన్‌రాజ్, శ్రేయంక్‌రాజ్, వరుణ్‌రాజ్ ఉన్నారు.

మాసశివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకం

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రమైన రాజాపేటలోని శ్రీ రామకృష్ణసాయి మందిరంలో బుధవారం పరమశివుడికి రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర వైశాఖ బ! చతుర్దశి మాసశివరాత్రి సందర్భంగా శ్రీ రామకృష్ణసాయి మందిరం భజనమందిరంలో సాయంత్రం 6 గంటలకు రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, ఫలరసాభిషేక ములు విశేష అభిషేకాలను ఆలయ అర్చకస్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్‌శర్మ నిర్వహించారు. గౌటె లక్ష్మణ్ పద్మ, రంగనర్సింహులు భాగ్య, నాళ్ల శేఖర్ పద్మ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. భక్త మహాశయులు సంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి అభిషేకములో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు తీసుకుని భోళాశంకరుని కృపకు పాత్రులయ్యారు. పూజ నిర్వహణ ప్రసాదం దాత రంగనరసింహులు భాగ్య దంపతులు అందజేశారు. భక్తులు అధికసంఖ్యలో అభిషేక పూజలో పాల్గొన్నారు.



చామల గెలుపుతో సంబురాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుతో ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం రాత్రి కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబురాలు నిర్వహించారు. కొలనుపాక, శారాజీపేట, గుండ్లగూడెం, బహదూర్‌పేట, టంగుటూరు, గొలనుకొండ, తూర్పుగూడెం, మదనపల్లి, కొల్లూరు, మంతపూరి గ్రామాల్లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో సంబరాలు అంబరాన్నంటాయి.



అడ్వకేట్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ బార్ అసోసియేషన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్దన్ తెలిపారు. బుధవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయన్ను శాలువాలతో సన్మానించారు. అనంతరం జనార్దన్ మాట్లాడుతూ జూనియర్ అడ్వకేట్లకు ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహకారంకోసం పోరాడుతానని తెలిపారు. ప్రభుత్వం నుండి రావాల్సిన అడ్వకేట్స్ వెల్ఫేర్ స్కీమ్‌ల మీద కృషిచేస్తానన్నారు. నూతనంగా వచ్చిన న్యాయ చట్టాల పుస్తకాలను అడ్వకేట్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాపోలు వేణు, సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, లేడీ రిప్రజెంటేటీవ్ అల్లి స్వాతి, న్యాయవాదులు బాల్యం వెంకటాచలం, భిక్షపతి, వాకిటి నర్సింహారెడ్డి, బడుగు శ్రీకాంత్, ఎమ్‌డి. ఖయ్యూమ్ పాషా, జంగయ్య, శ్రీశైలం, రాఘవేంద్ర, జ్యోతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- **కలెక్టర్ హనుమంత్ కే.జెండగే**

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

నేటి నుండి ఈనెల 19వరకు నిర్వహించనున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే బుధవారం ఒక ప్రకటనలో అధికారులను ఆదేశించారు. గురువారం 6 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమంలో మండల స్థాయి, గ్రామ స్థాయి కమిటీలు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, రైట్ టూ ఎడ్యుకేషన్ విద్యా హక్కులో భాగంగా 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా బడికి వెళ్లాలని అన్నారు. అందుకోసం గ్రామాలలో, హ్యాబిటేషన్లలో పిల్లలను గుర్తించాలని, దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న వసతులను, పథకాలను, నాణ్యమైన విద్యపై తల్లిదండ్రులకు, కమ్యూనిటీ పెద్దలకు వివరించాలన్నారు. అంగన్వాడీలలో బడికి వెళ్లే పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, బడిపిల్లల తక్కువ నమోదు ఉన్న పాఠశాలలను గుర్తించి తల్లిదండ్రులు, కమ్యూనిటీ పెద్దల సహకారంతో ప్రభుత్వ బడులలో చేర్పించాలని, మధ్యలో బడి మానేసిన పిల్లలను గమనించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో కలిసి అర్హత కలిగిన తరగతులలో వారిని తిరిగి చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా అందచేసే డ్రెస్సులు, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనాలు, డిజిటలైజేషన్ తరగతులపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల 6 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమం కోసం మండల, గ్రామ స్థాయి కమిటీలు క్షేత్రస్థాయి కార్యాచరణతో విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అశా, అంగన్వాడీ, స్వయంసహాయక మహిళా సమాఖ్యల సమన్వయంతో ఇంటింటి ప్రచారంతో 6 నుండి 11 వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ప్రతిరోజూ విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని, 6 వతేదీన గ్రామ స్థాయి డ్రైవ్ చేపట్టి స్వయం సహాయక సంఘాలు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఓల్డ్ స్టూడెంట్స్తో ప్రమాణాలు, ర్యాలీలు నిర్వహించాలని, 7 వ తేదీన ప్రతి ఇంటికి వెళ్లి పాఠశాలకు వెళ్లే విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూళ్లకు వెళ్లే విద్యార్థుల వివరాలను ఏలేజి ఎడ్యుకేషన్ రిజిష్టర్‌లో నమోదు చేయాలని, 8వ తేదీ నుండి 10 వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందించే వసతుల పట్ల అవగాహన కలిగించి నమోదు చేయించాలని, 11 న గ్రామ సభల ఏర్పాటు చేయాలని అన్నారు. ఈనెల 12 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. 12 న విద్యార్థులకు స్వాగత దినోత్సం ఏర్పాటు చేసి పాఠశాలలను అందంగా పండుగ వాతావరణంలో అలంకరించాలని, రంగోలి తదితర ఉత్సాహ కార్యక్రమాలు రూపొందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన వసతులను వివరించాలని, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, కమ్యూనిటీ వారితో పేరెంట్ టీచర్ మోటింగ్లు ఏర్పాటు చేయాలని, చేపట్టిన పనులను ప్రారంభించాలని, టెక్ట్ బుక్స్, డ్రెస్సులను విద్యార్థులకు అందచేయాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో మంచి ప్రతిభ కనబరచిన, మంచి హాజరు కలిగిన విద్యార్థులను మెచ్చుకోవడంతోపాటు అందుకు ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను సన్మానించాలని తెలిపారు. 13 న తరగతి వారిగా విద్యార్థులు తయారు చేసిన విద్యా ప్రమాణాలకు సంబంధించి పోస్టర్లను, ఛార్ట్స్ ప్రదర్శించి తరగతి గదులను డెకరేట్ చేయాలని తెలిపారు. 14 న సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఏర్పాటు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సభ్యులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, కమ్యూనిటీ పెద్దలను భాగస్వామ్యం చేయాలని, పండుగ వాతావరణంలో నిర్వహించాలని తెలిపారు. ఉన్నత పాఠశాలలకు సంబంధించి విద్య యొక్క ప్రాముఖ్యత, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలపై సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థినీ విద్యార్థులతో ప్రదర్శించాలని, 15 తేదీన సహిత విద్య, బాలికల విద్యా దినోత్సవం జరుపుకోవాలని, బడి బాట కార్యక్రమంలో గుర్తించిన ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను భవితకేంద్రాలలో, పాఠశాలల్లో చేర్పించాలని, ఈ కేటగిరిలో వారిని వంద శాతం నమోదు చేయాలని తెలిపారు. గ్రామాలలో, ఆవాసాలలో ఎటువంటి బాల కార్మికులు లేకుండా చూడాలని, గుర్తించిన వారందర్ని పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 18 వ తేదీన డిజిటల్ తరగతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తరగతి వారీగా విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని, మొక్కలు పెంచే బాధ్యతను వారికే అప్పగించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టిన విషయాన్ని ఇంటింటా చదువుల పంట అనే యాప్ గురించి తలిదండ్రులకు తెలియచెప్పాలన్నారు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో పాఠ్య పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ఉపాధ్యాయులకు ఇంగ్లీషు బోధనలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు తెలియచెప్పాలన్నారు. 19న క్రీడా దినోత్సవం ఏర్పాటు చేసి విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ తదితర ఆటల పోటీలు నిర్వహించాలని, బడిబాట కార్యక్రమాల లక్ష్యం ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచడమేనని, వారికి నాణ్యమైన విద్య అందించడమేనని, అందుకోసం సంబంధిత శాఖలు కృషి చేయాలని, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల సిబ్బంది ద్వారా పాఠశాలల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, బడుల ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.



లైసెన్సు ఉన్న డీలర్ దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలి

- **స్క్వాడ్ టీం, ఏడీఏబీ వెంకటేశ్వర్‌రావు**
- **విత్తన దుకాణాలు, ప్రాసెసింగ్ యూనిట్ తనిఖీ**

నవతెలంగాణ-రామన్నపేట

నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దని లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని స్క్వాడ్ టీం, ఏడీఏబీ వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ అండ్ విత్తనాల షాపులను, విత్తన ప్రాసెసింగ్ యూనిట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్సులు కలిగి ఉన్నారా అనుమతి ఉన్న విత్తనాలనే విక్రయిస్తున్నారా అనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విత్తనాల ప్యాకెట్‌ను రైతులు బాగా పరిశీలించాలని, కొనుగోలు చేసిన ప్రతి విత్తన ప్యాకెట్‌కు రశీదును తప్పనిసరిగా తీసుకొని పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని తెలిపారు. ప్రాసెసింగ్ యూనిట్‌లో విత్తనాల ప్యాకెట్‌పై లేబుల్ వివరాలు సరిగ్గా లేనందున రూ.8,01,134 విలువ గలిగిన విత్తనాలను అమ్మకం చేయకుండా నిలుపుదల చేశామని తెలిపారు. దుకాణదారులు తప్పనిసరిగా విత్తనాల వివరాలను రైతులందరికీ కనిపించేలా బోర్డు ఏర్పాటు చేయాలని దానిపై అన్ని వివరాలు నమోదు చేయాలన్నారు. అనుమతి ఉన్న విత్తన ప్రాసెసింగ్ యూనిట్ నుండే స్టాక్ తెప్పించుకోవాలని సూచించారు. విత్తనాల విషయంలో ఏదైనా అనుమానం ఉన్న పక్షంలో స్థానిక వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని, వెంటనే వారు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల వ్యవసాయఅధికారి స్వప్న, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, యాదాద్రి భువనగిరి, భువనగిరి బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రిభువనగిరి ఎ జయరాజు, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వి. మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్‌రావు, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి జి. కవిత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి బి. హరినాథ్, కె కృష్ణ, సీనియర్ న్యాయవాదులు మొక్కలు నాటారు. ప్రకృతి సంరక్షణ నినాదాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు మాట్లాడుతూ ప్రకృతిని రక్షించడం, రేపటి తరానికి ప్రకృతివనరులను అందచేయడం మన బాధ్యత అని తెలిపారు. కాస్మిక్ కిరణాలు జీవ జాతి మీద తీవ్ర ప్రభావం చూపుతుందని, ఓజోన్ పొరను రక్షించుకోవాలంటే కాలుష్యరహిత సమాజం ఏర్పాటు కావాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని, వ్యర్థ ఘన పదార్థాల నియంత్రణకై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారిచ్చిన ఆదేశాలను తప్పక పాటించాలన్నారు. ఆదేశాల ప్రకారం ప్రతి జిల్లాలో కమిటీ ఉంటుందన్నారు. ఈ కమిటీలో జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి సభ్యులుగా ఉంటారని తెలిపారు. గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు, సూచనలపై అవగాహనా కార్యక్రమాలు మున్సిపాలిటీ, కాలుష్య నియంత్రణ శాఖ, జిల్లా పరిపాలన శాఖతో సమన్వయం చేస్తూ భవిష్యత్‌లో న్యాయసేవ సంస్థ ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యాక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



తాటిచెట్టు పై నుండి కింద పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని రెడ్లరేపాకకు చెందిన జువ్వగాని కిష్టయ్య వృత్తి రీత్యా గీతా కార్మికుడు. రోజు మాదిరిగా బుధవారం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు పై నుంచి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన గ్రామస్తులు గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో భువనగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితునికి ప్రభుత్వపరంగా రావాల్సిన ఆర్థికసాయం అందజేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు, రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి ఆంజనేయులు, పలుసం స్వామి, జువ్వగాని స్వామి ప్రభుత్వ అధికారులను కోరారు.

బావుల వద్ద కరెంటు వైర్లను ఎత్తుకెళ్లిన దొంగలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం నేలపట్ల గ్రామాలలో రైతుల వ్యవసాయ బావుల వద్ద కరెంటు స్టార్టర్ల నుండి కరెంటు వైర్లను కత్తిరించి దొంగలించిన ఘటన మంగళవారం జరిగిందని రైతులు తెలిపారు. బుధవారం ఉదయం రైతులు వ్యవసాయ బాబుల వద్ద పోగానే స్టార్టర్ డబ్బాలు పగిలి ఉన్నాయి. కరెంటు వైర్లు కత్తిరించి చిందరవందరంగా పడి ఉన్నాయి. దీన్ని గమనించిన రైతులు ఎవరో దొంగలు వైర్లను కత్తిరించి తీసుకుపోయి ఉంటారని రైతులు లబోదిబోమంటున్నారు.



మొక్కలు నాటిన అదనపు జిల్లా జడ్జి వేణు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్టు భవనాల సముదాయ ఆవరణలో మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ జి.వేణు మొక్కలను నాటారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటిన పెంచేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వాటిని రక్షించి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బి.సుజయ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.స్వర్ణలత, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. అపూర్వ రవళి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామకృష్ణారెడ్డి, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-భువనగిరి



రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలైన సంఘటన భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరిలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. పెద్దకందుకూరు నుండి భువనగిరి వైపు వస్తున్న ఆటోను పాలవ్యాను వేరొక వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఢీకొట్టింది.దీంతో ఆటోలో ప్రయాణి స్తున్న నర్సింహ, ప్రమీల, నవ్య, మున్నాలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ప్రభుత్వాస్పత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.

నవ్వి పో'తారు'

ఏడాది గడిచింది.. విస్తరణ ఆగింది
నిర్లక్ష్యాన్ని పట్టించుకునే వారేరీ ?
రోడ్డుపైనే నిర్మాణాలు..
ప్రమాదకరంగా అనుసంధాన రహదారులు

జాతీయ రహదారి పాతరోడ్డు (నార్కట్ పల్లి పట్టణ) విస్తరణ జరుగుతోంది. నార్కట్‌పల్లి పట్టణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని.. విద్యుద్దీపాల కాంతులతో ప్రకాశిస్తూ హైదరాబాద్ రోడ్డు బైపాస్ నుంచి కామినేని వరకు వెలిగిపోతుందని ఆశించిన పట్టణ ప్రజలకు.. విస్తరణ పనులు, అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కొత్త చిక్కుల్ని తెచ్చిపెట్టింది. గతేడాది ఏప్రిల్ 20న అప్పటి శాసనసభ్యులు జన్మదినం సందర్భంగా రూ.16 కోట్ల అంచనా వ్యయంతో పనులకు శంకుస్థాపన చేసి మే 28న పనులు ప్రారంభించారు. ఏడాది గడిచిపోయినా.. ఎక్కడి పనులు అక్కడే వదిలేసి కాంట్రాక్టు చేతులెత్తేసారని గుసగుసలు వినబడుతున్నాయి. ఏడాదిగా నత్తకు నడక నేర్పినట్టుగా రోడ్డు విస్తరణ పనులు సాగాయి. రోడ్డుపై ఒకచోట డివైడర్ పునాదులు మరోచోట గుంతలు తీసి వదిలేయడం. రోడ్డుకు ఒకవైపు మురికి కాలువ నిర్మాణం మరోవైపు అసలు దాని ఊసే ఎత్తని తీరు, విద్యుత్ స్తంభాల మార్పు అధికారులు మరిచిపోయారు.

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పాత జాతీయ రహదారి-9నార్కట్‌పల్లి పట్టణంలోని రోడ్డువిస్తరణకోసం రూ.22 కోట్లలకు ప్రతిపాదనలు పంపారు. రూ.16కోట్లతో నిర్మాణ పనులు మంజూరై గత ఏడాది ఏప్రిల్ 20న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. మే 28న పనులు ప్రారంభించారు. పాత జాతీయరహదారి విస్తరణ పనులు ఇంజనీర్ల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ కక్కుర్తితో విస్తరణ కాస్త విధ్వంసంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పాత కట్టడాలు, చెట్లను తొలగించడం. రోడ్డు విస్తరణ కావాల్సిన 50 ఫీట్ల దూరాన్ని మార్కింగ్ చేసుకోవడం వంటివి చేసుకొని విద్యుత్ స్తంభాలు తొలగించి వాటి స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా అవేవీ పట్టనట్టుగా రోడ్డుకు మధ్యలో వదిలేశారు. రోడ్డునిర్మాణ పనులు శాస్త్రీయంగా లేవని, రోడ్డు నిర్మాణం జరుగుతున్న క్రమంలో 50 ఫీట్లదూరంలో ఉన్న షాపులలో వర్షపు నీరు చేరుతుందని వ్యాపారస్తులు లబోదిబోమంటున్నారు. తారు రోడ్డు పనులు చూసి ఈ రహదారి వెంట వచ్చి పోయే ప్రయాణికులు నవ్విపోతున్నారు. విస్తరణ పనులు సాగుతూనే ఉంటాయి.. ఎప్పుడు పూర్తి అవుతాయి ? అనే సందేహం ప్రతి ఒక్కరిలో కలుగుతోంది.

ఏడాది గడిచింది.. విస్తరణ ఆగింది

గత సంవత్సరం మే 28న ప్రారంభమైన పనులు సంవత్సరం గడిచిపోయినప్పటికీ పూర్తిస్థాయిలో పనులు చేయకపోగా సగం మధ్యలోనే వదిలేశారు. బస్టాండ్ సమీపం నుంచి స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం వరకు డివైడర్ కోసం మధ్యలో గుంతలు తీసి వదిలేశారు. బస్టాండు ఒకవైపు మురుగు కాలువ నిర్మాణం చేపట్టి, మరోవైపు కాలువ నిర్మాణం చేపట్టకుండానే వదిలేశారు. డివైడర్ నుంచి ఇరువైపులా తారు రోడ్డు వేయాల్సిన ఉండగా. సగం రోడ్డుని వేసి వదిలేశారు. 50 ఫీట్ల వరకు రోడ్డుపై ఉన్న నిర్మాణాలను తొలగించి మురుగు కాలువ నిర్మాణం చేపడితే విస్తరణలో కోల్పోయిన ఇండ్లను పునర్మించుకునేందుకు యజమానులు ఎదురుచూస్తున్నారు. నల్గొండ చౌరస్తా వద్ద సగం కాలువ నిర్మాణం చేసి వదిలేశారు. దీంతో వర్షపు నీరు అక్కడున్న వ్యాపార సంస్థల్లో చేరుతుంది. దీనికి తోడు మురికి కాలువల నీరుతో నిత్యం ఇబ్బంది పడుతున్నామని వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





రోడ్డుపైనే నిర్మాణాలు.. మారని పంచాయతీ అధికారుల తీరు !

రహదారి విస్తరణ పనులు రోడ్డు మధ్యలో నుంచి ఇరువైపులా 50 ఫీట్ల లోపు విస్తరణ చేసేందుకు ప్రణాళిక రూపొందించిన రోడ్లు భవనాల శాఖ అధికారులు మార్కింగ్ చేసిన వరకు సంపూర్ణంగా



రోడ్డు విస్తరణ చేయకపోవడంతో ఆక్రమణదారులు రోడ్డుపైనే తిష్ట వేసి వ్యాపారాలు సాగిస్తున్నారు. ఇదిలా ఉంటే 50 ఫీట్లకు ముందే శాశ్వత నిర్మాణాలు కూడా చేస్తున్నారు. 50 ఫీట్ల వరకు మార్కింగ్ చేసి కాలువ నిర్మాణం చేపట్టిన స్లాబ్ పై నుంచే రోడ్డుపై వరకు మెట్ల నిర్మాణం, రోడ్డుపై వరకు ముందు భాగంలో రేకులు వేయడం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే మురుగు కాలువ నిర్మాణం ఒకచోట 50 ఫీట్లకు మరోచోట 40 ఫీట్లకు మరోచోట 42 ఫీట్లకు ఇలా. వ్యాపారస్తులు దగ్గర కాసులకు కక్కుర్తి పడి నిర్మాణాలు చేపట్టారు. దీంతో మమ్మల్ని అడిగేవారెవరు ? ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు తయారైంది. రోడ్డుపైన నిర్మాణాలు చేపట్టి వారికి నోటీసులు ఇచ్చి అడ్డుకోవాల్సిన స్థానిక గ్రామపంచాయతీ అధికారులు రోడ్డుపై నిర్మాణాలు చేస్తున్నారా? అయితే ఏంటి? ఏం చేద్దాం మరి అనే తరహాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. విస్తరణ చేపట్టినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపైనని వ్యాపార సముదాయాలు, రోడ్ల పైన నిర్మాణాలు చేపట్టడంతో రహదారి ఇరుకుగా మారి నిత్యం వాహనాలకు ఇబ్బంది కలుగుతుంది.

ప్రమాదకరంగా అనుసంధాన రహదారులు

పట్టణంలో రహదారిని విస్తరించే క్రమంలో నార్కట్ పల్లి ‑అద్దంకి రహదారి, నార్కట్ పల్లి,మోత్కూర్ రహదారు లకు అనుసంధానంగా విస్తరణ చేయాల్సి ఉంది. రహదారి నిర్మాణం చేపట్టడం వల్ల రహదారి పాత రోడ్డు కంటే ఎత్తు అయింది. దీంతో నార్కట్ పల్లి ‑అద్దంకి రహదారి,నార్కట్ పల్లి ‑మోత్కూర్ రహదారి జారుడుబండలగా మారిపోయింది. అనుసంధానంగా చేయాల్సిన పనులను అధికారులు పట్టించుకోకపవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. నిర్మాణం చేసిన రోడ్డు ఎత్తుగా అనుసంధానం ఉన్న రోడ్లు కిందికి ఉండడంతో భారీ వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. భారీ లోడుతో వచ్చే వాహనాలు రహదారి ఎత్తుగా ఉండడంతో వాహనాల్లో ఉన్న సరుకులు కింద పడిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి.

కాంట్రాక్టుకు నోటీసులు

రహదారి విస్తరణ నాణ్యతగా శాస్త్రీయంగా, వేగవంతంగా పూర్తి చేయాలని గత రెండు నెలల క్రితం సంబంధిత కాంట్రాక్టర్ కు ఆర్అండ్‌బి అధికారులు నోటీసులు జారీ చేశారు.

అయినా కాంట్రాక్టర్ పనితీరులో మార్పు రాలేదు.

దుర్వాసన తట్టుకోలేకపోతున్నాం

బైక్ మెకానిక్ బైరోజు యాదగిరి చారి

రహదారి నిర్మాణం సాంకేతికంగా చేపట్టకపోవడంతో వర్షపు నీరు తమ షాపుల్లోకి చేరడంతో పాటు నిత్యం గ్రామంలోని మురికి కల ద్వారా వచ్చే నీరు షాపు ఎదురుగా నిర్మాణం చేపట్టకపోవడంతో నిత్యం దుర్వాసనతో దోమలతో ఇబ్బంది పడుతూ అనారోగ్యానికి గురవుతున్నామని బైక్ మెకానిక్ బై రోజు యాదగిరి చారి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్పందించని ఇంజనీరింగ్ అధికారులు

రోడ్డు విస్తరణ పనులు నిలిచి పోవడంతో., ఇష్టంవచ్చినట్టుగా అస్తవ్యస్తం చేస్తూనిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పనితీరుపై ఆర్ అండ్ బి, సహాయ ఇంజనీర్ సంతోష్ లకు నవతెలంగాణ వివరణ కోసం ఫోన్లో సంప్రదించగా స్పందించలేదు.

సీపీఐ(ఎం)ను ఆదరించి ఓట్లేసిన వారందరికీ ధన్యవాదాలు

నవతెలంగాణ-గుండాల



భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం)ను ఆదరించి స్వచ్ఛందంగా ఓట్లేసిన ప్రజలకు,శ్రమించిన కార్యకర్తలకు,సహకరించిన మీడియా ప్రతినిధులకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా దేశంలో బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాదం,దళితులు,మహిళలపై దాడులు,మేధావులపై నిర్బంధం, అప్రజాస్వామిక పరిపాలన,ప్రతి నిత్యం పెరుగుతున్న చమురు,గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో పాటు ఆ పార్టీ వైఖర్ని సీపీఐ(ఎం) పార్టీ ప్రజల పక్షాన నిర్వహించిన పోరాటాలను ప్రజలకు వివరించామని తెలిపారు.గెలుపోటములతో పని లేకుండా భవిష్యత్ కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు.ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పెండింగులో ఉన్న బీబీనగర్ ఏయిమ్స్ వైద్యశాల,మూసీ శుద్ధీకరణ,రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని,ఆధునీకరణ, జాతీయ రహదారుల అభివృద్ధి పనులతో పాటు జిల్లా కేంద్రంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను రాబట్టాలని విజ్ఞప్తి చేశారు.

దివీస్‌లో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలోని దివీస్ పరిశ్రమలో కార్మికులు, ఉద్యోగులు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా భూ పునరుద్ధరణ, కరువును తట్టుకోవడం కోసం అవగాహనపై ర్యాలీ, మొబైల్ ఎగ్జిబిషన్‌ను కంపెనీ ఆవరణలో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై మరింత సమాచారాన్ని ఉద్యోగులందరికి తెలియపర్చడం కోసం పర్యావరణ అవగాహన ఎగ్జిబిషన్ సెంటర్‌లో దృశ్య-శ్రావణ కార్యక్రమాన్ని నూతనంగా ప్రారంభించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ విభాగం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డీవీ.రాఘవేంద్రరావు మాట్లాడారు. పర్యావరణ జీవన విధానంలో భాగంగా సంప్రదాయ పద్ధతులను అవలంభించడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. సరైన రీ-సైక్లింగ్ పద్ధతులను ఉపయోగించడం ద్వారా 120 మైక్రాన్ సైజ్ కంటే ఎక్కువ సాంద్రతగల ప్లాస్టిక్ వస్తువులను క్రమపద్ధతిలో డిస్పోజల్ చేయవచ్చని తెలిపారు.ప్లాస్టిక్ నిర్మూలన కోసం అవసరమైన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్స్ ఎస్.రామకృష్ణ, పి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్స్ జి.బాలకిశోర్, పెండ్యాల సుధాకర్, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ను కలిసిన కంకణాల శ్రీధర్ రెడ్డి దంపతులు

నవతెలంగాణ-పెద్దవూర



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి చెందిన సాగర్ నియోజకవర్గం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి కంకణాల నివేదితారెడ్డి, శ్రీధర్‌రెడ్డి దంపతులు బుధవారం మర్యాద పూర్వకంగా అధిక మెజార్టీతో గెలిచిన కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిఘణ విజయం సాధించిన సాధించిన సందర్భంగా బండి సంజయ్ కుమార్ నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే

బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్‌దాస్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్‌కి ప్రత్యామ్నాయం బీజేపీనే అని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కూనూరు సంజయ్ దాస్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో సమానంగా బీజేపీ పార్లమెంట్ సీట్లు గెలుపొందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల పాలన పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఈ ఎన్నికలు రెఫరెండం అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణలో అధికారంలోకొచ్చిన అధికార పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఒక్క ప్రజా ప్రతినిధి కూడా పార్టీకి లేకున్నా 59 వేల పైచిలుకు ఓట్లు బీజేపీకి పడ్డాయని.. చిట్యాల మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీకి 3,394 ఓట్లు రాగా, బీజేపీకి 3,497 ఓట్లు వచ్చి 103 ఓట్లు అధిక్యత వచ్చిందన్నారు. స్వచ్ఛందంగా ఓట్లు వేసిన ప్రజలకు సంజయ్ దాస్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకుని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు తన కూతురు వేదశ్రీ తో కలిసి ముశంపల్లి లోని అటవీశాఖ ప్లాంటేషన్ క్షేత్రంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, బీట్ ఆఫీసర్ సౌజన్య, ఎస్. హెచ్.పీ.ఎస్ నాయకులు మెండు అఖిల్ రెడ్డి, అటవీశాఖ సిబ్బంది కిరణ్, రవిచంద్ర, లలిత తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎమ్మెల్యేను కలిసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-బీబీనగర్



భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపులో కీలక పాత్ర వహించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని ఆయన స్వగృహంలో బుధవారం బీబీనగర్ జెడ్పీటీసీ గోలిప్రణీతపింగల్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మొక్కను అందించి పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లానాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, సింగిల్‌విండో వైస్‌చైర్మెన్ గడ్డం బాలకృష్ణ, నారగోని మహేశ్‌గౌడ్, తుపల్లి కొండల్‌రెడ్డి, బద్దం వాసుదేవరెడ్డి, పింగల్ అన్న సేవాదళ్ టీం కాసుల రఘునందన్‌గౌడ్, ఎండీ మోయిన్, తుమ్మలనర్సింహారెడ్డి, కాసుల అజయ్ కుమార్‌గౌడ్, సోమ శివలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

- **జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే ఆరిఫ్**

నవతెలంగాణ-నకిరేకల్

మెరుగైన భవిష్యత్తు కోసం పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే ఆరిఫ్ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ అవగాహన సదస్సు జరిగింది దాన్లో భాగంగా జీవీవి పిఎఫ్ నకిరేకల్ మున్సిపాలిటీ సెషన్స్ కోర్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణంపై జెవివి ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద పర్యావరణ ప్రతినిధులుగా మారాలన్నారు వాస్తవ పరిస్థితులను ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ పర్యావరణ సమస్యలను తగ్గించడంలో ఉపాయాలు ఆలోచించి మెరుగైన భవిష్యత్తు కోసం ఉద్యమంలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ బాలయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజర్ల శంభయ్య, జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్, పర్యావరణ పరిరక్షణ వేదిక బాధ్యులు బి. సుధాకర్, వి. నగేష్, విక్రమ్, ప్యానల్ అడ్వకేట్స్, బార్ అసోసియేషన్ మెంబర్లు సైదులు, డి. సోమయ్య, ప్రకాశ్ రావు, మల్లయ్య, గోవిందరాజులు, శ్రీనివాస్ రెడ్డి, కోర్టు సిబ్బంది, మున్సిపాలిటీ పర్యావరణ ఇంజనీర్ నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతులు లేని ప్రయివేట్ స్కూళ్లను అనుమతించొద్దు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీసభ్యులు బుర్రు అనిల్‌కుమార్

నవతెలంగాణ-గుండాల



మండలకేంద్రంలో అనుమతుల్లేని ప్రయ ివేట్‌స్కూళ్లను అనుమ తించొద్దని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రు అనిల్‌కుమార్ కోరారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా అనేక మండ లకేంద్రాల్లో అనుమ తుల్లేకుండా ప్రయివేట స్కూళ్లను విచ్చలవిడిగా ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్‌లో చెలగాటమా డుతున్నారని తెలిపారు. ఇప్పుడు కొత్తగా గుండాల మండలకేంద్రంలో అనుమతులు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరకు పోయి అడ్మిషన్ల కోసం ఆరాటం చేస్తూ అక్రమంగా అడ్మిషన్లు తీసుకుంటూ మా ఫాథర్ ప్రాన్సిష్ స్కూల్‌కి పర్మిషన్ ఉందని మభ్యపె డుతున్నారని తెలిపారు. విషయాన్ని ఇప్పటికే ఎంఈఓ దృష్టికి తీసుకె ళ్లామన్నారు. గుండాల పాదర్ ప్రాన్సెస్ స్కూల్‌ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు సైదులు, సతీష్,బాబు, నరేష్ పాల్గొన్నారు.

పుస్తకాలను సీజ్ చేశారు .. మరిచారు

పుస్తకాలు సీజ్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణ మానసా కాలనీలో నాలుగు రోజుల క్రితం ప్రభుత్వ నియమ నిభందనలకు వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న చైతన్య స్కూల్‌కు సంబంధించిన దంపుని డీఈఓ ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు సీజ్ చేసి మర్చిపోయిన సంగతిని సామాజిక కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర్ రాజు, చిలుముల కొండలు, దేవులపల్లి కార్తీక్ రాజు, ఉప్పతల్ల మహేష్‌లు మరొకసారి ప్లకార్డులతో గుర్తు చేశారు. ఆ పాఠ్యపుస్తకాలు చైతన్య స్కూల్ వారివి కాకపోతే పేద విద్యార్థులకు ఉచితంగా పంచాలని, సీజ్ చేసిన పుస్తకాలు చైతన్య స్కూల్ వారివే అని నిరూపిస్తే ఈ సంవత్సరం స్కూల్ విద్యార్థులందరికీ ఉచితంగా విద్యని అందిస్తారా స్కూల్ యాజమాన్యానికి చాలెంజ్ చేశారు. విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న చైతన్య స్కూల్‌ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు తమ ఉద్యమం ఆగదని తెలియజేశారు.

మిషన్ గ్రీన్ ఇండియాను ప్రారంభించిన సహస్ర ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజానికి మిషన్ గ్రీన్ ఇండియా కార్యక్రమాన్ని తన సొంత గ్రామమైన పంతంగి గ్రామంలో మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని బుధవారం సహస్ర ఫౌండేషన్‌చైర్మెన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మిషన్ గ్రీన్ ఇండియాను ప్రారంభిస్తున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలందరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నారని,ఈ యొక్క కార్యక్రమాన్ని తెలంగాణ ప్రజలందరూ మిషన్ గ్రీన్‌ఇండియా ఛాలెంజ్‌ను స్వీకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్,మలగ వేణు సహస్ర ఫౌండేషన్ సభ్యులు హెల్త్ డిపార్ట్మెంట్ ఆశావర్కర్లు,సీహెచ్ఓ జ్యోతి పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి మండలంలోని హన్మపూర్ గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం ఏ కృష్ణన్ బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు.ఇంటి పరిశరాలను శుభ్రపరచుకోవడం, తడి,పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం చేయాలని కోరారు.కూలీలతో మాట్లాడుతూ రోజుకు 300 రూపాయలు రావాలంటే కొలతల ప్రకారం పనులు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డం బాలస్వామి, ఏపీఓ శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజమణి, టెక్నికల్ అసిస్టెంట్ సునంద, ఫీల్డ్ అసిస్టెంట్ మెట్టు, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డిని సన్మానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలను బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో పాటు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, జనగాం డీసీసీ అధ్యక్షుడు కొమ్మురు ప్రతాపరెడ్డిలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సన్మానించారు.

భువనగిరిలో వర్షం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరితో పాటు పలు మండలాలలో తేలికపాటి వర్షం కురిసింది. గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.రోహిణి కార్తెలో తేలికపాటి వర్షం కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విత్తనాల అమ్మకం షాపులు రైతులతో కిటకిటలాడుతున్నాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | జూన్ 06, 2024 | www.navatelangana.com

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-మఠంపల్లి

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని యాతవాకిళ్ళలో చోటుచేసుకుంది. బాధితుడు ఉత్వెల్లి వెంకన్న తెలిపిన వివరాలు ప్రకారం.. ఉదయం పని నిమిత్తం భార్యతో కలిసి హుజూర్‌నగర్ వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇల్లు తగలబడి వుందని ఆవేదన వ్యక్తం చేశాడు. దళిత కుటుంబానికి చెందిన వాడాలని తనకు ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరి చేసి ఆదుకోవాలని కోరారు.

విద్యుద్ఘాతంతో పాడి గేదెలు మృతి

నవతెలంగాణ-అర్వపల్లి



పొలంలో విద్యుత్ వైర్లు తెగి విద్యుత్ షాక్ సంభవించడంతో రెండు పాడి గేదెలు మృతి చెందిన ఘటన మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు నిమ్మలచిన్న యాదయ్య నిమ్మల చిన్న పాపయ్యల రెండు గేదెలు పొలం గట్ల వద్ద మేస్తూ ఉండగా ఆకస్మాత్తుగా విద్యుత్తులైన్ గేదెలపై పడిపోవడంతో విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాయి. బాధితులు తమకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని కోరాడు.

పర్యావరణ పరిరక్షణ సమిష్టి బాధ్యత



నల్గొండ కలెక్టరేట్..



నార్కట్‌పల్లిలో..

- ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలకమని, ఈ అంశంలో అందరూ సమిష్టి బాధ్యత వహించాలని భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ ప్రాంగణంలో



చిట్యాల టౌన్..

నిర్వహించిన మొక్కలునాటే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పచ్చదనాన్ని పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఇబ్బడి, ముబ్బడిగా వాడుతున్న రసాయన ఎరువుల వల్ల భూసారం గణనీయంగా తగ్గి, మృత్తికా క్రమక్షయం జరిగి, లోతట్టు ప్రాంతాల్లో వరదలు వంటి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని, వాటి నివారణకు ప్రతి పౌరుడు తన వంతుగా మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఆ విషయంలో సంస్థ కృషిని తెలియజేస్తూ, భారత ఆహార సంస్థ గోదాముల్లో పచ్చదనాన్ని నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ, పరిరక్షిస్తున్నమని ఆయన తెలిపారు. అంతేగాక, సంస్థ కార్యకలాపాల్లో ఆకుపచ్చ పాదముద్ర ను పెంచేందుకు సంస్థ లో పూల బొకెలకు బదులు మొక్కల పంపిణీని, చిరు ధాన్యాలు ఉత్పత్తులను పెంపొందిస్తున్నమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉన్నతాధికారులు రఘుపతి, కె. ఎన్ కె. ప్రసాద్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి:

మాభూమి మా భవిష్యత్తు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి నినాదం కావాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహాత్మా గాంధీ యూనివర్సిటీ

సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-2,3 మరియు 4 విభాగాల ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2024 ప్రధాన అంశం భూ పునరుద్ధరణ ఎడారీకరణ నిలుపుదల, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే పద్ధతులు మొక్కలు నాటడంతో ముడిపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు విధిగా నాటడంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. నానాటికి పర్యావరణ హానికర జీవనశైలి మానవాళితో పాటు సమస్త జీవకోటి సైతం ప్రమాద అంచున ఉందన్న సత్యాన్ని గ్రహించాలన్నారు. అనంతరం ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులతో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మద్దిలేటి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ జి.సుధాకర్, బి. వీరస్వామి , డాక్టర్ పి. శ్రీనివాస్ తదితర అధికారులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాలటౌన్:

పర్యావరణ పరిరక్షణతోనే జీవరాసుల మనుగడ కొనసాగుతుందని చిట్యాల మండల ఎస్ఆర్ జీఎస్ ఈసీ జీడిమెట్ల మల్లేష్ తన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత ఉంటేనే జీవరాశుల మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి సిద్ధి వీర సోమయ్య, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, మేట్స్ ఉడుగు లీలావతి, మర్రి అశోక్, ఉయ్యాల జగన్, వనసేవకురాలు రామేశ్వరీ, చెరుకు యాదయ్య, ఉయ్యాల మారయ్య, ఆవుల సరిత, ఉపాధిహామీ కూలీలు, రైతులు పాల్గొన్నారు.

పెన్ పహాడ్ :

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అనంతారం పంచాయతీలో బుధవారం ఆకస్మిక తనిఖీ చేసిన ఆయన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలన్నారు. ప్రజలు చైతన్యవంతులై మొక్కలు కాపాడుకోవాలని సూచించారు. జిల్లాను సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, తడి, పొడి చెత్త వేరు చేయుట, కంపోస్టు ఎరువులు సిద్ధం చేయాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించుకోవాలని నీటి సంరక్షణ గురించి భూమి విలువల గురించి భూమిని ఎలా కాపాడుకోవాలి మొక్కలు ఎలా నాటాలని, పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలనే విషయాల గురించి అందరికీ అవగాహన కల్పించినారు. ముందుగా హరితహారం కొరకు పెంచుతున్న మొక్కల



పెన్‌పహాడ్..

నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, ఏపీవో రవి, టీఏ ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బేగం, ఉపాధి కూలీలు రైతులు పాల్గొన్నారు.

సీఎంను రేవంత్‌ను కలిసిన భువనగిరి ఎంపీ



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం హైదరాబాదులో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో పాటు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేలు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు కొమ్మూరు ప్రతాపరెడ్డిలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఎంను సన్మానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి భారీ మెజారిటీ వచ్చే విధంగా కృషి చేసినందుకు ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తో పాటు మిగతా ఎమ్మెల్యేలను, జనగాం జిల్లా అధ్యక్షుడిని సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. అదేవిధంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ ండ్డి తన ఎన్నికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యేతో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకుడు గుత్తా సుఖేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించారు.



బీటీ రోడ్డు వేయడం పట్ల రైతులు హర్షం

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని చందుపట్ల నుండి మొగ్గయగూడెం, రోళ్లబండ తండా వరకు బీటీ రోడ్డు వేయడంపై ఆ గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. సుమారు 70 సంవత్సరాల నుండి తమ మారుముల గ్రామాన్ని పట్టించుకున్న నాయకుడు ఎవరూ లేరని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సహకారంతో రూ.3 కోట్లతో మొగ్గయ్య గూడెం, రోళ్ల బండ తండా గ్రామాల్లో బ్రిడ్జి, బీటీ రోడ్డు నిర్మాణానికి అనుమతులిచ్చి పూర్తి చేశారని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. తమ చిరకాల వాంఛ నెరవేరడంతో గ్రామస్తులు, రైతులు జన్మలో బీటీ రోడ్డు చూస్తామని అనుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా రాజ్యలక్ష్మి నాగు నాయక్, వీరభద్రయ్య, సునీల్, వెంకన్న, చక్రు, సైదులు, గురవయ్య పవన్, భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కూతురు కనిపించడం లేదని ఫిర్యాదు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ పట్టణంలోని సీతారాంనగర్ కాలనీకి చెందిన ఆస్మా(20) ఇంటి నుండి వెళ్లిపోయిందని తల్లి మొగల్ పర్వీనా బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంధువులు ప్రభుత్వ ఆసపత్రిలో ఉండగా వారిని చూడడానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా తమ కుమార్తె ఆస్మా కనిపించలేదని ఆమె తెలియజేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



సబ్సిడీపై జీలుగు విత్తనాలు

మండల వ్యవసాయ ఇన్‌చార్జి అధికారి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-చింతలపాలెం

సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ ఇన్‌చార్జ్ అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని పిఎసిఎస్‌లో జీలుగు విత్తనాలు సబ్సిడీపై పంపిణి చేశారని, అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ సురేందర్ రెడ్డితో కలిసి మండల కేంద్రంలో గల పుల్లారెడ్డి సీడ్స్ స్టాక్ బుక్స్ అన్ని తనిఖీ చేశారు. స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులకు రషీదు తప్పనిసరిగా ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ రియాజ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ వైద్యులపై దాడులను అరికట్టాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తున్నామని, తమపై దాడులను చేయడాన్ని అరికట్టాలని గ్రామీణ వైద్యులు వీపూరి పరాంకుశం కోరారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన మండల గ్రామీణ వైద్యుల సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ IMA డాక్టర్ల దగ్గర ఐదు ఆరు సంవత్సరాలు శిక్షణ తీసుకొని మారుమూల గ్రామంలో వైద్య సౌకర్యం లేని గ్రామంలో ప్రథమ చికిత్సలు అందిస్తూ, అవసర అయినప్పుడు ఐఎంఏ డాక్టర్ల వద్దకు పంపిస్తూ అనారోగ్యంభారీ నుండి కాపాడు తున్నామన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వారు గ్రామీణ వైద్యుల పై దాడులు నిలిపివేయాలని, ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు చట్ట బద్ధత కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గౌరవాధ్యక్షులు దునక వెంకన్న, బండారు ధనుంజయ, మండల అధ్యక్షులు మాదు వెంకన్న, మహేష్, అశోక్, నర్సింహాచారి, శీలం శంకర్, వెంకట నర్సయ్య,దామెర్ల శ్రీనివాస్ దొనకొండ అంజి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీశైలం ప్రజాపతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అరూరి శ్రీశైలం ప్రజాపతి భువనగిరి ఎంపి చామలకిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు బుధవారం హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ఉన్న శ్రీశైలం ప్రజాపతిని సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామ భారతి తెలంగాణ ఆధ్వర్యంలో అవగాహన

నవతెలంగాణ-పెద్దవూర

గ్రామ భారతి తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఐదు అంచెల వ్యవసాయ క్షేత్రపద్ధతి పై మధ్యాహ్నం 3 గంటలనుంచి 7 గంటల వరకు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షురాలు సూర్యకళ బుధవారం గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్తూ నవతెలంగాణతో ఫోన్‌లో తెలిపారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 50 మందికి మాత్రమే ఈ అవకాశం ఉంటుందని రిజిస్ట్రేషన్ ఫీజు కేవలం రూ. 200గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వివరాలకు 9490850766 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ

చామలకు
కోమటిరెడ్డి బ్రదర్స్, గుత్తా అభినందనలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆయన భార్య లక్ష్మి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లోని వారి నివాసాలకు వెళ్లి చామల మర్యాదపూర్వకంగా వారిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్యమంత్రికి అభినందనల వెల్లువ

- టీపీసీసీ కార్యవర్గం సన్మానం

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది సీట్లు కైవసం చేసుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి. శాలువాలు కప్పి సన్మానించారు. పుష్ప గుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఫలితాలపై టీపీసీసీ కార్యవర్గం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సన్మానించింది. గతంలో మూడు పార్లమెంట్ స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్... సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఎనిమిది స్థానాలకు చేరుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ కృషి ఫలితంగానే పార్టీ ఎనిమిది స్థానాలను గెలుచుకుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, మల్లు రవి, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, మందుల సామెల్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఫహీం ఖురేషీ, ఈరవత్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

- కిసాన్ కాంగ్రెస్ జాతీయ నేత కోదండరెడ్డి

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కిసాన్ కాంగ్రెస్ జాతీయ నేత కోదండరెడ్డి కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ...ప్రపంచంలో పర్యావరణ సమతుల్యం లేక అనేక విపత్తులు వస్తున్నా యన్నారు. దుబాయ్ వర్షాలతో అతలాకుతలం అవుతుందని చెప్పారు. ఒక్కప్పుడు పర్యావరణ సమతుల్యంతో సహజంగా వర్షాలు పడేవని తెలిపారు. ఇప్పుడు అన్ని కాలాల్లో వ్యత్యాసలను చూస్తున్నామన్నారు. భూగర్భ జలాలు అడుగంటకుండా ఉండాలంటే పర్యావరణాన్ని రక్షించుకోవాలని సూచించారు. గ్లోబల్ వార్మింగ్ నుంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు.

ఊయలే ఉరితాడై..

- చిన్నారి ప్రాణం తీసిన చీర ఊయల

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



చీరతో కట్టిన ఊయల చిన్నారి ప్రాణం తీసింది. అది మెడకు బిగుసుకుపోయి బాలిక మృతి చెందింది. ఈ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట మండల పరిధిలోని ఉంద్యాల గ్రామంలో బుధవారం జరిగింది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. ఫర్టిలైజర్ షాప్‌లో గొల్ల కురుమన్న, శైలజ దంపతులు పని చేస్తున్నారు. వారి కుమార్తె(10) అనూషిత ఉదయం ఇంటిముందున్న సబ్జారింగుకు చీరతో ఊయల కట్టి ఊగుతోంది. ఈ క్రమంలో చీర బాలిక గొంతుకు బిగుసుకుపోయి మృతిచెందింది. కొంత సమయం తర్వాత తల్లి బయటికి వచ్చి చూడగా పాప వేలాడుతూ కనిపించింది. వెంటనే ఊయల నుంచి బయటకు తీసి ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పాప చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు.



ఫిరాయింపు ఎమ్మెల్యేలపై
ఏం చర్యలు తీసుకున్నారు?

- వివరాలు తెలపాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- కేసు విచారణ ఈ నెల 10కి వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరిన ముగ్గురిపై తీసుకున్న చర్యలేంటో తెలపాలంటూ రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ.వివేకానంద వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వివరాల్లోకి వెళితే... ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కొత్తగూడెం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లోకి ఫిరాయించారు. వారిపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను తొలుత స్పీకర్ కార్యాలయం తీసుకోలేదు. దాంతో వారు కోర్టును ఆశ్రయించడంతో ప్రభుత్వ న్యాయవాది ద్వారా స్పీకర్ కార్యాలయానికి ఫిర్యాదులు అందజేయాలని ఆదేశించింది. అప్పటి నుంచి పిటిషన్లు అసెంబ్లీ స్పీకర్ ముందు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో స్పీకర్ కార్యాలయం ద్వారా వివరాలు తెలుసుకుని కోర్టుకు సమర్పించాలని పేర్కొన్న హైకోర్టు... తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ వి విజయసేనరెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

చట్టసభ సభ్యులపై కేసులను
సత్వర విచారణ చేయాలి: హైకోర్టు

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలపై నమోదైన కేసుల్ని సత్వర విచారణ చేయాలంటూ ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను సుమోటోగా స్వీకరించిన హైకోర్ట్ బుధవారం వాటిపై విచారించింది. చట్ట సభ్యుల కేసుల విచారణ విషయంలో గతంలో ఇదే హైకోర్ట్ ఇచ్చిన ఉత్తర్వులను సమర్థంగా అమలు చేయాలని ఆదేశించింది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8లో పేర్కొన్న కేసుల్ని జాప్యం లేకుండా వెంటనే విచారించాలని గత ఏడాది సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలపై చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. ఈ ఏడాది 150 వరకు కొత్త కేసులు దాఖలయ్యాయనీ, గతంలో 250 వరకు కేసులు ఉన్నాయని హైకోర్టు రిజిస్ట్రీ బెంచ్‌కు వివరించింది. సమన్లు జారీ అయ్యాక కూడా నిందితులను పోలీసులు హాజరుపర్చకపోవడం, పలు కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు అయ్యాక కూడా కోర్టులు తీర్పులు చెప్పకపోవడాన్ని బెంచ్ ఆక్షేపించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

హలో.. హలో..
మేం సైబర్ క్రైం బ్రాంచ్..

సరికొత్త పంథాలో సైబర్ నేరాలు

- టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ నుంచి అంటూ కాల్స్
- ముంబయి క్రైమ్ బ్రాంచ్‌లో కేసు నమోదైందంటూ బెదిరింపు
- వృద్ధుని ఫిక్స్‌డ్ డిపాజిట్ నుంచి రూ.15.86లక్షలు ట్రాన్స్‌ఫర్
- స్టాక్ మార్కెట్ పేరుతో మరో వ్యక్తి నుంచి రూ.34,9000



నవతెలంగాణ-సిటీబ్యూరో

సైబర్ నేరస్తులు రోజుకో తీరులో రెచ్చిపోతున్నారు. కొత్తకొత్త ఆలోచనలతో అందినకాడికి దండుకుంటున్నారు. తాజాగా సికింద్రాబాద్‌కు చెందిన ఓ (రిటైర్డ్ ఉద్యోగి) 80ఏండ్ల వృద్ధుడికి ఫోన్ చేసిన సైబర్ నేరస్థులు తాము టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ నుంచి మాట్లాడుతున్నామని చెప్పారు. వృద్ధుడి పేరుపై రెండు ఫోన్లు రిజిస్టర్ అయ్యాయని, మరో ఫోన్ మనీల్యాండరింగ్‌లో నేరస్థులు ఉపయోగిస్తున్నారని బెదిరించారు. ఆందోళనకు గురైన బాధితుడు లేదు సార్ ఒక్కటే ఉందని సమాధానం ఇచ్చేలోపే.. లేదు నీపై ముంబయి క్రైమ్ బ్రాంచ్‌లో ఎఫ్ఐఆర్ 'ఎంహెచ్045/ ఇ524' నమోదైందని వెంటనే అందేరీ క్రైమ్ బ్రాంచ్ ఎస్‌హెచ్‌వోను సంప్రదించాలంటూ ఫోన్ కట్ చేశారు. ఆ తర్వాత మరో సైబర్ నేరస్థుడు బాధితునితో ఫోన్‌లో మాట్లాడుతూ.. 'మీ ఫోన్ రాజ్ కుంద్రా అనే నేరస్థుడు ఉపయోగిస్తున్నాడు.. వందల కోట్లు కొల్లగొట్టాడు.. ఆ కేసులో నీపై ఎఫ్ఐఆర్ నమోదైంది" అని బెదిరించాడు. తాము చెప్పినట్టు చేయ్యాలి లేదా ఈ కేసును సీబీఐకి అప్పగిస్తాం.. ఇక ఆలోచించుకో అంటూ ఫోన్ పెట్టేశాడు. మరుసటి రోజు ఉదయం వృద్ధునికి వీడియోకాల్ చేసిన మరో వ్యక్తి తాను సీబీఐ అధికారినంటూ పోలీస్ డ్రెస్‌లోనే మాట్లాడాడు. నాన్‌బెయిలబుల్ కేసు నమోదైంది.. వివరాలు చెప్పాలంటూ కటువుగా మాట్లాడాడు. సైబర్ నేరస్థుడు మాట్లాడుతున్న రూంలో నకిలీ సీబీఐ ఎంబ్లమ్స్, గుర్తింపు కార్డులు, పోస్టర్లను గమనించిన బాధితుడు భయాందోళనకు గురయ్యాడు. భయపడుతున్న అతన్ని గమనించిన సైబర్ నేరస్థులు ఎవరికీ వివరాలు చెప్పకుండా ఓ రూంలోకి వచ్చి మాట్లాడాలంటూ ఆదేశించారు. అలా దాదాపు రెండు గంటలపాటు విచారణ పేరుతో వీడియోకాల్ మాట్లాడిన సైబర్ నేరస్థులు బాధితుని ఆర్థిక లావాదేవీలు, బ్యాంక్ ఖాతాల వివరాలు సేకరించారు. బ్యాంక్ ఖాతాలో డబ్బులు ఉంచడం అంత మంచిది కాదని, వాటిని సీబీఐ సీజ్ చేస్తుందని, విచారణలో భాగంగా వాటిని వివిధ బ్యాంక్‌లకు ట్రాన్స్‌ఫర్ చేస్తే, అనంతరం రెండు మూడ్రోజుల్లో తిరిగి ట్రాన్స్‌ఫర్ చేస్తామని లేకపోతే నీవు ఇబ్బందుల్లో పడ్తావని హెచ్చరించారు. వారి మాటలను పూర్తిగా నమ్మిన వృద్ధుడు సేవింగ్ బ్యాంక్‌తోపాటు రిటైర్‌మెంట్ ద్వారా వచ్చిన డబ్బులను ఫిక్స్ చేసిన ఖాతాల నుంచి సైతం డబ్బులు తీసి రూ.15,86,000ను నిందితులకు 'ఆర్‌టీజీఎస్' చేశాడు. ఆ తర్వాత రెండు రోజులైనా వారి నుంచి స్పందన లేకపోవడంతో మోసపోయినట్టు గుర్తించిన వృద్ధుడు హైదరాబాద్(సీసీఎస్) సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

లోన్ పెట్టించి మరీ.. రూ.34.90లక్షలు స్వాహా

తాము చెప్పిన విధంగా స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలొస్తాయని నమ్మించిన సైబర్ నేరస్థులు నగరానికి చెందిన ఓ ప్రయివేటు సంస్థలో పనిచేస్తున్న ఓ వ్యక్తి నుంచి రూ.34,9000ను ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. వాట్సాప్ కాల్‌లో మాట్లాడిన సైబర్ నేరస్థులు మాయమాటలతో బాధితున్ని నమ్మించారు. '657 ఐ సెక్షన్ గ్రూప్' పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేశారు. అందులో (నకిలీ పేర్లతో) 140 మంది సభ్యులుగా ఉన్నారు. సదరు వ్యక్తులు పంపించిన అప్లికేషన్స్‌ను డౌన్‌లోడ్ చేశాడు. అందులో లాభాలొచ్చినట్టు నమ్మించారు. అనంతరం 15రోజుల్లోనే పెట్టుబడి రూపంలో లక్షలు దండుకున్నారు. సీన్‌లో మాత్రం లాభాలొచ్చినట్టు చూపించారు. వాటిని తీసుకోవాలంటే మరిన్ని డబ్బులు ఇన్వెస్ట్ చేయాలని నమ్మించారు. డబ్బులు లేవని చెప్పడంతో బాధితుని బ్యాంక్ ఖాతాలు, బజాజ్ క్యాపిటల్ నుంచి ఓడీపై లోన్స్ ఇప్పించి మరీ వివిధ ఖాతాల్లో ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. వివిధ కారణాలతో రూ.34,90,000ను దండుకున్న నేరస్థులు బాధితుడు తిరిగి డబ్బులు ఇవ్వాలని కోరడంతో అప్పటి నుంచి స్పందించడం మానేశారు. తీరా మోసపోయినట్టు గుర్తించిన బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఇలా రోజుకో రకంగా సైబర్ నేరస్థులు ప్రజలను మోసగిస్తున్నారు.

ఆర్థిక లావాదేవీల వివరాలు చెప్పొద్దు..: డీసీపీ

గుర్తు తెలియని వ్యక్తులకు ఆర్థిక లావాదేవీల వివరాలను చెప్పొద్దని డీసీపీ స్వేతా సూచించారు. ఫెడెక్స్ కొరియర్, బీఎస్ఎన్ఎల్, టీఆర్ఏఐ లేదా పోలీస్ అంటూ మాట్లాడితే ఎలాంటి నిర్ధారణ లేకుండా నమ్మొద్దన్నారు. బ్యాంక్, పోలీస్ అధికారులు లేదా ఏ ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న వారైనా బ్యాంక్ వివరాలు, ఆర్థిక లావాదేవీల వివరాలను ఫోన్‌లో అడిగి తెలుసుకోరని చెప్పారు. గుర్తు తెలియని వీడియో కాల్స్‌కుగానీ లింక్స్‌కుగానీ స్పందించొద్దన్నారు. మోసపోయిన వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అంతేకాకుండా 1930 ఆన్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు చెప్పాలని అన్నారు.

కేసీఆర్ చుట్టూ ముండ్లు

- కోడ్ ముగియగానే నోటీసులు
- విచారణకు హాజరవుతారా ?
- కోర్టుకు వెళతారా ?
- బీఆర్ఎస్ వర్గాల్లో సమాలోచనలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్‌రావుకు ప్రస్తుత రాజకీయ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. ఒకవైపు పార్టీ రోజురోజుకు బలహీనపడుతుండటం, మరోవైపు కేసులు ఆయన్ను చుట్టుముడుతుండటమే ఇందుకు మూలం. గత పదేండ్లుగా అపరిమిత అధికారాలను అనుభవించిన ఆయనకు ఇప్పుడు దిక్కు తోచడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం, కేంద్రంలో మోడీ సర్కారు ఏకంగా తన కూతుర్నే జైల్లో పెట్టడంతో కేసీఆర్ డిఫెన్స్‌లో పడిపోయారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ భవిష్యత్‌ను తేల్చనున్నాయి. ఒకవేళ ఫలితాలు కొంతలో కొంతైనా అనుకూలంగా వచ్చినా తక్షణ భౌతిక పరిస్థితి మాత్రం మారే అవకాశాలు లేవని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం దగ్గర నుంచి ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, చేప పిల్లల పంపిణీ, హరితహారంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలు కేసీఆర్ మెడకు చుట్టుకునే పరిస్థితులు అధికంగా కనిపిస్తున్నాయి. సీబీఐ, ఈడీ కేసులతో తన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గత రెండు నెలలుగా ఢిల్లీ తీహార్ జైల్లో ఉన్నారు.

ఇప్పటివరకు ఆయన కనీసం పరామర్శకు కూడా వెళ్లలేని పరిస్థితుల్లో ఇరుక్కుపోయారు. కేటీఆర్, హరీశ్‌రావు బెయిల్ కోసం శతథా ప్రయత్నం చేస్తున్నా, పరిస్థితి నిరాశాజనకంగానే ఉంటున్నది. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగియగానే కేసీఆర్‌కు నోటీసుల పర్వం కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా మూడు అంశాల్లో ఆయన్ను విచారణకు పిలవనున్నారని తెలిసింది. తక్షణం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీలు విఫలమైన నేపథ్యంలో ఆయనకు జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ నోటీసులు ఇవ్వనుంది. కాకపోతే ఈనెలాఖరులోగా నోటీసులు జారీకానున్నాయని తెలిసింది. ముందుగా అధికారులు, ఇతరులను విచారణకు పిలిచి, ఆ తర్వాతే కాళేశ్వరం నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన కేసీఆర్‌కూ నోటీసు ఇచ్చే పరిస్థితి ఉందని బీఆర్ఎస్ నేతలే అభిప్రాయ పడుతున్నారు. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పటికే రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసు ఉన్నతాధికారులు, ఇతర సిబ్బందిని ప్రయివేటు సైన్యంలా వాడుకుంటూ ప్రతిపక్ష పార్టీలను, నేతలను టార్గెట్ చేశారనే ఆరోపణలు కేసీఆర్ ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్‌ను టీడీపీలో ఉన్నప్పుడు ఇబ్బంది పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటికే అరెస్టయి జైల్లో కాలం గడుపుతున్న రాధాకిషన్‌రావు, ప్రవీణ్‌రావు, భుజంగరావు, తిరుపతన్న విచారణ సందర్భంగా కేసీఆర్ ఆదేశాల మేరకే తాము ఎస్ఐబీని అడ్డంపెట్టుకుని వ్యవహారాలను నడిపామని వాంగ్మూలం ఇచ్చారనే ప్రచారం జరుగుతున్నది. ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసి రాజీనామా చేసిన ప్రభాకర్‌రావును హైదరాబాద్‌కు రాకుండా అడ్డుకోవడానికే హరీశ్‌రావును అమెరికా పంపారని మంత్రి కోమటిరెడ్డి వెంకటర్‌రెడ్డి సైతం విమర్శించిన విషయం విదితమే. కాగా విద్యుత్ కొనుగోళ్ల అంశంలోనూ జస్టిస్ చల్లా నర్సింహ్మారెడ్డి కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వనుందని అంటున్నారు. ఇందులో ట్రాన్స్‌కో మాజీ సీఎండీ ప్రభాకర్‌రావు కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం ఆయా కేసుల విషయంలో కేసీఆర్‌కు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు కేసీఆర్‌పై నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు కానప్పటికీ, విచారణకు పిలిస్తే హాజరవుతారా ? లేక ఆ నోటీసులపై కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటారా ? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.

నేటి నుంచి జయశంకర్ బడిబాట

(మొదటిపేజీ తరువాయి)

కమిటీలు (ఏఏపీసీ) సహాయం తీసుకుని ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో బడిఈడు పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని సూచించారు. విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ (వీఈఆర్)ను అప్‌డేట్ చేయాలనీ, పర్మినెంట్ ఎన్‌రోల్‌మెంట్ నెంబర్ (పీఈఎన్)ను అప్‌డెట్ చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ఐదో తరగతి, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏడో తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఆరో తరగతి, ఎనిమిదో తరగతిలో చేర్పించాలని వివరించారు. తక్కువ పిల్లలున్న పాఠశాలలను గుర్తించి వాటిలో పిల్లల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని డీఈవోలు, ఆర్జేడీలు, సమగ్ర శిక్ష ప్రాజెక్టుఅధికారులను ఆదేశించారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించాలనీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సహాయంతో వారి వయసుకు తగ్గ తరగతిలో చేర్పించాలని పేర్కొన్నారు. బాలికల విద్య ప్రాముఖ్యతను గుర్తించాలనీ, బాలికల నమోదును పెంచాలని కోరారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, పౌరసమాజంలో విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) గురించి అవగాహన కల్పించాలని సూచించారు. తల్లిదండ్రుల పాత్ర గురించి వివరాలనీ, పేరెంట్ టీచర్ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వం అందించే ద్విభాషా పాఠ్యపుస్తకాల పంపిణీ, నోట్ పుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి వాటిపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. డిజిటల్ తరగతి గదులు, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం గురించి వివరించాలని తెలిపారు. ఇంటింటా చదువుల పంట వంటి కార్యక్రమం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో కలెక్టర్లు, డీఈవోలు, ఎంఈవోలు, హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర పోషించాలని కోరారు. ఈనెల పదో తేదీ వరకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఒక జత యూనిఫారం విద్యార్థులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్లను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పూర్తి చేయాలని కోరారు. గురువారం నుంచి ఈనెల 11 వరకు జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఉదయం ఏడు నుంచి 11 గంటల వరకు నిర్వహించాలని తెలిపారు. ఈనెల 12న బడులు పున:ప్రారంభ మవుతాయనీ, ఆరోజు నుంచి 19 వరకు ఉదయం ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు నిర్వహించాలని సూచించారు. బడిబాటలో రోజువారీగా నిర్వహించే కార్యక్రమాలను పొందుపరిచామని తెలిపారు.

బీజేపీ కోసం బీఆర్ఎస్ ఆత్మబలిదానం

(మొదటిపేజీ తరువాయి)

మూడు ఎంపీలుండగా ప్రస్తుతం ఆ సంఖ్య 8కి పెరిగిందని చెప్పారు. తమ ఎమ్మెల్యేలు గెలిచిన స్థానాల్లో ఈ ఎన్నికల్లోనూ మెజార్టీ దక్కిందని గుర్తుచేశారు. బీజేపీ గెలిచిన 8 పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ ఏడు చోట్ల డిపాజిట్లను కోల్పోయిందనీ, అది క్రాస్ ఓటింగ్ వల్లనే జరిగిందని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచీ తాను ఈ విషయాన్ని నొక్కి చెబుతూనే ఉన్నాననీ, ఫలితాల్లో అది స్పష్టంగా వెల్లడైందని తెలిపారు. టీఆర్ఎస్ ఏర్పడినప్పటి నుంచి లోక్‌సభలో ఆ పార్టీ ఎంపీలు లేకపోవడం ఇదే తొలిసారన్నారు. హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థికి ప్రతిసారీ 30 వేల నుంచి నుంచి లక్ష ఓట్ల వరకు మెజార్టీ దక్కేదనీ, ప్రస్తుత ఎన్నికల్లో మాత్రం అక్కడ బీఆర్ఎస్ లీడ్ కేవలం 2,500 మాత్రమేనని తెలిపారు. దీన్నిబట్టే బీజేపీకి ఎంత క్రాస్ ఓటింగ్ జరిగిందో అర్థం చేసుకోవచ్చునన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీజేపీ 22 శాతం అధిక ఓట్లను దక్కించుకుని 8 ఎంపీ స్థానాలను దక్కించుకున్నదనీ, అదే సమయంలో బీఆర్ఎస్ 22 శాతం ఓట్లను కోల్పోయిందని వివరించారు. బీఆర్ఎస్ తెలంగాణలో తాను చస్తూ బీజేపీని గెలిపించేందుకు కృషి చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్‌కు 39 మంది ఎమ్మెల్యేలుంటే కేవలం కేటీఆర్, కేసీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాల్లోనే ఆ పార్టీ ఎంపీ అభ్యర్థులకు మెజార్టీ వచ్చిందనీ, అదీ స్వల్పమేనని చెప్పారు. ఆ ముగ్గురూ ఆత్మగౌరవాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ రాజకీయ అరాచకత్వాన్ని ప్రజాస్వామికవాదులు గమనించాలని కోరారు. బీజేపీని గెలిపించడానికి కేసీఆర్ ఆత్మార్పణం చేసుకున్నారనీ, చివరకు బూడిదే మిగిలిందని దెప్పిపొడిచారు. ఇప్పటికైనా వారు వ్యవహార శైలిని మార్చుకోవాలని సూచించారు. కుటుంబాన్ని, అక్రమాస్తులను కాపాడుకోవడానికి కేసీఆర్ చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇదే ధోరణి కొనసాగితే ఉనికి, మనుగడ లేకుండా బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతుందని జోస్యం చెప్పారు.

2014లో బీజేపీ ఎన్నికల ప్రచారంలో పదిమంది కీలక నేతల ఫొటోలు పెట్టుకుని ప్రచారం చేస్తే 2024 వచ్చేసరికి ఏకవ్యక్తిస్వామ్యం పెరిగిందనీ, మోడీ గ్యారంటీ పేరుతో ఎన్నికలకు వెళ్లి బోర్లా పడ్డారని విమర్శించారు. మోడీ గ్యారెంటీని ప్రజలు తిరస్కరించడంతో ఆ పార్టీ ఎంపీల సంఖ్య 303 సీట్ల నుంచి 240కి పడిపోయిందన్నారు. ఇండియా, ఎన్డీయే కూటముల మధ్య ఓటు షేరింగ్‌లో ఒకశాతమే తేడా ఉందనీ, ఎన్డీయేకు పోటాపోటీగా సీట్లు సాధించామని తెలిపారు. ప్రజలు తిరస్కరించిన నేపథ్యంలో మోడీ ప్రధాని బాధ్యతలు చేపట్టవద్దనీ, ఎన్డీయే కూటమి నుంచి ఎవరికైనా ఎన్నుకుంటే మేలని చెప్పారు. వ్యక్తి పూజను మాని ప్రజాస్వామ్యయుతంగా ముందుకెళ్లాలని బీజేపీ నేతలకు సూచించారు. ఎంపీ ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తామనీ, గెలుపోటములకు బాధ్యత తనదేనని నొక్కిచెప్పారు. కేసీఆర్ రాజకీయ జూదగాడనీ, అతను ఉన్నంత కాలం కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉంటారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆత్మప్రబోధానుసారంగా నడుచుకోవాలని కోరారు. మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీలను చీల్చి అధికారం చేపట్టామని భుజాలు తడుముకున్న బీజేపీకి తాజా ఎంపీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణలోనూ ఆ ప్రయత్నం చేసే అవకాశముందన్నారు.

చంద్రబాబు నాయుడు ఆహ్వానిస్తే వెళ్తా : సీఎం

చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే వెళ్తానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇక నుంచి హైదరాబాద్ ఒక్క తెలంగాణకే రాజధాని అన్నారు. రాష్ట్ర విభజన సమస్యలు, మిగతా ఆస్తులు, నీటిపంపకాలు, తదితరాలను ఏపీ ప్రభుత్వంతో సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుంటామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరితోనైనా చర్చిస్తామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంపై ఇప్పటికీ కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో వరుస అగ్నిప్రమాదాలు

- అపాయంలో నవజాత శిశువుల ప్రాణాలు

న్యూఢిల్లీ : నవజాత శిశువుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. ఆస్పత్రుల్లో వరుస అగ్ని ప్రమాదాలతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఢిల్లీలో వారం వ్యవధిలోనే రెండు ప్రమాదాలు జరిగినా.. భద్రతా పరమైన చర్యలు ఎక్కడా కనిపించడం లేదు. అటు ఆస్పత్రి యాజమాన్యం, ఇటు అధికార యంత్రాంగం విఫలమవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తాజాగా లజ్‌పత్ నగర్‌లోనిఐ 7 చిల్డ్రన్ హాస్పిటల్‌లో బుధవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఆస్పత్రి గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగ ఆ ప్రాంతమంతా అలుముకుంది. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మంటలు చెలరేగిన కొద్దిసేపటికే 12 ఫైర్ ఇంజన్‌లు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చాయి. ఎలాంటి ప్రాణ నష్టం సంభవించనప్పటికీ, ఈ ఆస్పత్రిపై అనేక వివాదాలు ఉన్నాయి. హాస్పిటల్ యజమాని డాక్టర్ నవీన్ ఖిచి చికిత్స సమయంలో నవజాత శిశువుపై దాడికి పాల్పడినట్టు గతంలో వివాదం ఉంది. అంతేకాదు, ఈ హాస్పిటల్‌కు రిజిస్ట్రేషన్ కూడా లేదని సమాచారం.

పిల్లలు ఇష్టపడేలా..



స్కూళ్లు ప్రారంభం కానున్నాయి... ఉదయమే పిల్లలకు లంచ్ బాక్స్‌లను సిద్ధం చేసే పనిలో అమ్మలు బిజీ అయిపోతారు. ఇక ఆఫీసులకు వెళ్లే వారికైతే హడావుడి చెప్పనక్కరలేదు. పిల్లలకు రుచితోపాటు ఆరోగ్యకరమైన ఆహారం ఏది వండాలా అని గందరగోళ పడుతుంటారు. పిల్లలకు ఇష్టం లేని ఫుడ్ పెట్టినా బాక్సులు వెనక్కి తెచ్చేస్తుంటారు. బ్రకోలీ, ఎగ్, క్యాప్సికం, పాలకూర వంటివి పిల్లల ఆరోగ్యాన్ని పెంచుతాయి. ఇలాంటి వాటితో వారికి రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యంతోపాటు తొందరగా రెడీ అయ్యే వంటలు మీ కోసం...



బ్రకోలి రైస్

కావలసిన పదార్థాలు : బ్రకోలి ముక్కలు - ఒక కప్పు, వండిన అన్నం - రెండు కప్పులు, పచ్చిమిర్చి - రెండు, జీలకర్ర - అర స్పూను, అల్లం వెల్లుల్లి పేస్ట్ - అర స్పూను, గరం మసాలా - పావు స్పూను, కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు, పుదీనా తరుగు - రెండు స్పూన్లు, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - సరిపడినంత, పసుపు - పావు స్పూను

తయారీ విధానం : అన్నాన్ని వండుకొని ఒక ప్లేట్లో ఆరబెట్టుకోవాలి. ఇలా చేయడం వల్ల అన్నం పొడిపొడిగా ఉంటుంది. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. నూనెలో జీలకర్ర, అల్లం వెల్లుల్లి పేస్టు, పచ్చిమిర్చి తరుగు వేసి వేయించుకోవాలి. అందులోనే బ్రొకోలీ ముక్కలను వేసి వేయించాలి. గరం మసాలా, రుచికి సరిపడా ఉప్పు, కొత్తిమీర తరుగు, పుదీనా తరుగు వేసి బాగా కలుపుకోవాలి. పైన మూత పెడితే మంట చిన్నగా పెట్టాలి. ఇలా చేయడం వల్ల బ్రకోలీ పచ్చిదనం లేకుండా ఉడుకుతుంది. తర్వాత ముందుగా వండి పెట్టుకున్న అన్నాన్ని అందులో వేసి పొడిపొడిగా వచ్చేలా కలుపుకోవాలి. తర్వాత స్టవ్ కట్టేయాలి. పైన కాస్త కొత్తిమీరను తరుగును చల్లుకోవాలి. అంతే బ్రోకోలి రైస్ రెడీ అయినట్టే. ఇది చాలా టేస్టీగా ఉంటుంది, తినే కొద్దీ తినాలనిపిస్తుంది. పిల్లలు కూడా ఎంతో ఇష్టంగా తింటారు.



పాలకూర రైస్

కావలసిన పదార్థాలు : బాస్మతి బియ్యం - రెండు కప్పులు, పాలకూర - రెండు కట్టలు, నీళ్లు - సరిపడినన్ని కొబ్బరి పాలు - ఒక కప్పు, క్యారెట్ - ఒకటి, పచ్చి బఠానీలు - పావు కప్పు, పచ్చిమిర్చి - మూడు, అల్లం వెల్లుల్లి పేస్టు - అర స్పూను, కరివేపాకు - గుప్పెడు, కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు, పుదీనా తరుగు - రెండు స్పూన్లు, యాలకులు - రెండు, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - రెండు స్పూన్లు,

తయారీ విధానం : స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. అందులో పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్ట్, యాలకులు, కరివేపాకు వేసి బాగా వేయించాలి. తర్వాత పాలకూరను సన్నగా తరిగి అందులో వేసి వేయించాలి. పాలకూరలోని నీళ్లు అంతా దిగి... ఆ నీరు ఇంకిపోయి పొడిపొడిగా అయ్యేవరకు వేయించాలి. అందులో క్యారెట్ ముక్కలను వేసి వేయించాలి. అలాగే ఉడికించిన బఠానీలు, కొత్తిమీర, పుదీనా తరుగు కూడా వేసి కలపాలి. ఇవి వేగిన తర్వాత కొబ్బరి పాలను వేసి బాగా కలపాలి. ఒక కప్పు కొబ్బరి పాలు వేసాం కాబట్టి మరో కప్పు నీళ్లను వేసి మరిగించాలి. రుచికి సరిపడా ఉప్పును కూడా వేయాలి. చిన్న మంటపై ఈ మిశ్రమాన్ని ఉడికించాలి. నీళ్లు మరుగుతున్నప్పుడు బియ్యాన్ని కడిగి అందులో వేయాలి. మూత పెట్టి పావుగంట సేపు వదిలేయాలి. తర్వాత స్టవ్ కట్టేయాలి. అంతే పాలకూర రైస్ సిద్ధం.



క్యాప్సికం, ఆలూ రైస్..

కావాల్సిన పదార్థాలు: రెండు స్పూన్ల నెయ్యి, అర స్పూను జీలకర్ర, చిన్న దాల్చిన చెక్క ముక్క, ఒక బిర్యానీ ఆకు, కరివేపాకు కొద్దిగా, చిటికెడు ఇంగువ, ఒక ఉల్లిగడ్డ, రెండు టమాటాలు, పుదీనా కొద్దిగా, రెండు బంగాళదుంపలు, నాలుగు క్యాప్సికం (చిన్న సైజు), రెండు స్పూన్ల బఠానీలు, పావు స్పూను పసుపు, రెండు స్పూన్ల పెరుగు, కొద్దిగా నిమ్మరసం, కొద్దిగా కొత్తిమీర.

తయారీ విధానం: కుక్కర్‌లో రెండు చెంచాల నెయ్యి వేసుకుని వేడిచేయాలి. తర్వాత జీలకర్ర, దాల్చిన చెక్క, బిర్యానీ ఆకు, కరివేపాకు, ఇంగువ వేసి వేగనివ్వాలి. అందులో ఉల్లిపాయ ముక్కలు వేసుకుని వేయించుకోవాలి. తర్వాత టమాటా ముక్కలు, పుదీనా వేసుకుని మెత్తబడేదాకా వేగనివ్వాలి. అందులో బంగాళదుంప ముక్కలు, క్యాప్సికం ముక్కలు, బఠానీ, పసుపు, ఉప్పు వేసుకొని.. మూత పెట్టి మగ్గనివ్వాలి. అందులో ఒక చెంచా గరం మసాలా వేసుకోవాలి. పెరుగు కూడా వేసుకుని కలుపుతూ నూనె తేలేదాకా వేయించుకోవాలి. అందులోనే రెండు కప్పుల నీళ్లు పోసుకోవాలి. నీళ్లు మరిగేటప్పుడు బియ్యం, నిమ్మరసం, కొత్తిమీర వేసుకుని కలుపుకోవాలి. ఇప్పుడు కుక్కర్ మూత పెట్టుకుని రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించుకోవాలి.



ఎగ్ రైస్

కావలసిన పదార్థాలు : బియ్యం - ఒక కప్పు, గుడ్లు - నాలుగు, ఉల్లిగడ్డ - ఒకటి, పచ్చిమిర్చి - ఒకటి కారం - ఒక స్పూను, ఉప్పు - రుచికి సరిపడ, కొత్తిమీర తరుగు - ఒక స్పూను, జీలకర్ర - అర స్పూను, నూనె నాలుగు స్పూన్లు, పసుపు - కొద్దిగా.

తయారీ విధానం : ముందుగా అన్నంలో కాస్త ఉప్పు వేసి పొడిపొడిగా వండుకోవాలి. ఇప్పుడు ఎగ్ రైస్ తయారీకి స్టవ్ ఆన్ చేసి ఒక బాణలిలో నూనె వేడి చేసి జీలకర్ర వేయాలి. జీలకర్ర వేగాక...

ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసుకోవాలి. వేగిన తర్వాత కొద్దిగా పసుపు వేసుకోవాలి. ఉల్లిపాయ కొద్దిగా గోధుమ రంగులో మారే వరకు వేయించాలి. అప్పుడే రెసిపీ రుచికరంగా వస్తుంది. ఇప్పుడు అందులో గుడ్లు పగలగొట్టి, అవి పూర్తిగా విరిగిపోకుండా కలుపుతూ ఉండండి. తర్వాత కొద్దిగా ఉప్పు వేసి కలపాలి.గుడ్లు ఫ్రై కాగానే ఉడకబెట్టిన రైస్ ను కొద్దికొద్దిగా వేస్తూ కలపాలి. మీ వద్ద స్ప్రింగ్ ఆనియన్ ఉంటే, మీరు దానిని కూడా చల్లుకోవచ్చు.

ఆ తర్వాత రెసిపీలో కారం కూడా చల్లి మళ్లీ బాగా కలపాలి. ఉప్పు సరిపోకపోతే అందులో కొద్దిగా చల్లితే ఎగ్ రైస్ రెడీ. చివరగా కొత్తిమిరతో గార్నిష్ చేసుకుంటే రుచికరమైన ఎగ్ రైస్ రెసిపీ రెడీ అయినట్లే.. పిల్లలు కూడా దీన్ని బాగా ఇష్టంగా తింటారు.

దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే...

దంతాలు ఆరోగ్యంగా ఉండేందుకు చాలా మంది ఉదయం, మధ్యాహ్నం పళ్ళ తోముకుంటారు. ఖరీదైన టూత్ పేస్టులు, బ్రష్‌లు వాడుతూ దంతాలను సంరక్షించుకుంటాం కానీ, ఎంతసేపు బ్రష్ చేయడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయో చాలా మందికి తెలియదు. కొంతమంది 30 సెకన్లు, మరికొందరు ఒక నిమిషం పాటు బ్రష్ చేసిన తర్వాత ముఖం కడుక్కుంటారు.

దంతాలు బాగుండాలంటే కనీసం రెండు నిమిషాలు బ్రష్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల దంతాలు, చిగుళ్లలోని ప్రతి భాగం శుభ్రం అవుతుందని అంటున్నారు.



తక్కువ సేపు బ్రష్ చేస్తే సమస్యలు

రెండు నిమిషాల కన్నా తక్కువ బ్రష్ చేయడం వల్ల ఇంటర్‌డెంటల్ స్పేస్‌లలో నివసించే బ్యాక్టీరియాను నాశనం చేయదని అనేక కేస్ స్టడీస్ చూపించాయి. దీంతో వాటి సంఖ్య రోజురోజుకు పెరిగి పెరియాంట్రైటిస్, చిగురువాపు వంటి సమస్యలు వస్తాయి. దానితో పాటు దంత క్షయం ప్రమాదం కూడా పెరుగుతుంది.

ఇలా పళ్లు తోముకోండి

పళ్ళు తోముకునేటప్పుడు సాధారణ విషయాలు గుర్తుంచుకోవాలి. స్టాప్ వాచ్‌లో రెండు నిమిషాలు సెట్ చేయడం ద్వారా ప్రతిరోజూ ఉదయం బ్రష్ చేయడం ప్రారంభించండి. ముందుగా దంతాల బయటి భాగాన్ని బ్రష్ చేయండి. ఈ సమయంలో బ్రష్ పై నుంచి క్రిందికి వెళ్తుంది. ఇలా పళ్లు తోముకోవడం వల్ల దంతాల మధ్య పేరుకున్న ఆహారం, ధూళి, బ్యాక్టీరియా కొట్టుకుపోతాయి.

తర్వాత కింది దంతాల పై భాగాన్ని బాగా బ్రష్ చేయండి. ఇప్పుడు ఎగువ, దిగువ దంతాల లోపలి భాగాన్ని శుభ్రం చేయాలి. చివరగా మనం ఆహారాన్ని బాగా నమలడానికి ఉపయోగించే దంతాల భాగాన్ని బ్రష్ చేయండి. బ్రష్‌ను వృత్తాకారంగా తిప్పండి. ఇలా చేయడం వల్ల దంతాలు బాగా శుభ్రపడతాయి. అలాగే నాలుకను శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు. లేదంటే నోటి నుంచి దుర్వాసన వస్తుంది.

బ్రష్ మార్చుకోవాలి

సరైన బ్రష్‌ను ఎంచుకోవడం అవసరం. లేదంటే ఎన్ని నిమిషాలు బ్రష్ చేసినా ప్రయోజనం ఉండదు. దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి మూడు నెలలకోసారి బ్రష్‌లను మార్చాలి. ఈ సందర్భంలో మరొక విషయం గుర్తుంచుకోండి. వైరల్ ఫీవర్ తర్వాత బ్రష్ మార్చాలి. ఎందుకంటే మీకు జ్వరం వచ్చినప్పుడు బ్రష్ చేస్తే హానికరమైన వైరస్‌లు ఆక్రమిస్తాయి. కోలుకున్న తర్వాత కూడా మీరు పాత బ్రష్‌తో మీ దంతాలను బ్రష్ చేస్తే తిరిగి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

తరచుగా బ్రష్ చేయడం వల్ల మీ దంతాలు మెరుగుపడతాయని అనుకోకండి. రోజుకు రెండు సార్లు బ్రష్ చేయడం మర్చిపోవద్దు. ఉదయం ఒకసారి, రాత్రి పడుకునే ముందు ఒకసారి చేయండి. అప్పుడు దంతాల గురించి చింత ఉండదు.

అలాగే రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని నీళ్లలో కాస్త ఉప్పువేసి పుక్కిలిస్తే చాలా మందిదని నిపుణులు సూచిస్తున్నారు.

హైదరాబాద్‌లో భారీ వర్షం

(మొదటిపేజి తరువాయి)

మోకాళ్ల లోతు నీరు చేరింది. పలుచోట్ల వాహనాలు ఆగిపోయాయి. కాలనీల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది.

నల్లగొండలో పిడుగులు..

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి కుంకుడు చెట్టు పంచాయతీ పరిధిలోని నేరటోనీగూడెం గ్రామానికి చెందిన నీరుటి రైతు సైదయ్య ఎద్దు పిడుగుపాటుకు మృత్యువాతపడింది. నీమానాయక్ తండా పంచాయతీ పరిధిలోనీ పుల్యా తండాలో రమావత్ శ్రీను నాయక్ నాలుగు మేకలు, రామావత్ సక్కునాయక్ ఆరు మేకలు, రమావత్ మాత్య నాయక్ నాలుగు మేకలు, రామావత్ భీకోజీ నాయక్ మూడు మేకలు, ఊరబాయి తాండకు చెందిన రమావత్ ముని నాయక్ మూడు మేకలను పూల్యా తండా సమీపంలోని వరద కాలువలు పక్కన ఏర్పాటు చేసిన కొట్టంలో ఉంచారు. మంగళవారం వారం రాత్రి 10.30 గంటల సమయంలో కొట్టంపై పిడుగు పడటంతో 20 మేకలు అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి.

విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో నైరుతి పవనాలు వేగంగా విస్తరిస్తున్నాయనీ, ఉత్తర పరిమితి తెలంగాణలోని నారాయణపేట, ఆంధ్రప్రదేశ్‌లో నర్సాపూర్ గుండా వెళ్తున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో కర్నాటక, ఏపీ, తెలంగాణలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశముంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టం నుంచి 3.1 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావం వల్ల గురువారం నాడు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. వచ్చే మూడు రోజులు కూడా ఇదే పరిస్థితి ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. రాబోయే 48 గంటల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో బుధవారం రాత్రి పది గంటల వరకు 257 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం, రాత్రి సమయాల్లో పలుచోట్ల భారీ వర్షం పడింది. నాంపల్లి, కందికల్‌గేట్, చార్మినార్, కూకట్‌పల్లి, ఖైరతాబాద్, భార్కస్, తదితర ప్రాంతాల్లో 7 సెంటీమీటర్లకుపైగా వర్షం కురిసింది. నాంపల్లి జోన్‌లోని బేగంబజార్‌లో అత్యధికంగా 8.58 సెంటీమీటర్ల వర్షం(బుధవారం రాత్రి పది గంటల వరకు) పడింది.

అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు

బేగంబజార్ (హైదరాబాద్)	8.58 సెంటీమీటర్లు
కందికల్ గేట్, బండ్లగూడ (హైదరాబాద్)	8.23 సెంటీమీటర్లు
చార్మినార్ (హైదరాబాద్)	8.08 సెంటీమీటర్లు
కూకట్‌పల్లి(మేడ్చల్ మల్కాజిగిరి)	7.65 సెంటీమీటర్లు
ఖైరతాబాద్(హైదరాబాద్)	7.50 సెంటీమీటర్లు
నాంపల్లి (హైదరాబాద్)	7.38 సెంటీమీటర్లు

ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తాం

(మొదటిపేజి తరువాయి)

ఉంటుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటుందని తెలిపారు.

రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరిచిన విలువలకు ప్రాథమిక నిబద్ధత ఉన్న ఏ రాజకీయ పార్టీనైనా ఇండియా ఫోరంలోకి స్వాగతిస్తామని అన్నారు. మోడీకి, ఆయన రాజకీయ శైలికి వ్యతిరేకంగా ఈ తీర్పు వచ్చిందన్నారు. మోడీ వ్యక్తిగతంగా, రాజకీయంగా తీవ్ర నష్టాన్ని, నైతిక పరాజయాన్ని చవిచూశారన్నారు. కానీ ఆయన ఇప్పటికీ ప్రజల తీర్పును తారుమారు చేయాలనే పట్టుదలతో ఉన్నారని ఖర్గే విమర్శించారు.

సీపీఐ(ఎం) ప్రధాన కార్యాదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ తొలుత తాము ఎన్నికల ఫలితాల ప్రాధాన్యతను విశ్లేషించామని చెప్పారు. ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై భాగస్వామ్య పార్టీలను సంప్రదించామని చెప్పారు. తమకు చాలా సమయం ఉందని, ఎన్డీయే కూడా తమ ప్రయత్నం చేసుకుంటుందని అన్నారు. బీజేపీ ఏకైక అతిపెద్ద పార్టీగా ముందుకొస్తే ఏమవుతుందని ఆయన ప్రశ్నించారు.

బీజేపీ, మోడీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింద న్నారు. ధనబలం, అధికార బలంతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నించారని, కాని సాధ్యం కాలేదని అన్నారు. కేంద్ర సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష నేతలపై దాడికి దిగారని, పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేశారని అన్నారు. అయినా ఫలితం దక్కలేదని అన్నారు. రాజకీయ నేతలను ఎలా ఎన్నుకోవాలో యూపీ ప్రజలు చూపించారని సీతారాం ఏచూరి అన్నారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకె స్టాలిన్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యాదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఐఎంఎల్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్, ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్, జెఎంఎం నేత, జార్ఖండ్ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్, జెఎంఎం నేత కల్పనా సోరెన్, ఆర్జేడి నేత తేజస్వి యాదవ్, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ, శివసేన నేత సంజయ్ రౌత్, ఆప్ నేత రాఘవ్ చద్దా, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా, కేరళ కాంగ్రెస్ నేత మణి, ఫార్వర్డ్ బ్లాక్ నేత దేవరాజన్ తదితరులు హాజరయ్యారు.

నీట్ ఫలితాల్లో ప్రతిభ చాటిన బీసీ గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల సంస్థ విద్యార్థులు నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ ఏడాది 171 మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాయగా, వారిలో 135 మంది విద్యార్థులు అర్హత సాధించారు.

14 మంది విద్యార్థులు 400లకు పైగా మార్కులు సాధించారు. చందు, వినీత్‌రెడ్డి. కె.రమేష్, ఎం.లక్ష్మణ్, టి.పవన్, ఎం.మానస, బి.రిషిత, బి.నాగలక్ష్మి, పి.సుస్మిత, బి.హర్షిత, బి.అనుష, ఎం.స్ఫూర్తి ఎంబీబీఎస్‌కు అర్హత సాధించారు.

మరో 25మంది విద్యార్థులు బీడీఎస్ కోర్సుకు క్వాలీఫై అయ్యారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, బోధనా సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.

మోడీ పేరు ఏకగ్రీవం

(మొదటిపేజి తరువాయి)

కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీఏ కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీఏ నేతగా నరేంద్ర మోడీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాసంలో సుమారు గంటన్నర పాటు జరిగిన ఎన్డీఏ కీలక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జేడీయూ నేత నితీశ్‌కుమార్ అందజేశారు. సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్‌తో పాటు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలు ఎన్. చంద్రబాబు నాయుడు (టీడీపీ), పవన్ కళ్యాణ్ (జనసేన), నితీశ్‌కుమార్ (జేడీయూ), ఏక్‌నాథ్ షిండే (శివసేన), కుమార స్వామి (జేడీఎస్), చిరాగ్ పాశ్వాన్ (ఎల్ జేపీ), జయంత్ చౌదరి (ఆర్ఎల్డీ), అనుప్రియ పటేల్ (అప్నాదళ్), మాంఝీ (హెచ్ఎఎం), ప్రఫుల్ పటేల్ (ఎన్సీపీ అజిత్ పవర్) తదితరులు పాల్గొన్నారు.



మోడీకి చంద్రబాబు, ఇతర నేతల అభినందనలు

ప్రధాని మోడీ ఆధ్వర్యంలో భారతదేశం సాధించిన ప్రగతికి ఎన్డీఏ నేతలందరూ అభినందనలు తెలిపారు. దేశ నిర్మాణంలో ప్రధాని మోడీ కృషిని వారు ప్రశంసించారు. వికసిత్ భారత్‌పై ప్రధాని మోడీకి స్పష్టమైన విజన్ ఉందని ఎన్డీఏ భాగస్వాములు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం గర్వించేలా చేయడంలో ప్రధాని మోడీ పాత్రను కొనియాడారు. పేదరిక నిర్మూలనకు ప్రధాని మోడీ చేస్తున్న కృషిని ఎన్డీఏ నేతలు అభినందించారు. మంచి పనిని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. భారత్‌లో వరుసగా మూడో ప్రభుత్వానికి ఇది చారిత్రాత్మకమైన ఆదేశం అని ప్రధాని మోడీ అన్నారు.

17వ లోక్‌సభను రద్దు చేసిన రాష్ట్రపతి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 17వ లోక్‌సభను రద్దు చేశారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం సిఫార్సు చేసింది. ఆ వెంటనే మోడీ తన రాజీనామాతో పాటు మంత్రివర్గ రాజీనామా పత్రాలతో రాష్ట్రపతిని నేరుగా కలిసి సమర్పించారు. రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలుపుతూ, కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోడీని కోరారు. అనంతరం కొద్ది గంటలకే 17వ లోక్‌సభ రద్దయినట్టు రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది. "జూన్ 5న కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫార్సు మేరకు రాజ్యాంగంలోని 85వ నిబంధన సబ్-క్లాజ్ (2) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ 17వ లోక్‌సభను రద్దు చేస్తున్నాను" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

9న మోడీ ప్రమాణ స్వీకారం

(మొదటిపేజి తరువాయి)

సమావేశంలో అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్రపతి భవన్‌కు చేరుకుని తన రాజీనామా లేఖను రాష్ట్ర ద్రౌపది ముర్ముకు అందజేశారు.

ప్రభుత్వ ఏర్పాటుకు పూర్తిస్థాయి మెజారిటీ లేకుండానే..

కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి బీజేపీకి పూర్తిస్థాయి మెజారిటీ లేదు. దేశంలో 543 స్థానాలకు ఎన్నికల జరగగా బీజేపీకి 240 స్థానాలు వచ్చాయి. ప్రభుత్వం ఏర్పాటుకు 272 స్థానాలు అవసరం. కానీ 32 స్థానాలు తక్కువ ఉన్నాయి. గత ఎన్నికల్లో 303 స్థానాలు గెలుచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అందుకు టీడీపీ (16), జేడీయూ (12), ఏక్ నాథ్ షిండే (శివసేన) 7, ఎల్జేపీ 5, జనసేన 2, అజిత్ పవర్ ఎన్సీపీ 1, ఏజేపీ 1, హెచ్ఎఎం 1, అప్నాదల్ 1, ఇతరులు ఇద్దరు సభ్యులు ఉన్నారు. వీరి మద్దతుతో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.

యూపీ ఓటర్లు తెలివైన వాళ్లు

- ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్



లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని ఓటర్లు తెలివైనవాళ్లు అని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షులు అఖిలేశ్ యాదవ్ ప్రశంసించారు. రాష్ట్రంలో ఇండియా వేదిక సాధించిన విజయం వెనుకబడిన తరగతులు, దళితులు, మైనార్టీల (పీడీఏ) యొక్క విజయని అన్నారు. ప్రజాశక్తి కంటే ఏమార్చే రాజకీయం పనిచేయదని ఓటర్లు నిరూపించారన్నారు. 'ప్రియమైన ఉత్తరప్రదేశ్‌లోని తెలివైన ఓటర్లు.. రాష్ట్రంలో ఇండియా వేదిక విజయం నిర్లక్ష్యానికి, దోపిడీకి, అణిచివేతకు గురైన దళిత, బహుజనలు, వెనుకబడిన, మైనార్టీ, గిరిజన, జనాభాలో సగం (మహిళలు), ఆగ్ర వర్ణాలతో పేదల యొక్క విజయం. సమానత్వ హక్కు, గౌరవం, ఆత్మ-గౌరవం, గౌరవప్రదమైన జీవితం, రిజర్వేషన్ల హక్కు కల్పించే రాజ్యాంగాన్ని కాపాడ్డం కోసం భుజం భుజం కలిపి పోరాడారు' అని అఖిలేశ్ యాదవ్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. రైతులు, కార్మికులు, వ్యాపారుల కొత్త ఆశల విజయమని కూడా అన్నారు. సానుకూల రాజకీయాలు, నిజమైన, మంచి మనసున్న వ్యక్తుల విజయమని కూడా చెప్పారు.

ఇండియా వేదిక, పీడీఏ వ్యూహం యొక్క విజయమని కూడా చెప్పారు. 'ఈసారి ప్రజలు గెలిచారు. పాలకులు కాదు. ప్రజానీకం గెలుస్తూనే ఉండాలి. మీరు మాపై చూపిన నమ్మకాన్ని మేం పూర్తి బాధ్యతతో నిర్వహిస్తాం' అని అఖిలేశ్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఇండియా వేదిక 43 స్థానాలను గెలుచుకుంది. ఇందులో ఎస్పీ 37 స్థానాల్లోనూ, కాంగ్రెస్ ఆరు స్థానాల్లోనూ విజయం సాధించింది.

విలువలు కాపాడడం న్యాయమూర్తుల బాధ్యత

(మొదటిపేజి తరువాయి)


ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. న్యాయ వ్యవస్థలోకి మరింత పారదర్శకతను చొప్పించడంలో సాంకేతికత పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. సోషల్ మీడియాలో న్యాయమూర్తులనుద్దేశించి అన్యాయమైన విమర్శలు కొన్ని వస్తున్నాయన్న విషయాన్ని ఆయన అంగీకరించారు. సాంకేతిక పరిజ్ఞాన ప్రభావం కారణంగా సమాజంలోని విస్తృత వర్గానికి న్యాయ వ్యవస్థ చేరువవడానికి దోహదపడుతోందన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్లే సమాజానికి ఏది మంచిదనే భావనతో చూసి న్యాయమూర్తులు వ్యవహరిస్తారని అన్నారు. తీర్పులిచ్చే సమయంలో రాజకీయంగా, సామాజికంగా ఒత్తిళ్లను ఎదుర్కొన్నారా అని ప్రశ్నించగా న్యాయమూర్తిగా తన 24ఏండ్ల కెరీర్‌లో ఎన్నడూ అధికార వర్గాల నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొనలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ రాజకీయ విభాగానికి దూరంగా న్యాయ వ్యవస్థ వుంటుంది. అయితే తాము తీసుకునే నిర్ణయాలు స్థూలంగా రాజకీయాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో తెలుసుకుని వుండాలన్నారు. అదేమీ రాజకీయ ఒత్తిడి కాదని, నిర్ణయం వల్ల కలిగే ప్రభావాల గురించి న్యాయస్థానం తెలుసుకోవడమేనని అన్నారు. సమాజంలో అమానవీయ ప్రభావాలపై పోరాడేందుకు, ఒడిదుడుకులను చక్కదిద్ది వ్యవస్థను సక్రమంగా వుంచేందుకు న్యాయాన్ని ఒక సాధనంగా మార్చేందుకు న్యాయ వ్యవస్థ కృషి చేస్తుందని చంద్రచూడ్ తన కీలకోపన్యాసంలో పేర్కొన్నారు. న్యాయ యంత్రాంగం మానవీయంగా వుండేలా చూసేందుకు సాంకేతికతకు సంబంధించిన మంచి చెడులను అర్థం చేసుకుని ఆచరించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

సింధుకు చుక్కెదురు

తొలి రౌండ్లోనే పరాజయం
ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000



జకర్తా (ఇండోనేషియా) : పారిస్ ఒలింపిక్స్ ముంగిట ఓ టైటిల్ విజయం వేటలో పి.వి సింధుకు మళ్లీ నిరాశే ఎదురైంది. ఈ సీజన్‌లో మరోసారి భారత అగ్రశ్రేణి షట్లర్ తొలి రౌండ్లోనే పరాజయం పాలైంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో వరల్డ్ నం.12 పి.వి సింధు 15-21, 21-15, 14-21తో పరాజయం పాలైంది. వరల్డ్ నం.26 చైనీస్ తైపీ షట్లర్ వెన్ చి చేతిలో అనూహ్య ఓటమి చవిచూసింది. 70 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో సింధు తొలి గేమ్‌లో తగ్గినా.. రెండో గేమ్‌లో పుంజుకుంది. కానీ నిర్ణయాత్మక మూడో గేమ్‌లో సింధు అంచనాలను అందుకో లేదు. 12-12తో ఓ దశలో రేసులో నిలిచినా.. ఆ తర్వాత వరుసగా ఐదు పాయింట్లు కోల్పోయి భారీ మూల్యం చెల్లించింది. యువ షట్లర్ ఆకర్షి కశ్యప్ సైతం 18-21, 6-21తో రచనాక్ ఇంటనాన్ చేతిలో ఓడింది. మహిళల డబుల్స్‌లో తనీశ క్రాస్టో, అశ్విని పొన్నప్ప జంట 21-15, 21-15తో కెనడా షట్లర్లపై విజయం సాధించారు. రుతుపర్ణ, శ్వేతపర్ణ జంట 12-21, 9-21తో వరుస గేమ్‌ల్లో పరాజయం పాలై ఇంటిబాట పట్టింది.



ఆస్ట్రేలియా పిచ్‌లపై అమెరికాలో ఆట!. అవును మీరు చదివింది నిజమే. 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్న అమెరికా.. మెగా టోర్నీ ముంగిట న్యూయార్క్‌లో స్టేడియం నిర్మించింది. న్యూయార్క్ స్టేడియంలో క్యూరేటర్లు పిచ్‌ను తయారు చేయలేదు. ఆడిలైడ్‌లో తయారు చేసిన 'డ్రాప్ ఇన్' పిచ్‌లను తీసుకొచ్చి న్యూయార్క్ స్టేడియంలో అమర్చారు. ఈ తరహా పిచ్‌ల వినియోగంపై చర్చ నేపథ్యంలో డ్రాప్ ఇన్ పిచ్ గురించిన వివరాలు..

ఆస్ట్రేలియా పిచ్‌లపై అమెరికాలో ఆట!

టీ20 ప్రపంచకప్‌లో డ్రాప్ ఇన్ పిచ్‌ల వినియోగం
ఆధునిక పిచ్‌లపై క్రికెటర్ల మిశ్రమ స్పందన

నవతెలంగాణ క్రీడావిభాగం

డ్రాప్ ఇన్ పిచ్ అంటే?

డ్రాప్ ఇన్ పిచ్ అర్థం పేరులోనే ఉంది. పిచ్‌లను తయారు చేసి అవసరమైన వేదికలకు పంపిస్తారు. భారీ క్రేన్ల సహాయంతో పిచ్‌ను మైదానంలో అమర్చుతారు. మ్యాచ్ లేదా టోర్నమెంట్ అనంతరం తిరిగి డ్రాప్ ఇన్ పిచ్‌లను తీసుకెళ్తారు. తాత్కాలిక ఏర్పాటు, అవసరం కోసం డ్రాప్ ఇన్ పిచ్‌లను వినియోగిస్తారు.

కృత్రిమ పిచ్‌లు అనొచ్చా?

డ్రాప్ ఇన్ పిచ్‌లు ఏమాత్రం కృత్రిమం కాదు. సహజసిద్ధంగా తయారు చేసిన పిచ్‌లతో సమానం. ఎర్ర, నల్ల మట్టి లేదా మిశ్రమంతో తయారు చేసిన పిచ్‌పై సహజమైన పచ్చికను పెంచుతారు. ఇది పూర్తిగా సహజసిద్ధమైనది.

ఎలా తయారు చేస్తారు?

సాధారణంగా డ్రాప్ ఇన్ పిచ్ కొలతలు 24 మీటర్ల పొడవు, 3 మీటర్ల వెడల్పు, 20 సెంటీమీటర్ల లోతు. తొలుత ఈ కొలతలతో స్టీల్ ఫ్రేమ్ రూపొందిస్తారు. అనంతరం మట్టితో పిచ్‌ను తయారు చేసి ఆపై లేయర్‌లో పచ్చికను పెంచుతారు. ఈ పిచ్‌ను మైదానంలో ముందుగానే తయారు చేసిన కాంక్రీట్ స్లాబ్‌లో అమర్చుతారు. సాధారణ పిచ్‌లను తయారు చేసిన విధానంలో డ్రాప్ ఇన్ పిచ్‌లను సిద్ధం చేస్తారు.

అవసరం ఏంటీ?:

డ్రాప్ ఇన్ పిచ్‌లు ఇప్పుడొచ్చిన టెక్నాలజీ కాదు. గత ఐదేండ్లుగా క్రికెట్ సర్క్యూట్‌లో చర్చ నడుస్తూనే ఉంది. న్యూయార్క్ వంటి క్రికెట్ సదుపాయాలు లేని స్టేడియం సహా మల్టీస్పోర్ట్స్‌కు ఆతిథ్యం ఇచ్చే స్టేడియం కోసం డ్రాప్ ఇన్ పిచ్‌లను తీసుకొచ్చారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ అందులో ఒకటి. ఇక్కడ వేసవి సీజన్‌లో క్రికెట్ జరుగుతుండగా, ఆ తర్వాత ఫుట్‌బాల్ మ్యాచులు ఉంటాయి. టీ20 ప్రపంచకప్ కోసమే న్యూయార్క్‌లో డ్రాప్ ఇన్ పిచ్‌ను పెట్టారు. టోర్నీ ముగిసిన తర్వాత డ్రాప్ ఇన్ పిచ్‌ను సంబంధిత కంపెనీ తీసుకెళ్తుంది.

పిచ్ ఎలా స్పందిస్తుంది?

సాధారణ పిచ్ తరహాలో స్పందించేందుకు కాస్త సమయం పడుతుందని నిపుణుల మాట. వినియోగిస్తున్న కొద్ది గ్రౌండ్‌లో పిచ్ మరింత మెరుగ్గా కుదురుకుంటుంది. అప్పుడే సాధారణ పిచ్‌ల తరహాలో స్పందిస్తుంది. మెల్‌బోర్న్‌లో తొలుత ఈ పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలంగా లేవని విమర్శలు వచ్చాయి. ఇప్పుడు న్యూయార్క్‌లో పిచ్ పేసర్లకు ఎక్కువగా అనుకూలిస్తుందని విమర్శిస్తున్నారు. మరికొన్ని మ్యాచులు జరిగితే పిచ్ సహజశైలిలో స్పందించేందుకు అవకాశం ఉంటుంది.

ఈ పిచ్‌ను ఎక్కడ చేశారు?

డ్రాప్ ఇన్ పిచ్‌లను ఎక్కడైనా తయారు చేయవచ్చు. అవసరాలకు అనుగుణంగా తయారు చేసిన తర్వాత ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చు. ప్రస్తుతం న్యూయార్క్ స్టేడియంలో అమర్చిన డ్రాప్ ఇన్ పిచ్‌లను ఆస్ట్రేలియాలోని ఆడిలైడ్‌లో సిద్ధం చేశారు. టీ20 ప్రపంచకప్ కోసం న్యూయార్క్‌కు తీసుకొచ్చి అమర్చారు. భారత్ గ్రూప్ దశలో తొలి మూడు మ్యాచులు ఈ పిచ్‌పైనే ఆడాల్సి ఉంది.

సెమీస్‌లో అల్కరాస్

కాస్పర్ రూడ్‌కు వాకోవర్
ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



పారిస్ (ఫ్రాన్స్) : ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ వేట ఆసక్తికరంగా మారింది. టాప్ సీడ్, డిఫెండింగ్ చాంపియన్ నొవాక్ జకోవిచ్ ఫిట్‌నెస్ కారణాలతో టోర్నీ నుంచి నిష్క్రమించగా.. యువ ఆటగాళ్లు రొలాండ్ గారోస్ గ్రాండ్‌స్లామ్ వేటలో దూకుడు పెంచారు. మూడో సీడ్ కార్లోస్ అల్కరాస్ గార్ఫియా (స్పెయిన్) సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో గ్రీసు కుర్రాడు స్టెఫానోస్ సిట్సిపాస్‌పై వరుస సెట్లలోనే విజయం సాధించాడు. 6-3, 7-6(7-3), 6-4తో సిట్సిపాస్‌ను చిత్తు చేశాడు. నాలుగు బ్రేక్ పాయింట్లు సాధించిన అల్కరాస్‌కు రెండో సెట్ మినహా సిట్సిపాస్ పెద్దగా ప్రతిఘటన ఇవ్వలేదు. పాయింట్ల పరంగా 101-81తో అల్కరాస్ పైచేయి సాధించాడు. సొంత సర్వ్‌లో అల్కరాస్ 14 గేములు గెల్చుకోగా.. సిట్సిపాస్ 12 మాత్రమే గెలుపొందాడు. రెండో సెట్ టైబ్రేకర్‌కు దారితీయగా ఒత్తిడిలో పైచేయి సాధించిన అల్కరాజ్ అలవోక విజయంతో సెమీఫైనల్ బెర్త్ బుక్ చేసుకున్నాడు. ఇక టాప్ సీడ్ నొవాక్ జకోవిచ్ వాకోవర్‌తో నార్వే ఆటగాడు కాస్పర్ రూడ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. రాకెట్ పట్టకుండానే క్వార్టర్‌ఫైనల్ దాటేసిన కాస్పర్ రూడ్ సెమీఫైనల్లో అడుగు పెట్టాడు. మరో క్వార్టర్‌ఫైనల్లో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)తో అలెక్స్ (ఆస్ట్రేలియా) పోటీపడనున్నాడు.

మహిళల సింగిల్స్‌లో జాస్మిన్ పావలిన్ (ఇటలీ) సెమీఫైనల్స్‌కు చేరుకుంది. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో నాల్గో సీడ్ రిబకినా (కజకిస్థాన్)పై మూడు సెట్ల మ్యాచ్‌లో విజయం సాధించింది. 6-2, 4-6, 6-4తో టైటిల్ ఫేవరేట్‌ను చిత్తు చేసింది. రిబకినా పది ఏస్‌లు కొట్టినా.. జాస్మిన్ వెనక్కి తగ్గలేదు. ఏడు బ్రేక్ పాయింట్లతో రిబకినా (ఐదు బ్రేక్ పాయింట్లు)పై పైచేయి సాధించింది. పాయింట్ల పరంగా 97-83తో జాస్మిన్ మెప్పించింది.

ఐర్లాండ్ విలవిల

96 పరుగులకే కుప్పకూలిన పసికూన
అర్షదీప్, హార్దిక్, బుమ్రా విజృంభణ

భారత పేసర్లు పంజా విసిరారు. అర్షదీప్ సింగ్ (2/35), జశ్‌ప్రీత్ బుమ్రా (2/6), హార్దిక్ పాండ్య (3/27) వికెట్ల వేటలో విజృంభించారు. పేస్ త్రయం నిప్పులు చెరగటంతో పసికూన ఐర్లాండ్ విలవిల్లాడింది. 16 ఓవర్లలో 96 పరుగులకే కుప్పకూలింది. పదునైన పేస్ ముందు ఐర్లాండ్ బ్యాటర్లు ఎవరూ నిలువలేకపోయారు.

నవతెలంగాణ-న్యూయార్క్

అర్షదీప్ సింగ్ (2/35), జశ్‌ప్రీత్ బుమ్రా (2/6), హార్దిక్ పాండ్య (3/27) కలిసికట్టుగా విజృంభించారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ గ్రూప్-ఏ తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై పేసర్లు నిప్పులు చెరిగారు. నాణ్యమైన పేసర్ల మెరుపులతో ఐర్లాండ్ 96 పరుగులకే కుప్పకూలింది. టెయిలెండర్ గారెత్ డెలానీ (26, 14 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) ఐర్లాండ్ తరఫున అత్యధిక పరుగులు చేశాడు. లోర్కన్ టక్కర్ (10, 13 బంతుల్లో 2 ఫోర్లు), జోశ్ లిటిల్ (14, 13 బంతుల్లో 2 ఫోర్లు), కాంపెర్ (12, 8 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రెండెంకల స్కోరు సాధించారు.

చెలరేగిన పేసర్లు : టాస్ నెగ్గిన టీమ్ ఇండియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. న్యూయార్క్ స్టేడియంలో డ్రాప్ ఇన్ పిచ్‌పై బ్యాటర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోహిత్ శర్మ ఛేదనకు మొగ్గు చూపాడు. పసికూన ఐర్లాండ్‌పై అర్షదీప్ సింగ్ పవర్‌ప్లేలోనే పంజా విసిరాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో ఓపెనర్లు ఇద్దరినీ అవుట్ చేశాడు. పాల్ స్టిర్లింగ్ (2), ఆండీ బల్‌బిర్నె (5, 10 బంతుల్లో 1 ఫోర్)లను ఓవర్ తొలి, చివరి బంతికి సాగనంపాడు. అర్షదీప్ దెబ్బకు పవర్‌ప్లేలో 2 వికెట్లకు ఐర్లాండ్ 26 పరుగులే చేసింది. మిడిల్ ఓవర్లలో వికెట్ల వేటను బుమ్రా, హార్దిక్ పాండ్య కొనసాగించారు. లోర్కన్ టక్కర్ (10)ను హార్దిక్ పాండ్య క్లీన్ బౌల్డ్ చేయగా.. హ్యారీ టెక్టర్ (4)ను బుమ్రా బోల్తా కొట్టించాడు. కర్టిస్ కాంపెర్ (12) సైతం హార్దిక్ పాండ్యకు తలొంచాడు. 44 పరుగులే 5 వికెట్లు కోల్పోయిన ఐర్లాండ్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. భారత బౌలర్ల ధాటికి స్వల్ప స్కోరుకు ఆలౌటయ్యే ప్రమాదంలో పడిన ఐర్లాండ్‌ను గెరాత్ డెలానీ (26) ఆదుకున్నాడు. రెండు ఫోర్లు, సిక్సర్లతో మెరిసిన డెలానీ.. ఐర్లాండ్‌ను వంద పరుగుల మార్క్ దిశగా నడిపించాడు. జార్జ్ డాక్‌రెల్ (3), మార్క్ ఎడెర్ (3), మెక్‌కార్తీ (0) విఫలమవగా.. జోశ్ లిటిల్ (14) చివర్లో మెప్పించాడు. బెన్ వైట్ (2 నాటౌట్) అజేయంగా మిగిలాడు. ఐర్లాండ్ 16 ఓవర్లలో 96 పరుగులకు ఆలౌటైంది.



శివం దూబెకు చోటు : టీ20 ప్రపంచకప్ గ్రూప్ దశలో తొలి మ్యాచ్‌లో టీమ్ ఇండియా తుది జట్టును విలక్షణంగా ఎంచుకుంది. నలుగురు ఆల్‌రౌండర్లతో బరిలోకి దిగి ఆశ్చర్యపరిచింది. బ్యాటింగ్ లైనప్‌లో యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు చోటు దక్కలేదు. యువ ఆల్‌రౌండర్ శివం దూబెకు తుది జట్టులో చోటు దక్కింది. వైస్ కెప్టెన్, పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యతో పాటు దూబె తుది జట్టులో నిలిచాడు. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లు స్పిన్ ఆల్‌రౌండర్లుగా జట్టులో ఉన్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్‌లకు తుది జట్టులో చోటు దక్కలేదు.

అబిమానుల సందడి : ప్రపంచ క్రికెట్ అగ్ర జట్టు టీమ్ ఇండియా తొలిసారి న్యూయార్క్‌లో సమరానికి సై అనగా.. భారత అభిమానులు స్టేడియానికి పోటెత్తారు. టికెట్ల ధరలు రూ.25,000 నుంచి మొదలైనా.. గణనీయ స్థాయిలో అభిమానులు వచ్చారు. త్రివర్ణ పతకాలు, అభిమాన క్రికెటర్లపై ఫ్లకార్డులతో స్టేడియంలో సందడి చేశారు. న్యూయార్క్‌లో పలు చోట్ల పెద్ద తెరలపై మ్యాచ్‌ను ప్రసారం చేశారు.



ప్రభాస్

కల్కి రిలీజ్‌కి రంగం సిద్ధం

ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనె, దిశా పటానీ నటించిన సైన్స్ ఫిక్షన్ మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898 ఎడి'.
ఈ చిత్ర ట్రైలర్ ఈనెల 10న రిలీజ్ కానుంది. అమెజాన్ ప్రైమ్‌లో బుజ్జి అండ్ భైరవ ప్రిల్యూడ్ విడుదలైన తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఈ చిత్ర ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బుధవారం ఉదయం ట్రైలర్ లాంచ్‌ను అనౌన్స్ చేస్తూ, సినిమా అఫీషియల్ హ్యాండిల్ ఈ న్యూస్‌ని షేర్ చేసింది. ట్రైలర్ రిలీజ్ డేట్‌ని కొత్త పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. పోస్టర్‌లో మనం భైరవను చూడవచ్చు.
ప్రభాస్ పర్వత శిఖరంపై నిలబడి ఆకాశం వైపు చూస్తూ కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. పోస్టర్ పై రాసిన ఏ న్యూ వరల్డ్ ఎవైట్స్ అని రాసిన క్యాప్షన్ మరింత క్యూరియాసిటీని పెంచింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో విజువల్ వండర్‌గా రూపొందిన ఈ సినిమాలో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొనె, దిశా పటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం ఈనెల 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

అప్పుడు చందమామ.. ఇప్పుడు సత్యభామ




కాజల్

రెండు దశాబ్దాల కెరీర్‌లో స్టార్ హీరోల సరసన ఎన్నో సక్సెస్ ఫుల్ సినిమాలు చేసింది హీరోయిన్ కాజల్ అగర్వాల్. సౌత్ ఇండస్ట్రీతో పాటు హిందీలోనూ నటించి పేరు తెచ్చుకుంది.
60 సినిమాల్లో వైవిధ్యమైన క్యారెక్టర్స్‌తో నటించి 'క్వీన్ ఆఫ్ మాసెస్'గా ప్రేక్షకుల అభిమానం పొందిన కాజల్...ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లాంటి కెరీర్‌ను మొదలుపెట్టింది. పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో 'సత్యభామ'గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషించారు. అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు.
క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈ నెల 7న ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా కాజల్ మీడియాలో ముచ్చటించింది.

- నేను ఇప్పటివరకు ఎన్నో క్యారెక్టర్స్, మూవీస్ చేశాను. అయితే సత్యభామ సినిమా లాంటి ఎమోషనల్ మూవీ చేయడం ఇదే తొలిసారి. ఇందులో యాక్షన్ పార్ట్ కూడా చేశాను. ఈ చిత్రంలో నటిస్తుంటే ఇప్పటిదాకా ఫీల్ కాని కొన్ని ఎమోషన్స్ అనుభూతి చెందాను. అవన్నీ మీకూ రియలిస్టిక్‌గా అనిపిస్తాయి.
- నన్ను చాలాకాలం టాలీవుడ్ చందమామ అని పిలిచేవారు. ఇప్పుడు సత్యభామ అని పిలిచినా సంతోషిస్తాను. నాకు ఆ రెండూ కావాలి. చందమామ బ్యూటిఫుల్ నేమ్, సత్యభామ పవర్ ఫుల్ నేమ్. నాకు రెండూ ఇష్టమే. ఈ కథ చెప్పినప్పుడు ఇన్‌స్టంట్‌గా ఓకే చెప్పాను. అంతలా నచ్చిందీ కథ. శశికిరణ్ మంచి డైరెక్టర్. తను ఈ మూవీకి స్క్రీన్ ప్లే ఇస్తూ ప్రెజెంటర్‌గా ఉన్నారు. అన్ని విధాలుగా ఈ సినిమా బాగా వచ్చేలా చూసుకున్నారు.
- దర్శకుడు సుమన్ చిక్కాల ఫస్ట్ టైమ్ డైరెక్షన్ చేస్తున్నా..ఎంతో కన్విక్షన్‌తో వర్క్ చేశారు. మా ప్రొడ్యూసర్స్ కొత్త వాళ్లైనా సినిమాని చాలా బాగా చేశారు. భారతీయుడు 2 సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నా. భారతీయుడు 3 లోనూ నా క్యారెక్టర్ ఉంటుంది.

నవచిత్రం

అంతకుమించి యాక్షన్, వినోదం



మార్టిన్ లారెన్స్, విల్ స్మిత్

అత్యంత జనాదరణ పొందిన యాక్షన్-కామెడీ ఫ్రాంఛైజీలలో ఒకటి బ్యాడ్ బాయ్స్. ప్రపంచవ్యాప్తంగా అభిమానులకు 4వ విడతగా బ్యాడ్ బాయ్స్: రైడ్ ఆర్ డై థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది. నాలుగు రెట్లు యాక్షన్, నాలుగు రెట్లు వినోదాన్ని ఇస్తామంటున్న మేకర్స్ ఈ చిత్రాన్ని నేడు (గురువారం) మన దేశంలో విడుదల చేస్తున్నారు.
సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రత్యేకంగా ఈ చిత్రాన్ని ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ఐమ్యాక్స్ ఫార్మెట్‌లో విడుదల చేయనుంది.
విల్ స్మిత్, మార్టిన్ లారెన్స్ నటించిన ఈ యాక్షన్-అడ్వెంచర్ చిత్రాన్ని ఆదిల్, బిలాల్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వెనెస్సా హడ్జెన్స్, అలెగ్జాండర్ లుడ్విగ్, పావోలా న్యూనెజ్, ఎరిక్ డేన్, ఇయాన్ గ్రుఫుడ్, జాకబ్ స్కిపియో, మెలానీ లిబర్డ్, తాషా స్మిత్‌తో టిఫనీ హడిష్, జో పాంటోలియానో కూడా ముఖ్య పాత్రల్ని పోషించారు.

సౌండ్ డిజైన్ అద్భుతం

హీరో సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి 'సెహరి' ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఈనెల 14న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ మీడియాతో ఈ సినిమా గురించి పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.
ఇన్ని రోజులు చేసిన మూవీస్‌లో ఇలాంటి కైండ్ ఆఫ్ కలర్ రాలేదు. ఆర్ఎక్స్ 100లో కూడా రా రస్టిక్ కలర్ ఉంటుంది. అయితే ఇంత హార్డ్ కోర్ యాక్షన్ డ్రివెన్ ఉన్న మూవీ చేయడం ఇదే ఫస్ట్ టైం. ఇదే నా స్ట్రెంత్. ఇందులో యాక్షన్‌తో పాటు కోర్ ఎమోషన్స్ ఉంటాయి. ఎమోషనల్ మ్యూజిక్ చేయడానికి కూడా స్కోప్ దొరికింది. మంచి విజువల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చాలా పెక్యులర్ జోనర్ ఇది. సౌండ్ పంచ్ ఆడియన్స్‌కి మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. చాలా గూస్‌బంప్స్ మూమెంట్స్ ఉన్నాయి.
1989లో జరిగే కథ ఇది. ఇప్పుడున్న యూత్‌కు అప్పుడున్న ఓ జీవితాన్ని ప్రజెంట్ చేస్తున్నారు డైరెక్టర్. ఆ రెట్రో కల్చర్‌ని ఇన్‌కార్పరేట్ చేస్తూ మ్యాసీ అటెంప్ట్ ఇందులో చేశాం. డెఫినెట్లీ ఇది రఫ్ జాబ్. అయితే నాకు మొదటి నుంచి ఛాలెంజస్ ఇష్టం. దీన్ని కూడా ఒక ఛాలెంజ్ తీసుకొని చేశాను. నాకు రెట్రో జోనర్ ఇష్టం. ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేశారు. సినిమా మేము అనుకున్నట్లు వచ్చింది. సుధీర్ బాబు, డైరెక్టర్, అందరూ చాలా హ్యాపీగా ఉన్నారు. ఇందులో విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉంటాయి. విజువల్‌కి తగ్గట్టే మ్యూజిక్ కూడా చాలా గ్రాండియర్‌గా చేశాం. సౌండ్ డిజైన్ అద్భుతంగా ఉంటుంది.
కొత్తగా మ్యాసీవ్‌గా చేయాలని ముందే డిసైడ్ అయ్యాం. సౌత్ ఇండియన్ నాటు కలర్‌ని స్టైలీష్ డ్రివెన్‌గా పట్టుకెళ్లడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఇప్పటి వరకూ విడుదలైన పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886